



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 126 పేజీలు: 16 వెల: 6.50









మంగళవారం విజయవాడ బిజెపి కార్యాలయంవద్ద కార్యకర్తల సంబరాల దృశ్యం

# హ్యాట్రిక్ ప్రధాని మోడీ

>> ఎగ్జిట్‌పోల్‌తో 300 స్థానాలు ఒక్క బిజెపికే వస్తాయని, ఎన్డీయేకు 400 స్థానాలకుపైగా వస్తాయన్న అంచనాలను తల్లకిందులుచేస్తూ ఫలితాల్లో ఇండియా కూటమికి 200కిపైగా సీట్లను తెచ్చిపెట్టారు దేశ ప్రజలు ప్రధానంగా హిందీ బెల్ట్‌లోనే ఇండియా కూటమి బలపడుతోందని ఈ ఫలితాలు రుజువుచేసాయి. యుపి,గుజరాత్, మధ్య ప్రదేశ్; రాజస్థాన్; ఛత్తీస్‌ఘర్; ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో బిజెపి తన హవాను కొనసాగించింది. యుపిలో అయితే ఈసారి ఇండియా కూటమి బిజెపి హవాకు బ్రేకులువేసింది. పశ్చిమబెంగాల్‌లో పాగా వేయాలని ప్రయత్నించినా ఆదిశగా ఫలితాలు రాలేదు. తూర్పురాష్ట్రం ఒడిశాలో మొట్ట మొదటిసారిగా బిజెపి పాలన పగ్గాలుచేపట్టడంతో కేంద్రంలో కూడా బిజెపికి కొంత మేలుచేస్తుందన్న భావన వ్యక్తం అవుతోంది. మొత్తం 543 స్థానాలకు ఎన్నికలు జరిగితే ఎన్డీయే కూటమికి 293స్థానాలు, ఇండియా కూటమికి 231 స్థానాలు దక్కాయి. మరో 19 మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందడంతో ఇప్పుడు వీరు రెండు కూటములకు కీలకంగా మారుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే ఎన్డీయే మిత్రపక్షం కాబట్టే మెజార్టీస్థానాలు ఈ కూటమికే దక్కినట్లైంది. అలాగే తెలంగాణలో పుంజుకోవాలని బిజెపిచేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఎనిమిది స్థానాలు గెలుచుకుని బిజెపి తన బలాన్ని పెంచుకుని శక్తివంతంగా తయారయింది. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎన్డీయే కూటమి ముఖ్యంగా బిజెపి కేడర్‌లో సంబరాలు పెరిగినా వాస్తవ ఫలితాలు వెల్లడి అయ్యాక కొంత నిరుత్సాహం కలిగింది. అయినాకూడా హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఎన్డీయే మూడోసారి పాలనపగ్గాలుచేపడుతుండటంతో బిజెపి శ్రేణుల్లో సంతోషాలు ఎగిసిపడుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల విజయం ఆధారంగానే ఇప్పటివరకూ ఎన్డీయే అప్రతిహతంగా పాలనసాగించింది. ఈ సారి ఎన్డీయేకు ధీటుగా ఇండియా కూటమి కూడా వ్యూహాలు మార్చడంతో మెజార్టీ తగ్గింది. అయినా ఎన్డీయే మెజార్టీకిబ్రేకులు వేయగలిగిన దేశానికి ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేంతగా మెజార్టీ మార్కును మాత్రం సాధించ లేకపోయింది. అందువల్లనే మళ్లీ మోడీ మూడోసారి ప్రధాని పదవిని చేపట్టేందుకు మార్గం ఏర్పడింది.

# ఇంటిదారి

>> మంత్రులు వ్యవహరించారు. శాసనసభ ప్రతిష్టను మంటగలిపారు. నిండు సభలో చంద్రబాబుపై కొందరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రతిపక్ష నేతగా ఆయనకు ఉన్న హక్కును కూడా కాలరాశారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా నియంతృత్వ పోకడలతో నడుపుతున్న కౌరవ సభలో ఉండలేనంటూ చంద్రబాబు బయటకు వెళ్లారు. మళ్లీ సీఎంగానే అడుగు పెడతానంటూ శపథం చేశారు. మరోవైపు పవన్‌కళ్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి సీఎం జగన్ సహా మంత్రులు పదేపదే వ్యాఖ్యలు చేశారు. మూడు పెళ్లిళ్లంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చంద్రబాబు కుటుంబంతో పాటు పవన్‌పై వైఎస్సార్సీ నేతలు వాడిన భాష ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఈ ఎన్నికల్లో దాని ప్రభావం ప్రజా తీర్పు రూపంలో స్పష్టంగా వెల్లడైంది.

# రాజీనామా

>> ఆయన కుమారుడు భూమన అభినయ్‌రెడ్డి పోటీచేసి ఓటమిచెంద డంతో తీవ్రంగా మనస్తాపం చెందిన కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ పదవి నుండి వైదొలిగారు. అంతేగాక రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీపీ ఘోరంగా తుడుచుపెట్టుకుపోవడంతో తిరుపతిలో ఆయన కుమారుడు ఓడిపోయాడు. దీంతో నైతికంగా బాధ్యత వహిస్తూ టిటిడి పాలకమండలి ఛైర్మన్ పదవికి రాజీనామా సమర్పించారు. తన రాజీనామాను ఆమోదించాలని ఆయన ఈఓను కోరారు. 2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి ఎమ్మెల్యే హోదాలో జగన్ కుటుంబానికి సన్నిహితులు. గత ఏడాది ఆగస్టు 10వతేదీ టిటిడి ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. అప్పటినుంచి తిరుపతి నగర అభివృద్ధికి, టిటిడి ఉద్యోగుల సంక్షేమం, ఇళ్లస్థలాలు కేటాయింపు, పదోన్నతులు, పలు రకాలుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంపు వంటి మంచిపనులు అమలుచేశారు. ఇదే నమ్మకంతో ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో ఆయన కుమారుడు భూమన అభినయ్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయించారు. అయితే కొన్ని అనూహ్యపరిణామాలు, ప్రజల్లో వైసిపిపై వ్యతిరేకత బాగా ప్రభావం చూపడంతో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చేతిలో ఓటమిచవి చూడాల్సి వచ్చింది. ఈ ఆవేదనతో కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ పదవికి రాజీనామా సమర్పించారు.

# జీరో నుంచి హీరోగా కాంగ్రెస్!

**జైపూర్, జూన్ 4:** ప్రారంభపోకడలు పలు రాష్ట్రాల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య గట్టి పోటీని చూపాయి. ఇందులో రాజస్థాన్ కూడా ఉంది. రాజస్థాన్‌లోని 25 లోక్‌సభ స్థానాల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. కాంగ్రెస్ 13 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బిజెపి 12 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. రాజస్థాన్ ట్రెండ్స్ చూస్తుంటే భారీ తిరోగమనం కనిపిస్తోంది. బిజెపికి పెద్ద దెబ్బ తగులుతున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 స్థానాలకు గాను గతసారి బిజెపి 24 సీట్లు గెలుచుకుంది. నాడు కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయింది. అయితే ఈసారి కాంగ్రెస్ ఊహించని రీతిలో దూసుకుపోతూ తొలి ట్రెండ్స్‌లో బిజెపి కంటే ముందుంది. గతంలో మోడీ హవాతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ దెబ్బతింది. 2014లో కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 423054
2nd Prize Rs.7000/- 91184
3rd Prize Rs.3500/-
02235 02986 05132 10108 23558
46798 63118 76258 81215 97307
4th Prize Rs.200/-
1135 1284 2348 3643 5288 5958 6183
6480 6706 7274
5th Prize Rs.100/-
0708 1591 3764 4890 5735 6401 6428
6435 7204 8658
6th Prize Rs.50/-
0195 1408 2707 4925 6042 7404 9184
0329 1416 2767 4939 6119 7472 9297
0375 1441 3020 5002 6360 7491 9491
0505 1460 3044 5313 6379 7627 9600
0524 1599 3459 5318 6396 7665 9649
0681 1931 3593 5353 6483 7850 9743
0760 1938 3748 5461 6556 7927 9784
0822 2214 3768 5721 6792 7944 9817
0896 2261 3799 5904 6929 7982 9822
0913 2276 3961 5922 6972 8181 9910
1025 2306 4114 5970 7112 8227
1150 2392 4156 5988 7120 8328
1195 2582 4415 5991 7286 8432
1200 2585 4729 6014 7341 8450
1311 2588 4836 6036 7352 8766

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 215268
2nd Prize Rs.7000/- 77589
3rd Prize Rs.3500/-
01049 07243 08523 19830 21709
36251 45714 78651 91109 99240
4th Prize Rs.200/-
3351 4548 4881 5227 5336 6911 6969
9243 9965 9987
5th Prize Rs.100/-
0568 1196 2879 3629 4833 5490 6288
7487 9347 9732
6th Prize Rs.50/-
0102 2145 3344 4863 6267 7603 9354
0159 2263 3362 4913 6452 7681 9399
0211 2450 3404 4925 6454 7807 9400
0280 2480 3547 4933 6476 7849 9479
0283 2515 3778 5214 6793 8014 9685
0540 2526 3804 5334 7152 8135 9692
0582 2587 3871 5395 7157 8353 9742
0740 2610 3872 5406 7160 8376 9932
0825 2664 4114 5539 7180 8443 9939
0831 2748 4195 5652 7194 8539 9942
1078 2821 4280 5671 7202 8821
1446 2930 4427 5860 7357 9003
1484 2936 4680 5922 7396 9046
2005 2968 4784 6038 7445 9238
2028 3045 4839 6116 7590 9270

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 356457
2nd Prize Rs.7000/- 70314
3rd Prize Rs.3500/-
07304 15568 16973 31235 34597
44395 67042 68543 84721 86644
4th Prize Rs.200/-
1248 1936 2478 2901 5160 5539 5544
6017 6287 9676
5th Prize Rs.100/-
0358 1242 2082 3176 3468 4146 5787
6700 9634 9714
6th Prize Rs.50/-
0009 2018 3730 5037 6218 7932 9414
0078 2319 3906 5179 6293 7952 9501
0179 2338 3999 5203 6329 8106 9563
0460 2351 4002 5272 6467 8176 9668
0509 2481 4049 5299 6495 8268 9669
0749 2581 4238 5424 6506 8372 9782
0814 2611 4306 5428 6655 8624 9930
0832 2636 4637 5471 6847 8731 9941
0908 2829 4651 5507 6989 8896 9975
0927 2976 4706 5543 7209 9031 9981
0992 3061 4768 5679 7285 9076
1039 3138 4853 5873 7598 9091
1184 3197 4899 6062 7629 9124
1251 3420 4971 6083 7681 9303
1674 3682 5013 6129 7777 9313

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 734534
2nd Prize Rs.7000/- 00209
3rd Prize Rs.3500/-
07489 21314 34233 39333 42601
44484 60804 74617 82213 87361
4th Prize Rs.200/-
1139 1491 2532 2564 2574 2597 3211
6723 7071 8842
5th Prize Rs.100/-
0586 2684 4080 4860 4894 6061 6986
7707 8836 9911
6th Prize Rs.50/-
0062 2139 3183 4744 5756 7403 9218
0139 2280 3376 4750 5840 7463 9221
0307 2443 3381 4779 5960 7506 9386
0553 2473 3454 4785 6042 7633 9391
0650 2628 3535 4815 6047 7672 9494
1251 2629 3589 4900 6147 7939 9761
1294 2706 3995 5016 6187 7960 9764
1308 2732 4003 5243 6233 8050 9830
1509 2755 4078 5261 6257 8090 9875
1621 2771 4124 5349 6608 8334 9928
1640 2776 4142 5495 6722 8548
1686 2784 4390 5585 6871 8577
1824 2803 4429 5603 6940 8628
1889 2894 4609 5618 7000 8717
1943 3070 4709 5684 7396 9137

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 551946
2nd Prize Rs.7000/- 21180
3rd Prize Rs.3500/-
12371 29703 37188 44155 44420
55677 67670 78513 81371 82922
4th Prize Rs.200/-
1022 2503 2832 4688 5673 6680 6711
6901 9601 9783
5th Prize Rs.100/-
1690 2079 2216 3940 4899 4952 5498
5807 7156 8986
6th Prize Rs.50/-
0267 2183 3423 4624 5879 7056 9385
0275 2329 3506 4699 5884 7325 9518
0440 2541 3568 4710 5943 7412 9529
0517 2577 3677 4795 6048 7512 9669
0766 2778 3816 4805 6078 7527 9716
0783 2839 3870 4917 6109 7680 9734
1021 2925 3975 5019 6160 8001 9801
1129 2988 4054 5070 6226 8046 9955
1425 3034 4074 5132 6367 8102 9961
1707 3106 4092 5189 6401 8402 9979
1724 3183 4107 5465 6402 8422
1750 3253 4127 5536 6503 8433
1770 3287 4258 5557 6601 8860
1882 3332 4316 5565 6687 8965
2156 3365 4513 5599 6844 9060

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 396717
2nd Prize Rs.7000/- 81845
3rd Prize Rs.3500/-
01821 02985 09435 47122 51026
56811 62006 70209 72884 79446
4th Prize Rs.200/-
0337 2074 3707 4056 4738 5965 6595
6805 7362 8596
5th Prize Rs.100/-
1301 1692 2241 2288 4424 4800 5627
7953 8338 8851
6th Prize Rs.50/-
0055 1215 2089 3909 6036 7318 9073
0093 1276 2120 4071 6052 7516 9123
0096 1280 2302 4295 6053 7544 9149
0135 1368 2396 4563 6070 7909 9208
0185 1502 2469 4587 6089 8095 9389
0224 1518 2622 4732 6146 8322 9496
0420 1553 2849 4926 6276 8341 9498
0537 1648 3010 5267 6281 8422 9592
0652 1676 3035 5311 6567 8551 9605
0733 1677 3146 5371 6636 8590 9746
0771 1698 3233 5397 6692 8828
0953 1753 3403 5483 6821 8887
1000 1859 3615 5494 6900 8930
1023 1950 3697 5751 7131 9004
1129 1967 3842 5925 7159 9009

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 224115
2nd Prize Rs.7000/- 84917
3rd Prize Rs.3500/-
21169 27065 34318 48401 49345
51663 74666 92152 94990 98897
4th Prize Rs.200/-
0913 3772 4425 4744 5033 7797 8031
8073 8931 8946
5th Prize Rs.100/-
1043 1394 3629 4098 4248 4764 6100
7632 8591 9077
6th Prize Rs.50/-
0150 1957 3505 5015 6484 8098 9112
0268 2039 3529 5189 6513 8125 9187
0408 2220 3694 5228 6686 8157 9363
0455 2230 3738 5364 6731 8197 9507
0589 2354 3798 5525 6812 8245 9581
0843 2422 3813 5726 6907 8371 9622
0984 2533 4011 5919 7200 8419 9672
1229 2575 4080 6139 7524 8503 9699
1337 2634 4225 6152 7597 8537 9710
1351 2917 4278 6218 7637 8560 9754
1420 2998 4507 6239 7684 8806
1509 3127 4636 6252 7902 8900
1524 3220 4732 6293 8062 8939
1591 3377 4878 6327 8094 8990
1600 3494 4988 6332 8095 9023

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 685692
2nd Prize Rs.7000/- 62958
3rd Prize Rs.3500/-
00958 19248 37118 41318 51676
53578 60350 62330 72373 90831
4th Prize Rs.200/-
1523 1588 2564 3146 4420 4622 5689
6919 8089 9979
5th Prize Rs.100/-
0686 2819 3714 4397 4473 4717 5563
7546 7677 8510
6th Prize Rs.50/-
0024 1865 3700 5444 6375 7451 9614
0036 1937 3810 5476 6441 7475 9652
0082 2024 3906 5481 6549 7515 9683
0138 2176 4173 5635 6565 7686 9731
0146 2179 4411 5695 6617 7810 9734
0274 2426 4498 5766 6691 7816 9741
0355 2457 4510 5863 6769 7886 9759
0636 2468 4608 5882 6832 7936 9870
0713 2479 4648 5967 6996 8371 9899
0934 2870 4766 5994 7106 8560 9961
0981 2908 5024 6017 7267 8566
1266 2985 5047 6168 7303 8645
1309 3133 5110 6195 7422 9287
1393 3515 5132 6269 7433 9598
1775 3590 5137 6317 7448 9606

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 132794
2nd Prize Rs.7000/- 23817
3rd Prize Rs.3500/-
14076 24248 30182 37104 43565
45030 48966 53739 74894 98650
4th Prize Rs.200/-
1019 2770 3221 4645 4756 5857 6089
6628 6944 8579
5th Prize Rs.100/-
0923 1156 3384 5979 6147 6413 7516
7919 8266 9623
6th Prize Rs.50/-
0086 1679 2832 4768 6681 7725 9108
0185 1799 2918 4878 6705 7937 9120
0249 1916 3018 4899 6884 7972 9511
0385 1963 3095 4909 6936 8012 9541
0635 2002 3419 4964 7010 8044 9626
0857 2236 3561 5401 7087 8053 9661
0897 2395 3637 5469 7113 8058 9773
0961 2415 3650 5625 7473 8082 9846
1054 2501 3750 6045 7487 8160 9864
1163 2534 3766 6059 7573 8338 9980
1373 2642 3768 6112 7631 8363
1496 2656 3884 6295 7662 8478
1521 2726 3936 6408 7667 8532
1563 2771 4097 6447 7707 8562
1673 2813 4136 6596 7721 8569

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 435786
2nd Prize Rs.7000/- 53411
3rd Prize Rs.3500/-
00221 11886 24886 28108 30223
41761 48603 87144 93086 93915
4th Prize Rs.200/-
0176 0683 1442 1513 2086 2842 4243
5811 7126 9592
5th Prize Rs.100/-
0185 0430 1214 2377 3284 4138 5529
6722 7688 8425
6th Prize Rs.50/-
0126 1898 3055 4459 5569 6687 9075
0268 1933 3282 4521 5678 6784 9194
0371 2036 3492 4556 5754 6895 9436
0538 2091 3557 4570 5782 6934 9548
0603 2098 3833 4593 5843 6943 9640
0852 2116 3867 4620 5888 7052 9642
0875 2188 3887 4899 5922 7053 9783
1038 2272 4034 4904 5964 7184 9838
1105 2335 4133 4938 5965 7295 9894
1114 2534 4148 4949 6145 7671 9914
1261 2658 4230 5074 6262 8474
1412 2801 4277 5239 6273 8490
1421 2863 4301 5309 6328 8750
1537 2974 4363 5472 6465 8801
1889 2999 4430 5474 6475 8840

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 153516
2nd Prize Rs.7000/- 18996
3rd Prize Rs.3500/-
18149 29536 31538 42422 42800
64387 75931 86597 97216 97565
4th Prize Rs.200/-
1304 1336 3509 4285 6510 6820 7723
8033 8110 9419
5th Prize Rs.100/-
0464 0601 1137 1732 2293 2360 2999
4088 5756 7911
6th Prize Rs.50/-
0150 1515 3017 4307 5985 7547 8686
0171 1525 3065 4313 6210 7563 8803
0259 1622 3093 4495 6296 7616 9032
0272 1766 3378 4597 6462 7644 9162
0318 1778 3438 4631 6608 7655 9680
0339 2038 3450 4664 6634 7935 9768
0627 2149 3720 4832 6728 8070 9784
0654 2305 3779 4859 6763 8101 9810
0802 2368 3818 4897 6987 8174 9823
0860 2379 3920 5199 7170 8384 9927
0992 2690 4101 5519 7295 8498
1099 2696 4147 5546 7407 8604
1150 2715 4221 5587 7469 8611
1190 2718 4265 5927 7500 8657
1478 2878 4294 5956 7522 8666

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 728898
2nd Prize Rs.7000/- 52187
3rd Prize Rs.3500/-
17592 28131 39721 41306 52768
63712 74764 85237 96349 96892
4th Prize Rs.200/-
1979 2526 2849 2930 3217 6584 7925
9188 9252 9399
5th Prize Rs.100/-
0432 0690 2128 2174 3045 5639 6290
6642 8030 9152
6th Prize Rs.50/-
0021 1704 3192 4690 5887 7320 8755
0336 1739 3295 4710 5948 7337 8839
0368 1828 3370 4715 5978 7536 9100
0485 2015 3383 4892 6003 7547 9178
0568 2151 3384 4955 6263 7700 9306
0756 2202 3535 5043 6381 7923 9425
0944 2230 3657 5055 6416 7933 9432
1207 2290 3767 5211 6569 7951 9505
1238 2486 3782 5216 6588 7984 9772
1248 2487 3970 5587 6665 8251 9941
1356 2516 4089 5600 6869 8462
1493 2550 4412 5666 6872 8493
1529 2568 4428 5774 6886 8495
1669 3159 4547 5822 6974 8551
1675 3170 4670 5842 7163 8616

# చంద్రబాబు నివాసంలో 'కూటమి' విజయోత్సవం

## నారా, నందమూరి కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్‌చేసిన దేవాన్ష్

**అమరావతి, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి-జనసేన-బిజెపి 'కూటమి' విజయంపై మంగళవారం ఉండవల్లిలోని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివాసంలో సంబరాలు జరిగాయి. నారా, నందమూరి కుటుంబ సభ్యులు, బంధువులు కేక్‌కట్‌చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నారా చంద్రబాబు మనుమడు దేవాన్ష్ కేక్ కట్ చేసి తాతయ్యకు, బంధువులకు కేక్ తినిపించారు.



చంద్రబాబు ఇంట్లో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# మహా ప్రభంజనం

>> గల్లంతయింది. ఆ ఎనిమిది జిల్లాల్లో కూటమి స్వీప్ చేసింది,కూటమి ప్రభంజనం ముందు వైకాంగ్రెస్ నిలువలేని పరిస్థితి. కూటమి జోరుకు రాష్ట్రంలో వైకాంగ్రెస్ కంచుకోటలు కుప్పకూలిపోయాయి. ప్రకాశం,నెల్లూరు జిల్లాలతో పాటు రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాల్లో కూడా వైకాంగ్రెస్ ఓటమి పాలయింది. జగన్ సొంత జిల్లా కడపలో పది అసెంబ్లీ సీట్లకుగాను వైకాంగ్రెస్ పార్టీ కేవలం మూడు సీట్లులోనే ఉనికి చాటుకుంది.ఇది వైకాంగ్రెస్‌కు తీరని షాక్‌గా మారింది.ఇక ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తప్పించి,. మంత్రులు అంతాఓటమి పాలయ్యారు. మంత్రులు ధర్మాన, సీదిరి అప్పలరాజు, బొత్స సత్యనారాయణ, రాజన్నదొర. అమర్‌నాద్, బూడి విశ్వరూప్.దాడిశెట్టి రాజా, తానేటి వనిత,విడుదల రజనీ, కారుమూరు నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, మెరుగు నాగార్జున,విడుదల రజనీ, అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్ . కాకాని గోవర్దన్‌రెడ్డి, బుగ్గన రాజేంద్ర,నారాయణ స్వామి,ఉషశ్రీ, రోజా,అంజాద్ బాష ఓడిపోయారు. గుమ్మనూరు జయరాం టిడిపి చేరి గుంతకల్లు నుంచి గెలిచారు.అటు ఉత్తరాంధ్రలో బోత్స, ధర్మాన లాంటి అగ్రనేతల నుంచి గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నానిటి మట్టి కరిచారు.ప్రకాశం, నెల్లూరు.రాయలసీమల్లోని వైకాంగ్రెస్ సీనియర్ నేతలు,మంత్రులుగా పనిచేసిన వాళ్లుకూటమి గాలిలో తుడిచిపెట్టుకుని పోయాయి. వైకాంగ్రెస్ గెలిచిన 11స్థానాల్లో పులివెందులలో సిఎం జగన్, బద్వేలు దాసరి సుధ,పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రాలయంల వై బాలనాగిరెడ్డి, ఆలూరు బూసినే విరుపాక్షి, యర్రగొండపాలెం, తాటిపత్రి చంద్రశేఖర్, అరకు రేగం మత్స్యలింగం, పాడేరు మత్స్యరాస విశ్వేశ్వరరాజు,రాజంపేట ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి తంబళ్ళపల్లి పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,దర్శి శివప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు,వైకాంగ్రెస్ గెలిచిన స్థానాల్లో మొదటి తొమ్మిదిని అధికారికంగా ప్రకటించారు. తరువాత యర్రగొండపాలెంలో తాటిపత్రి చంద్రశేఖర్,దర్శిలో శివప్రసాద్ రెడ్డి గెలిచినట్లు ప్రకటించారు. ఇక మహాకూటమి ఘన విజయాలు సాధించడంలో వ్యూహాత్మక ఎత్తుగడలను అనుసరించి గత ఎన్నికలో 23 స్థానాలను టిడిపి గెలుచుకుంది, ఈ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఈ ఎన్నికల్లో పోటీ చేసారు. పవన్ కల్యాణ్ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి చంద్రబాబుతో కలిసి ఏపీలో సామాజిక సమీకరణాలు కలిసి వస్తుందనే అంశాన్ని గుర్తించారు.సంక్షేమ పథకాలు తప్పనిసరి అనిగుర్తించారు. కొన్ని జిల్లా కాపు,కమ్మ,క్షత్రీయ క్యాంబోతో ఎన్నికల్లో మందుకు వెళ్లారు మంచి ఫలితాలు సాధించారు. సిఎం జగన్ నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలనే నినాదాన్ని పక్క పెట్టించారు. అధిపత్యాల కులాలుగా దీటుగా దిగువ కులాల పోటీకి వస్తే పరిస్థితులపై సాధారణ ఓటర్లు అవగాహన కల్పించారు. ఉద్యోగులను తమ వైపుకు మరించుకున్నారు.మొత్తమ్మీద ఈ ఎన్నికల్లో గత ఎన్నికల చివరిలో తప్ప ప్రజల మధ్యకు వచ్చిన సిఎం జగన్ ప్రచార యాత్రలకు వచ్చిన అనుకున్నంతగా జనం పట్టించుకోలేదు. విపక్ష మేనిఫెస్టోను ఎద్దేవా చేస్తూ జగన్ చేసిన విమర్శలు, ప్రజలు కోరుతున్న డ్వాక్రా రుణ మాఫీ,ఉచిత గ్యాస్‌బండ్‌లపై. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై భరోసా ఇవ్వలేదు.ల్యాండ్ టైటిల్‌పై స్పష్టం ఇవ్వలేని పరిస్థితిలో పడింది.అడుగడుగున విపక్షాల ర్యాలీలను అడ్డుకుని వారికి సానుభూతిని పెంచి సజ్జల,బొత్సలతో ఉద్యోగ సంఘాలను అవమానించింది.

ఈ పరిస్థితులన్నింటిని టిడిపి.పవన్.బిజెపి తనకు అనుకూలరీతిలో ఓట్లు మరల్చున్నారు.మొత్తమీద ఎన్నికల్లో తెలుగుదేశం తన సత్తా నిరూపించుకుంది.ఇక ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశలో చంద్రబాబు. జనసేన కూటమి సన్నాహాలు చేస్తున్నాయి..నేడు ఢిల్లీ ఎన్‌డీఏ మీటింగ్‌కు వెళ్తున్నాయి.ఈ ఎన్నికలో కాంగ్రెస్. సిపిఐ, సిపిఎం.జెడి లక్ష్మీనారాయణ,జడ శ్రావణకుమార్ పార్టీ ప్రభావం చూపించలేదు.తాజా సమాచారాన్ని అనుసరించి టిడిపి 16,వైకాంగ్రెస్ 4.జనసేన -2 బిజెపి విజయం సాధించాయి. ఇక టిడిపిఅధికారంలోకి రావడానికి కీలకమైన వృద్దాప్య పెంచన్లు పెంపు,మహిల ఉచిత బస్ ప్రయాణం వంటి అంశాలువెంటనే అమలులోకి రావాల్సి ఉంది.

# నీట్ ఫస్ట్ ర్యాంక్

>> చేసుకున్నారు. టాప్-100 లో 77వ ర్యాంక్‌ని తెలంగాణకి చెందిన అనురణ్ ఘోష్ 99.996614 పర్సంటైల్ సాధించారు. 90వ ర్యాంక్‌ను ఏపీకి చెందిన ముమ్మడి సాయి జస్వంత్ రెడ్డి 99.987314 పర్సంటైల్ సాధించాడు. నీట్-2024 యూజీ పరీక్షను మే 5న దేశ వ్యాప్తంగా 571 నగరాల్లో 13 భాషల్లో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 4750 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు దేశ వ్యాప్తంగా 24,06,079 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 10,29,154 మంది బాలురు ఉండగా.. 13,76,831 మంది బాలికలు ఉంటే18 మంది థర్డ్ జండర్ వారున్నారు. పరీక్షలకి 23,33,297 మంది హాజరు కాగా.. వారిలో 13,16,268 మంది అర్హత సాధించినట్లు ఎన్‌టీఏ ప్రకటించింది.

అందులో తెలంగాణ నుంచి 79,813 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 77,849 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 47,371 మంది అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 66,522 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 64,931 మంది పరీక్షలకి హాజరయ్యారు. అందులో 43,858 మంది అర్హత సాధించినట్లు ఎన్‌టీఏ ప్రకటించింది.

# టిడిపిలో హ్యాట్రిక్ వీరులు వీళ్లే

**విజయవాడ.జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించింది. 175లో ఏకంగా 166 చోట్ల విజయదుందుభి మోగించింది. మరోవైపు టిడిపి సొంతంగానే 130కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు 2014,2019,2024 ఎన్నికల్లో వరుసగా గెలిచారు. శ్రీకాకుళం జిల్లాల్లో ఇచ్చాపురంలో బెందాళం అశోక్, టెక్కలిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. వైఎస్సార్సీ అభ్యర్థి పిరియా విజయపై 35 వేలకు పైగా ఆధిక్యంతో అశోక్ గెలుపొందగా దువ్వాడ శ్రీనివాస్ (వైకాంగ్రెస్ పార్టీ)పై 32 వేలకు పైగా మెజార్టీతో అచ్చెన్నాయుడు జయకేతనం ఎగురవేశారు. హిందూపురంలో నందమూరి బాలకృష్ణ మూడోసారి గెలిచారు. వీరితో పాటు నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం), గొట్టిపాటి రవి (అద్దంకి), ఏలూరి సాంబశివరావు (పర్చూరు), గద్దె రామ్మోహన్ (విజయవాడ తూర్పు), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్), నిమ్మల రామానాయుడు (పాలకొల్లు) హ్యాట్రిక్ విజయాలు నమోదు చేశారు. మరోవైపు ఎంపీల్లో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు వరుసగా మూడోసారి గెలిచారు. వైకాంగ్రెస్ అభ్యర్థి పేరాడ తిలక్‌పై విజయం సాధించారు.

# చంద్రబాబుతో పవన్ భేటీ

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అయిదేళ్ల తీవ్ర అన్యాయానికి గురైన వర్గాలన్ని తనను తమ ప్రతినిధిగా ప్రజ సంగ్రామంలోకి దింపాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.వారి ఆశలు,ఆకాంక్షలు తనలో చూసుకున్నారు. జనసేన కార్యకర్తు,వీర వనితలు తన విజయం కోసం త్యాగాలు చేసారన్నారు.ఆయన మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎపి అసెంబ్లీకి పోటీ చేసిన 21 అసెంబ్లీ,2 ఎంపీ స్థానాల్లో ఘన విజయం సాధించామన్నారు. నూటికి నూరుశాతంగా సాధించిన ఈ ఫలితాలు అయిదు లక్షల ఆకాంక్షలకు నిదర్శనమన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న మాట నిలుపుకుంటామన్నారు. ఏడాది లోపుగా సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. తమది కక్ష సాధింపు కోసం సాధించిన విజయం కాదన్నారు.5 కోట్ల మంది ప్రజలకు చెబుతున్నా, ఆ చీకటి రోజులు అయిపోయాయన్నారు. గెలిచిన 21 స్థానాలే తనకు 175 స్థానాలు గెలిస్తే ఎంత బాధ్యత ను ప్రజలు ఇచ్చారన్నారు.ఆ బాధ్యతను తాను నేరవేరుస్తానన్నారు.

హైదారాబ్ నుంచి వేర్వేరు సమయాల్లో మంగళగిరి,ఉండవల్లి చేరుకున్న పవన్, చంద్రబాబు బేటీ అయ్యారు.ఎన్నికల్లో కీలక అగ్రవర్ణ సామాజికవర్గాలు ఉభయ పార్టీలకు అందించిన సహకారం అందించిన దృష్ట్యావారికి తగిన న్యాయం చేయాలని నిర్ణయం చేయాలని ఈ బేటీ నిర్ణయం నిర్ణయిం చారు.ఉభయలు ఢిల్లీ వెళ్లి ఎన్‌డిఏ సమావేశంలో పాల్గొని కేంద్రమంత్రి వర్గంలో జనసేన, టిడిపిసభ్యులుకు ప్రాధాన్యత పైన చర్చించే అవకాశం ఉంది.

# వైఎస్సార్ హెల్త్ వర్సిటీ నేమ్ బోర్డు ధ్వంసం



**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును అర్ధాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చారు.ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుపై టిడిపి సభ్యులు ఉభయసభల్లో ఆందోళన నిర్వహించారు. అసెంబ్లీలో స్పీకర్, మండలిలో పోడియం వద్దకం దూసుకొచ్చిన సభ్యులు ప్లక్కార్డులతో నిరసన కూడా తెలిపారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలు ఆందోళలనలను కూడా చేశారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును ఉన్నపళంగా వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టిన సంగతి గుర్తు ఉంది ఉంటుంది. ఇక అప్పట్లో తాము అధికారంలోకి రాగానే హెల్త్ యూనివర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు పెడతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ నేమ్ బోర్డును తెలుగుదేశం కార్యకర్తలు ధ్వంసం చేసారు.

# రాజీనామా

>> ఆ లబ్ధిపొందిన వారి ఆదరణ ఎక్కడికి పోయిందో తెలియదన్నారు.తనకు కష్టాలు సహజమనన్నారు.తాను మొదటి నుంచి ప్రతిపక్షంలో ఉండి పోరాడనన్నారు.తన రాజకీయ జీవితంలో గడిచిన అయిదేళ్లలో తప్పించి అత్యధిక కాలంలో ప్రతిపక్షంలోనే ఉన్నానన్నారు.ఎన్నో కష్టాలు పడే ఈ స్థాయికి వచ్చానన్నారు. కష్టాలు,పోరాటాలు తనకు కొత్త కాదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
చతుర్దశి రా.7.55,
కృత్తిక రా.9.15,
వర్జ్యం ఉ.9.55-11.26,
దు.11.48-12.40,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. నూతన విద్యావకాశాలు.

**వృషభం:** కొత్త మిత్రులతో పరిచయాలు. వస్తు, వస్త్రలాభాలు పొందుతారు.

**మిథునం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి.

**సింహం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు ముందుకు సాగవు.

**వృశ్చికం:** ఇంటాబయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**ధనుస్సు:** దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్యపనులలో విజయం సాధిస్తారు.

**మకరం:** పనుల్లో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**మీనం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-6Pg3exHMNWJQE.qxd:05-6Pg3exHMNWJQE.qxd 1/1/02 5:49 AM Page 1

epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM : fb.com/vaartha
విశాఖపట్నం
5-6-2024 బుధవారం
సంపుటి: 30 సంచిక: 126
పేజీలు: 10+4 వెల: 6.50
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


మంగళవారం ఫలితాలు వెల్లడైన అనంతరం అమరావతిలో చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కల్యాణ్

## 'త్రిపక్ష' కూటమి
# మహా ప్రభంజనం

- కొట్టుకుపోయిన వైఎస్సార్సీ
- పవన్ జనసేన, బిజెపితో కలిసి కొత్త చరిత్ర సృష్టించిన తెలుగుదేశం
- 21 సీట్లకు పోటీచేసి నూరుశాతం ఫలితాలు సాధించిన పవన్ కల్యాణ్
- 8 జిల్లాల్లో పూర్తిగా కనుమరుగైన జగన్ పార్టీ
- జగన్ సొంతజిల్లా కడపలో మూడు సీట్లకే వైఎస్సార్సీ పరిమితం

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో అనుహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలుగుదేశం,జనసేన,బిజెపితో కూడిన మహాకూటమి దాటికి అధికార వైఎస్సార్సీ తట్టుకోలేక పోయింది.ఈ ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల్లో కేవలం 10 సీట్లు మాత్రమే వైఎస్సార్సీ గెలుచుకుంది.21 స్థానాలకు పోటీ చేసిన జనసేన పార్టీ నూటికి నూరుశాతం ఫలితాలను సాధించింది.148స్థానాలకు పోటీ చేసిన టిడిపి 138 సీట్లు గెలుచుకుంది. భారతీయ జనతపార్టీ 4 స్థానాలు గెలుచుకుంది. రాష్ట్ర శాసనభలో 88 స్థానాలు సాధిస్తే అధికారాన్ని చేక్కించుకుంది.ఈ ఫలితాలు తనకు ఆశ్చర్యం కలిగించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్లు ప్రకటించారు.ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసారు. టిడిపి నేత చంద్రబాబు కుప్పంలోను, పవన్ కల్యాణ్ పిఠాపురంలోను,నారా లోకేష్‌లు ఎంఎల్ఏలు అఖండ విజయం సాధించారు.గత అయిదేళ్లుగా స్వపక్షంలో ఉండి విపక్షంగా వ్యవహరించిన కనుమూరి రఘురామకృష్ణంరాజు ఉండిలో తెలుగుదేశం అభ్యర్ధిగా అఖండ విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో ఎనిమిది జిల్లాల్లో అధికార వైకాంగ్రెస్ పార్టీ అసలు ఖాతా తెరవలేకపోయింది. ఆ జిల్లాల్లో ఒక్క అసెంబ్లీ సీటు కుడా గెలవలేకపోయింది. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా,గుంటూరు, నెల్లూరు,అనంతపురం జిల్లాల్లో ఫ్యాన్‌పార్టీ >>2


మంగళవారం అమరావతిలో టిడిపి కార్యాలయం వద్ద కార్యకర్తల సంబరాల దృశ్యం



## హ్యాట్రిక్ ప్రధాని మోడీ

**లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికే పగ్గాలు**

**గట్టిపోటీతో ఎన్డీయేకు చెక్‌పెట్టిన ఇండియా**

**ఎన్టీయేకు 294, ఇండియాకూటమికి 231, ఇతరులు 18**

**అధికారం దిశగా బిజెపి అధ్వర్యంలోని ఎన్డీయే**

**న్యూఢిల్లీ, జూన్ 4:** సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించింది. బిజెపినేతలు ఆశించిన మెజార్టీ సంఖ్యాబలం లేకపోయినా అధికారం చేపట్టే మెజార్టీస్థానాలను దక్కించుకుని ప్రధానిమోడీ మూడోసారి ప్రధాని పదవి చేపట్టేందుకు మార్గం సుగమమం చేసింది. మంగళవారం నిర్వహించిన ఓట్లలెక్కింపులో అధికార ఎన్టీయే కూటమికి 294 స్థానాలు రాగా ప్రతిపక్ష ఎన్డీయే కూటమికి 231 స్థానాలు దక్కాయి. స్వతంత్రులు ఇతరులుగా 18 మంది గెలిచారు. రాజ్యాంగాన్ని సవరించడం లేదా రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణకు కూటమి కట్టుబడి ఉందని ఇండియా చేసిన ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లినా బిజెపి తన పదేళ్ల కాలంలో చేపట్టిన ప్రగతిని వివరిస్తూ విపక్ష కూటమి అవినీతి వ్యవహారాలను బయట పెడుతూ సాధ్యమైనంతగా ప్రజల్లోకి వెళ్లింది. ప్రధాని మోడీచేసిన విస్తృత స్థాయి ప్రచారం ఎన్డీయే కూటమికి కొంతమేర కలిసొచ్చింది. రిజర్వేషన్లను లాగేసుకుంటున్నదని, రిజర్వేషన్లపై పరిమితులు ఎత్తివేసి ఆ ఒబిసి రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనిచూస్తోందని కొంతవరకూ తన ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు బిజెపి ఎన్డీయే కూటమి రక్షించుకునే ప్రయత్నంచేసింది. ఎన్డీయేకూటమిలో ఇపుడు మెజార్టీ స్థానాల దిశగాచూస్తే బిజెపికి బీహార్ సిఎం నితీష్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలకంకానున్నారు. >>2





## సిఎం జగన్ రాజీనామా

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్మోహనరెడ్డి తన పదవికి రాజీనామా చేసారు.ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని సిఎం జగన్ నేతృత్వంలోని వైకాంగ్రెస్ పార్టీ చవి చూసింది.ఆయన పార్టీకి అధికారికంగా ప్రకటించిన మేరకు కేవలం 9 సీట్లు లభించాయి.మరో రెండు లభిస్తాయనే సమాచారం ఉన్న వాటిపై స్పష్టం లేదు.ఈ దశలో తమన ఓటమిని అంగీకరిస్తూ ఆయన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పంపించారు.ఆయన రాజీనామాను గవర్నర్ ఆమోదించి కొత్త ప్రభుత్వం వచ్చే వరకు అపధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం ఉంది. సిఎం జగన్ తన ఓటమిపై స్పందిస్తూ ఎందరికోఎన్నో చేసామని, >>2



## పిఠాపురం పవన్‌దే

**వంగా గీతపై 70,354 ఓట్ల మెజారిటీతో గెలుపు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్త:** పిఠాపురం నియోజకవర్గం చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజారిటీతో పవన్‌కల్యాణ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాకినాడజేఎన్టీ యూ ప్రాంగణంలో ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది. పిఠాపురం నియోజకవర్గం జనసేన అభ్యర్థి కొణిదెల పవన్ కళ్యాణ్ సమీప ప్రత్యర్థి వైఎస్సార్‌సిపి పార్టీ తరుపున పోటీచేసిన వంగా గీత విశ్వనాథ్‌పై 70వేల 354 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత ఎన్నికల్లో విశాఖపట్నం, భీమవరంలో పోటీ చేసి ఓటమి పాలైన పవన్ కల్యాణ్ ఈ ఎన్నికలలో పిఠాపురంలో పోటీ చేసి విజయ దుందుభి మోగించారు. 18 రౌండ్లుగా నిర్వహించిన లెక్కింపులో రౌండ్ రౌండ్‌కి పవన్ ముందంజలో నిలిచారు. పవన్‌కల్యాణ్ విజయాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. పవన్ అసెంబ్లీకు అడుగుపెట్టేం దుకు ప్రజాతీర్పు రావడంతో అభిమా నులు ఆనందానికి అవధులు లేకుండా ఉన్నాయి.



## ఈ ఫలితాలు ఆశ్చర్యకరం

- అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశాం
- 1.40 కోట్ల మందికి లబ్ధి చేకూర్చా..
- ఎంత చేసినా వ్యతిరేక ఓటు వేశారు
- అయినా 40 శాతం ఓట్లు వచ్చాయి..
- మీడియా సమావేశంలో సిఎం జగన్ భావోద్వేగం

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు తమను ఆశ్చర్యానికి గురిచేసాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 1.40కోట్ల మందికి లబ్దిని అందించామన్నారు. ఆ సందర్భంలో అవ్వ తాతలు, అక్కచెల్లెలు, రైతులు, విద్యార్ధులు, యువత చూపించిన ఆపాయ్యత, అభిమానం, ప్రేమ ఏమైనవో అర్ధం కావడం లేదన్నారు. శాసనసభ ఎన్నికల్లో సిఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేక తీర్పును ఇచ్చారు. గత ఎన్నికల్లో 151 సీట్లు గెలుచుకున్న పార్టీ ఈ ఎన్నికల్లో తొమ్మిది స్ధానాలు మాత్రమే గెలుచుకుంది. ఓటమి తరువాత సిఎం జగన్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన పూర్తి భావోద్వేగానికి గురయ్యారు. నిర్లిప్తత,నిస్పృహాతో జగన్ మాట్లాడారు. ఎవ్వరెన్ని చేసినా తమపార్టీకి 40శాతం ఓట్లు తగ్గించలేదన్నారు. ఇందుకు ఎవ్వరు కారణం, మంచిచేసినా ఓట్లు ఎందుకు పడలేదు.ఎవ్వరు దీనికి కారణమనే విషయం తాను మాట్లాడదలుచుకోలేదన్నారు. అన్ని వర్గాలకు మంచి చేసామన్నారు. ఇలాంటి ఫలితాలను నేను ఊహించలేదు. ఎన్నో పథకాలతో ప్రజల అండగా ఉన్నామన్నారు. పథకాలు అందుకున్న వారి ఆప్యాయత ఏమైందో తెలియదన్నారు. ప్రజలకు మంచి చేసినా ఓటమి పాలయ్యామన్నారు. 54లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం చేసాం,రైతన్నలను అన్ని రకాలుగా ఆదుకున్నాం అరకోట్టి రైతన్నల ప్రేమ ఏమైందో అర్ధం కావడం లేదన్నారు. డ్వాక్రా మహిళలు, ఆటో డ్రైవరర్లు,గీత కార్మికులు, మత్స్యకారులకు అండగా ఉన్నామన్నారు. ఇన్ని కోట్లు మందికి ఎంతో మేలు చేసినా ఓడిపోయా మన్నారు. మ్యానిపెస్టో హామీలను 99శాతం అమలు చేసామన్నారు.పేద పిల్లల చదువుల కోసం ఎంతో సాయం చేసామన్నారు. గ్రామాల్లో ఎన్నడు చూడని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసా మన్నారు. అయినా ప్రజల తీర్పును తాము తీసుకుంటామన్నారు. మంచి చేయడానికి ఎప్పుడు ముందుంటామన్నారు. పేదవాడికి అండగా ఉంటూ గళం విప్పుతామన్నారు. మంచిచేయడానికి ఎప్పుడు ముందుంటామన్నారు. పేదవాడికి అండగా గళం విప్పుతామన్నారు. కూటమిలోని భారతీయ జనతాపార్టీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు అభినందనలు, ఎన్ని చేసినా మా ఓటుబ్యాంకుకు 40శాతానికి తగ్గించలేకపోయారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని ముందుకు సాగడానికి సిద్దంగా ఉన్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెత్తందారుల ఇక నన్ను ఇబ్బంది పెట్టవచ్చునన్నారు.

## మంత్రులు ఇంటిదారి

**అనుచిత వ్యాఖ్యలు చేసినవారందరికి మొండిచేయి చూపిన ఓటర్లు**

**ఇంటర్నెట్‌డెస్క్:** ఎపి ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విస్పష్ట తీర్పు వైకాంగ్రెస్ పార్టీకి తీవ్ర ఆశ్చర్యం కలిగించాయి.ఈ ఫలితాల్లో ఆ పార్టీ కనీస స్థాయిలో ప్రభావం చూపలేక సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. ఇంతటి ఘోర పరాభవానికి కారణాలు లెక్కలేనన్ని. అయితే వాటిలో ప్రధానంగా చెప్పుకోవాల్సింది ఆపార్టీకి చెందిన మంత్రులు, ముఖ్యనేతలు వాడిన భాష. అది వైఎస్సార్సీ పట్ల ప్రజల్లో చులకన భావం కలిగేలా చేసింది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక రాజకీయాల్లో విపరీత పోకడలు మొదలయ్యాయి. రాజకీయ ప్రత్యర్థుల్ని ఆగర్భ శత్రువుల్లా వైఎస్సార్సీ నాయకులు మంత్రులు. మాజీ మంత్రులు,ఎంఎల్ఏలు అనుచిత పదజాలంతో దూషించిన పరిస్థితి.అధికారంలో ఉన్న పార్టీపై ఎన్నో విమర్శలు, ఆరోపణలు రావడం అత్యంత సహజం. చేతనైతే వాటికి హుందాగా సమాధానం చెప్పగలగాలి. కానీ బాధ్యత గల పదవుల్లో ఉన్న మంత్రులు సైతం ఆ పని చేయలేదు. అంబటి రాంబాబు, సీదిరి అప్పలరాజు, జోగి రమేశ్, ఆర్కే రోజాతో పాటు తొలి రెండున్నరేళ్ల మంత్రులుగా పనిచేసిన కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వాడిన భాష అత్యంత జుగుప్సాకరం. ప్రతిపక్ష నేతల విమర్శలకు హుందాగా సమాధానం చెప్పాల్సిన వాళ్లు. ప్రతిపక్ష నేతలపై ఇష్టారీతిన బూతు పురాణంతో విరుచుకుపడ్డారు. ప్రజలు వినలేని, రాయలేని పదాలతో తిట్టి పోశారు. అసభ్య పదజాలం వాడితేనే తమ అధిష్ఠానం వద్ద మార్కులు పడతాయని భావించారు. పార్టీ అధినేత మనసెరిగిన కొందరు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు వారి స్థాయిని, హోదాను మర్చిపోయారు. శాసనసభలో ఉన్నామా, బహిరంగ సభలో మాట్లాడుతున్నామా.. అన్నది కూడా చూసుకోకుండా ప్రతిపక్ష పార్టీల నాయకుల్ని దారుణమైన బూతులు తిట్టించడం పరిపాటిగా మరింది. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, నారా లోకేశ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వైఎస్సార్సీ >>2

## టిటిడి చైర్మన్ భూమన రాజీనామా

**వైఎస్సార్సీ ఓటమి ఎఫెక్ట్**



**తిరుమల, జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన వ్యవహారాలు పర్యవేక్షించేందుకు రెండవసారి చైర్మన్‌గా కొనసాగుతున్న భూమన కరుణాకర్‌రెడ్డి తన పదవికి రాజీనామాచేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను మంగళవారం సాయంత్రం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి పంపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడటం... తిరుపతి అసెంబ్లీ స్థానంలో >>2

## నలుగురు తెలుగు విద్యార్థులకు నీట్ ఫస్ట్ ర్యాంక్

**99.99 పర్సంటైల్ సాధించిన నలుగురు**

**దేశంలో 23,33,297 మంది హాజరు.. 13,16,268 మంది అర్హత**

**ఎపి నుంచి 64,931 మంది హాజరు.. 43,858 మంది అర్హత**

**నీట్-2024 ఫలితాలు విడుదల చేసిన ఎన్‌టిఎ**

**హైదరాబాద్, జూన్ 04, ప్రభాతవార్త:** వైద్య విద్యలో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్)-యూజీ-2024 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) మంగళవారం ప్రకటించింది. ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను 67 మంది సొంతం చేసుకున్నారు. 67 మంది విద్యార్థిని, విద్యార్థులు 99.997129 పర్సంటైల్‌తో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. వారిలో నలుగురు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారున్నారు. వారిలో కస్తూరి సందీప్ చౌదరి, గట్టు భానుతేజ సాయి, పోరెడ్డి పవన్‌కుమార్ రెడ్డి, వడ్లపూడి ముకేష్ చౌదరి 99.997129 పర్సంటైల్‌తో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం >>2

వార్త

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.

-అరిస్టాటిల్

# అనూహ్య విజయం

కాలం కలిసి వస్తే మట్టిపట్టుకున్నా బంగారం అవుతుందంటారు. తెలుగుదేశం పార్టీ కూటమికి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దశ వచ్చింది. ఈ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఈసారి విజయ అవకాశాలున్నాయని మొదటి నుంచి అంచనాలు వెలువడుతున్నా ఇంత భారీ విజయం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేకూరుస్తారని తలలు పండిన రాజకీయ పరిశీలకులు కూడా ఊహించలేదు. అందరిని ఆశ్చర్యపరిచే ఫలితాలు వెలువడ్డాయి. 2019 ఎన్నికల్లో 151 సీట్లతో భారీ విజయం సాధించిన వైసిపి ఈసారి ఈ ఎన్నికల్లో ఇంతటి పరాజయం పాలుకావడం ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా గెలుపు తమదేననే దీమాలోనే ఉన్నారు. కొందరు నేతలు అయితే సంబరాలు జరుపుకునేందుకు సమాయత్తం కావల్సిందిగా పిలుపునిచ్చారు. వారి ఊహలు, అంచనాలు పటాపంచలు చేస్తూ వైసిపి అంతకు ముందు కూడా లేని అవమానకర పరాజయం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేకూర్చారు. ఇదే తెలుగుదేశం మీద అభిమానంతోనో లేక ప్రేమతోనో మరేమైనా కారణాలతో ఇలా ఓట్లు వేశారా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు ప్రజలకు ఐదేళ్లలో పెద్దగా చేసింది ఏమీ లేదని చెప్పొచ్చు. దీనికి తోడు నవరత్నాల పేరుతో జగన్మోహన్ రెడ్డి లక్షలాది మంది బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు, మహిళలకు, రైతులకు ఒకరికి ఏమిటి అన్ని వర్గాలకు ఏదో పథకం రూపంలో ఆర్థికంగా చేయూతనిచ్చారు. నేరుగా వారి బ్యాంకు అకౌంట్లలో డబ్బులు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా బటన్ నొక్కే కార్యక్రమం ప్రారంభించారు. సంక్షేమ కార్యక్రమాల్లో అగ్రస్థానంలో ఉన్నా నిర్మాణాత్మకమైన అభివృద్ధి విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కనీసం ఆవైపు తొంగిచూడలేదనే చెప్పొచ్చు. ప్రాజెక్టుల గూర్చి పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల పంట పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అశ్రద్ధ చేశారు. వీటితోపాటు కక్ష రాజకీయాలవైపు అడుగులు పడ్డాయి. వీటన్నింటిని మించి వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో సొంతపార్టీలోనే అసంతృప్తి ఏర్పడింది. ఇది ప్రచారానికి బాగానే కన్పించినా వాలంటీర్ల ద్వారా పథకాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం చేసినా కిందిస్థాయిలో ఉన్న రాజకీయ నాయకులను నిర్వీర్యం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రతినిధులకు పని లేకుండా పోయింది. అన్ని పనులకు గ్రామ వాలంటీర్లే ముందు ఉండడం సర్పంచ్‌లు, మండల అధ్యక్షులు, ఎంపిటీసీలు, జెడ్పిటీసీలు తదితర స్థానిక ప్రతినిధులకు ప్రజల్లో ఆదరణ తగ్గిపోయింది. ఒక దశలో శాసన సభ్యులు కూడా పెదవి విరిచే పరిస్థితులు వచ్చాయి. నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలతో సంబంధాలు నేరుగా తనకే ఏర్పాడతాయని భావించడంతో తమను పక్కన పెడుతున్నారనే అసంతృప్తి స్థానిక నేతల్లో పెరిగిపోయింది. ఈ ఎన్నికల్లో ఏదో బిల్లు బెల్లు అన్నట్లుగా పనిచేశారు తప్ప పార్టీ విజయం కోసం మనస్ఫూర్తిగా చేయలేదని చెప్పొచ్చు. ఇక సంక్షేమ కార్యక్రమాలతో జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల అభిమానాన్ని అంతోఇంతో చూరగొంటున్నా స్థానికంగా ఉన్న కొందరునేతల అరాచక చర్యల వల్ల పార్టీపై సామాన్య ప్రజల్లో సైతం విరక్తి కలిగింది. ఇలా కర్ణుడి పరాజయానికి ఎన్నో కారణాలు అన్నట్లు ఇలాంటి కారణాలతో ప్రజలు తెలుగుదేశం వైపు మొగ్గుచూపడంతో వైసిపి ఈ ఎన్నికల్లో అవమానకర ఓటమిని మూటకట్టుకున్నది. పోలింగ్ సమయంలో ఎంతో సూదూర ప్రాంతాల నుండి సొంత డబ్బులు ఖర్చుపెట్టుకొని వారి వారి స్వగ్రామాలకు వెళ్లి ఓట్లు వేశారు. హైదరాబాద్ నుండే లక్షలాది మంది తరలి వెళ్లారంటే అప్పుడే ప్రభుత్వ వ్యతిరేకత ఉందనేది అర్థమైంది. ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో పెరిగిన అసంతృప్తిని తెలుగుదేశం కూటమి బాగా ఉపయోగించుకుందని చెప్పొచ్చు. చంద్రబాబుకి అపారమైన అనుభవం ఉంది. రాజనీతిజ్ఞత కీలేరుకు వాత పెట్టే నేర్పు, అవకాశం కోసం కాచుకొని ఉండే ఓర్పు, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే నేర్పు, నైపుణ్యం అన్ని ఉన్నాయి. గత ఐదేళ్లపాటు ఎన్నో ఒత్తిడిలకు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రతిపక్షంలో ఉన్నా పార్టీని సమైక్యంగా ఉంచడంలోనూ, నడిపించడంలోనూ సమర్థవంతంగా వ్యవహరించారు. అధికారంలో ఉన్నప్పుడు భయపడో, పదవులపై ఆశపడో బెల్లంచుట్టూ ఈగల్లాగా మూగుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీని నడిపించడం అంత సులభం కాదు. అందరివల్ల అయ్యే పనికాదు. ఇప్పుడు పార్టీ విజయానికి ఆయన వ్యూహాలు కూడా ఒక కారణమని చెప్పొచ్చు. బిజెపితో పొత్తు, పవన్ కల్యాణ్‌తో చేతులు కలపడం ఇవన్నీ వ్యూహాత్మక నిర్ణయాలే. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అయితేనేం రాష్ట్రాన్ని ఈ కష్టాల నుండి గట్టెక్కించి అభివృద్ధిపథంలో నడిపించగలుగుతుందనే నమ్మకంతోనే ప్రజలు తెలుగుదేశం పార్టీకి పగ్గాలు అప్పగించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లుగా ఉంది. అప్పుల్లో అగ్రస్థానంలో ఉంది. ఎన్నికల్లో మరెన్నో వాగ్దానాలు చేశారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవుతాయో. రాష్ట్రం అనేక సమస్యలతో అతలాకుతలం అవుతున్నది. అంతా అగమ్యగోచరంగా ఉంది. ఈ సమస్యల సుడిగుండం నుండి గట్టెక్కించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. కేంద్రం సహకారం తీసుకోవాలి.



నిజాలను మనం నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి.


జి. ఇలియట్



మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.

షేక్‌స్పియర్

## ప్రజావాక్కు



### పార్టీ ఫిరాయింపులను నిషేధించాలి

ఒక పార్టీ గుర్తు, మేనిఫెస్టో ఆధారంగా ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు మరోపార్టీకి మారడం అనైతికం. పార్టీ మారే నేతలపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు పడాలి. కానీ దశాబ్దాలుగా దేశంలో పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులపై నమోదవుతున్న కేసులువీగిపోతూనే ఉన్నాయి. చట్టంలో లోపాలను అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. మనదేశంలో చాలా రాష్ట్రాల్లో నాయకులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ ఫిరాయింపుల ద్వారా అర్థాంతరంగా ప్రభుత్వాలను కూల్చేసే సంఘటనలను చూస్తున్నాం. స్వార్థ ప్రయోజనాల కోసం చేసే అవకాశవాద రాజకీయాలకు ముగింపు పలికేందుకు పార్టీ ఫిరాయింపులకు వీల్లేకుండా రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ని తక్షణం సవరించాలి. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యే, ఎంపిలపై అనర్హతవేటు వేసే అధికారాన్ని గవర్నర్లు, రాష్ట్రపతులకు కేటాయించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### శిలాజ ఇంధనాల వాడకం తగ్గించాలి

ప్రపంచమే సుస్థిర వాతావరణం దిశగా ప్రయాణం చేస్తున్న ఈ దిశలో వాతావరణ అసమతుల్య పరిస్థితులను అడ్డుకునేందుకు భారత్ ప్రతిపాదిస్తున్న ప్రతిజ్ఞ లైఫ్ దీనివల్ల 23 శాతం కుచించుకుపోతున్న వ్యవసాయ ఉత్పత్తులను మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావాలని 43 శాతం రెన్యూవబుల్ ఎనర్జిని మళ్లీ ఉత్పత్తి చేయడానికి శిలాజ ఇంధన వాడకం తగ్గించుకోవడానికి ఇంటినుండి ప్రత్యామ్నాయ సంప్రదాయ పద్ధతులను ఉపయోగించుకోవడం ద్వారా శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించుకోవడానికి ప్రయత్నం చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమా?

వాహనాలు నడిపించేటప్పుడు ఒకక్షణం అజాగ్రత్త వహించినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ఔటర్ రింగ్‌రోడ్ మీద జరిగే ప్రమాదాలు మరి దారుణంగా ఉంటున్నాయి. అనాలోచితమైనఆలోచనలతో యువతవిన్యాసాలు చేస్తూ వాహనాలను నడిపిస్తూ, ప్రమాదాలలో విలువైన జీవితాలను కోల్పోతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్లను కట్టుదిట్టం చేయాలి .

-వై.సంజీవ కుమార్, హైదరాబాద్

### రక్తదానంపై అవగాహన అవసరం

సకాలంలో రక్తం అందక చనిపోతున్నవారు ఎందరో ఉన్నారు. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది. రోడ్డు ప్రమాద బాధితులు, కాలిన గాయాలు, రక్తహీనత, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, రక్త కేన్సర్లు, వివిధరకాల శస్త్రచికిత్స, వైద్య, ప్రసూతి అత్యవసర పరిస్థితులకు చికిత్స చేయడానికి రక్తం అవసరం. అయినప్పటికీ రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయి. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. మూడు నెలలకొకసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### చట్టాలు మారాలి

న్యాయం అడుగువేసేలోపు అన్యాయం ఊరుచుట్టి వస్తుందనేది నానుడి. రాజకీయవేత్తలు జెయిలు నుంచి బెయిలుపై బయటికి వచ్చి ప్రజాపాలన చేస్తారు. తుది తీర్పు ఎప్పుడో ఎవరికీ తెలియదు. ఇంకో ముఖ్యమైన మంత్రిపై తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని కేసు పెడితే మళ్లీ ఎన్నికలొచ్చాయి అంటూ కేసు షెడ్‌లోకి పోతుంది. ఇంకొకాయనకు బెయిల్ ఇస్తూ ఎన్నికల ప్రచారం చేసుకోగాని ప్రజాపాలనా బాధ్యతలకు దూరంగా ఉండమం టుంది ఇంకో పెద్ద కోర్టు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి)లో జరిగిన సమావేశంలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలు మార నున్నాయన్న వార్త ఆశలు కలిగిస్తోంది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### ధూమపానాన్ని నిషేధించాలి

ఈ మధ్యకాలంలో ధూమపానం, మద్యం, గుట్కా, గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది. ఈ దురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతర మత్తు పదార్థాలను నిషేధించాలి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-టి. రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చూడాలి. ప్రభుత్వాలు సైతం అడవులవిస్తీర్ణం పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి. పవన,సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇతోధికంగా పెంచాలి. సాధ్యమైనంతవరకు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలి. ముఖ్యంగా జలవనరులను సంరక్షించుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడమనేది ప్రభుత్వ విధి మాత్రమే కాదు. ప్రజల బాధ్యత కూడా అని అందరం గుర్తించుకోవాలి. ప్రకృతిని ఎంతగా ప్రేమిస్తే ప్రకృతి అంతగా సంపదలను, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది. ప్రకృతి మన అవసరాలు మాత్రమే తీరుస్తుంది. మన అంతులేని కోరికలను కాదని మహాత్మాగాంధీజీ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు గుర్తెరిగి పర్యావరణ పరిరక్షణకు పాటు పడితేనే భవిష్యత్ తరాలకు మనం పచ్చని, పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించవచ్చు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.**

పుల్లూరు వేణుగోపాల్

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుటకు, పర్యావరణ సమతుల్యత కాపాడుటకు ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' జరుపుకుంటాం. పర్యావరణ పరిరక్షణ వేడుకలు ఈ సంవత్సరం సౌదీ అరేబియాలో 'మన భూమి మన భవిష్యత్తు' (భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరవును తట్టుకోవడం) అనే థీమ్‌తో నిర్వహించబడుతున్నది. ఈ థీమ్ భూమి, పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడానికి, రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి పేరిట జరుగుతున్న మానవ కార్యకలాపాలు పర్యావరణాన్ని అత్యంత దారుణంగా దెబ్బతీస్తున్నవి. పర్యావరణంపై యధేచ్ఛగా విధ్వంసకర దుశ్చర్యలకు పాల్పడితే అనూహ్యస్థాయిలో విపత్కర పరిస్థితులను ఎదుర్కోవల్సి వస్తుంది. మానవుడు తన భౌతిక అవసరాల కొరకు తరతరాల ప్రకృతిని ధ్వంసం చేస్తున్నాడు. ఏ మనిషి ప్రకృతికి అతీతం కాదు. ఈ సృష్టి శాశ్వతం. ఈ సృష్టికి మనం అతిథులం మాత్రమే. ఉన్నన్ని రోజులు ప్రకృతిలోని అందాలను ఆస్వాదించి తర్వాతి తరానికి జాగ్రత్తగా అందించాలి. పర్యావరణాన్ని సంరక్షించుకోవడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపినా అది జీవరాశి మనుగడకే పెనుముప్పుగా పరిణమించే ప్రమాదం కలదు. గాలి, నీరు, నేల, ఆకాశం, వృక్ష సంపదలతోపాటు సమస్త జీవరాశులను కాపాడుకోవాల్సిన అవసరం కలదు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో కరోనా మనకు ప్రత్యక్షంగా చూపించింది. మానవుడు ప్రకృతిని జయించాలని చూస్తే ప్రకృతి తిరగబడి తన ఆధీనంలోకి తీసుకుంటుందనే సత్యం కరోనా విపత్తు మనకు ప్రత్యక్షంగా చూపించింది. అభివృద్ధి పేరిట మానవుడు విచక్షణారహితంగా అటవిసంపదను ధ్వంసం చేసి వర్షాభావ దుర్భర పరిస్థితులను సృష్టిస్తున్నాడు. మన శరీరంలో ఊపిరితిత్తులు చేసే పనిని పర్యావరణానికి అడవులు చేస్తాయి. అడవులు లేకపోతే మానవ మనుగడే లేదు. అడవులు మనిషి సృష్టించే వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాయి. స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. నీటి చక్రాన్ని నడిపిస్తాయి. వరదల్ని అడ్డుకొని నేల కోతకు గురికాకుండా చూస్తాయి. వేడిని గ్రహించి వాతావరణాన్ని చల్లబరుస్తాయి. అడవుల్లో విభిన్నమైన చెట్ల జాతులు సమన్వయంతో పెరుగుతాయి. పలు రకాల జంతువులు, పక్షులు, క్రిమికీటకాలు అడవిలో నివాసం ఉండడం వలన ఆహారపు గొలుసు నిరాటంకంగా కొనసాగుతుంది. అడవులు ఎంత ఎక్కువగా ఉంటే మనిషి ఆరోగ్యం అంతా చక్కగా ఉంటుందని చెప్పవచ్చు. భూతాపం నుంచి రక్షించే ఏకైక వనరు అడవి మాత్రమే. జీవవైవిధ్యాన్ని, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో అడవులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. 'వృక్షో రక్షతి రక్షితః' అనే సూక్తి అటవీ సంరక్షణకు మార్గదర్శకం కావాలి. అడవుల శాతం తగ్గిపోయి పట్టణీకరణ, నాగరీకరణలు పెరుగుతుండడం వలన వాతావరణంలో విపరీతమైన మార్పులు వస్తున్నవి. 60 శాతం వేడిమికి నగరీకరణ కారణమని చెప్పవచ్చు. జనాభా పెరుగుదలతోపాటు చెట్లు నరికివేయడం, పచ్చదనాన్ని పూర్తిగా ధ్వంసం చేయడం వలన భూతాపం విపరీతంగా పెరుగుతున్నది. భూతాపం పెరగడమనేది యావత్ ప్రపంచానికి అతిపెద్ద ప్రమాదకర హెచ్చరిక. వడదెబ్బకు ఒక్క గత మేనెలలోనే దేశవ్యాప్తంగా సుమారు 80 మందికి




పైగా మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులతో ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రత ఒక డిగ్రీ పెరిగినా ప్రపంచ జిడిపి క్రమేపీ తగ్గుతుందని కొన్ని సందర్భాల్లో గరిష్టంగా12 శాతం వరకు నష్టం కలుగుతుందని నివేదికలు తెలుపుతున్నవి. అకాల వర్షాలు, వరదలు, వడగాల్పులు మొదలైన ప్రకృతి వైపరీత్యాలన్ని భూతాపం వల్లనే సంభవిస్తుంటాయి. 2030 నాటికి కర్బన ఉద్గారాలను 43 శాతం మేర తగ్గించకపోతే భూగోళం నిప్పుల కొలిమిలా మారుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి అత్యంత హాని కలిగిస్తున్న మరొక అంశం నిత్యజీవితంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం. మానవ జీవితం ప్లాస్టిక్‌తో మమేకమైపోయింది. తేలికపాటి చేతి సంచులు మొదలు భారీఉపకరణాల వరకు అన్నింటిలోనూ ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరి అయింది. ఒక అంచనా ప్రకారం యేటా 40 కోట్ల టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతున్నది. ఇందులో రీసైక్లింగ్ అవుతున్నది తొమ్మిది శాతం మాత్రమే. మిగిలిన 91 శాతం డంపింగ్ యార్డులకు తరలించడం, దహనం చేయడం జరుగుతున్నది. ఈ వ్యర్థాలు నేలను, గాలిని, నీటిని కలుషితం చేస్తున్నవి. పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్న ప్లాస్టిక్‌కాలుష్యాన్ని కట్టడిచేసేందుకు ఐరాస 2022 మార్చిలో నైరోబిలో పర్యావరణ సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కట్టడికి 'రెడ్యూస్, రీసైక్లింగ్, రియూజ్' నినాదంతో ప్లాస్టిక్ వ్యర్థాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. భూమండలంపై 99 శాతం ప్రజలు కలుషిత గాలిని పీలుస్తున్నారని వాయుకాలుష్యం వలన యేటాలక్షలాది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని డబ్ల్యుహెచ్ఒ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రసాయన ఎరువుల వినియోగంతో నేలలు సహజత్వం కోల్పోయి నిస్సారమైపోతున్నవి. పారిశ్రామిక, పట్టణ వ్యర్థాలతో భూగర్భ, ఉపరితల జలాలు కాలుష్యం బారిన పడుతున్నవి. గాలిసైతం శుద్ధి చేయలేనంతగా కాలుష్యం అయిపోయింది. అధిక కాలుష్యంతో నిండిన గాలిని పీల్చిన మానవుని జీవితకాలం సగటున 3.2 యేళ్లు తగ్గుతున్నది. ప్రపంచంలోని కాలుష్యదేశాల్లో భారత్ రెండవదని చికాగో వర్సిటీ అధ్యయనాల్లో తేలింది. ప్రపంచంలోనే అత్యధిక కాలుష్యనగరంగా ఢిల్లీ అని అక్కడ నివసిస్తున్న వారి సగటు ఆయుష్షు 11.9సంవత్సరాలు తగ్గిపోతున్నదని నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ అంశాన్ని ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిలో సామాజిక చైతన్యం తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పొగ విడుదల చేయని వాహనాలను వాడేలా విస్తృత ప్రచారం చేయాలి. నగరాల్లో వీలైనంత ఎక్కువగా ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించుకునేలా పౌరులను ప్రోత్సహించాలి. ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చూడాలి. ప్రభుత్వాలు సైతం అడవులవిస్తీర్ణం పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి. పవన,సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇతోధికంగా పెంచాలి. సాధ్యమైనంతవరకు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలి. ముఖ్యంగా జలవనరులను సంరక్షించుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడమనేది ప్రభుత్వ విధి మాత్రమే కాదు. ప్రజల బాధ్యత కూడా అని అందరం గుర్తించుకోవాలి. ప్రకృతిని ఎంతగా ప్రేమిస్తే ప్రకృతి అంతగా సంపదలను, ఆయురారోగ్యాలనుప్రసాదిస్తుంది. ప్రకృతి మన అవసరాలు మాత్రమే తీరుస్తుంది. మన అంతులేని కోరికలను కాదని మహాత్మాగాంధీజీ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు గుర్తెరిగి పర్యావరణ పరిరక్షణకు పాటు పడితేనే భవిష్యత్ తరాలకు మనం పచ్చని, పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించవచ్చు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ●

# విధ్వంసం నుంచి విముక్తి వైపు..

తిప్పినేని రామదాసప్పనాయుడు

ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. సరిగ్గా అయిదేళ్ల కిందట ఆంధ్రప్రదేశ్ సి.యం.గా బాధ్యతలు చేపట్టిన వై.యస్. జగన్మోహన్ రెడ్డి మొట్టమొదట చేసిన ఘనకార్యం. ప్రజాభవన్ కూల్చివేత. ప్రజల సొమ్ముతో ప్రజల కోసం నాటి సి.యం. చంద్రబాబు ప్రభుత్వం పాలనా వ్యవహారాల కోసం నిర్మించిన 'ప్రజావేదిక'ను కూల్చివేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని మట్టిపాలు చేశారు. సాక్ష్యాత్ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సమక్షంలో రాజధాని 'అమరావతి' నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆ అయిదేళ్ల కాలంలో సగానికిపైగా అనేక రకాల భవనాలను పూర్తి చేశారు. యుద్ధ ప్రాతిపదికన యేడాది కాలంలోనే అసెంబ్లీ, సెక్రటేరియట్ భవనాలను అన్ని హంగులతో పూర్తి చేశారు. ఆ భవనాలలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, పరిపాలన కార్యక్రమాలు సజావుగా నాలుగేళ్లు సాగాయి. ఇప్పుడు కూడా కార్యకలాపాలు యధాతథంగా సాగుతున్నాయి. జగన్ సి.యంగా వచ్చిన తరువాత మూడు రాజధానుల పేరిట 'అమరావతి'ని అటకెక్కించారు. భవిష్యత్ తరాల కోసం, మన ప్రాంతానికి ఓ చరిత్ర ఉండాలని రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు వేలాది మంది రోడ్డుమీదకు వచ్చి లబోదిబోమని రోధించారు. డెబ్బైశాతం పూర్తయిన 'పోలవరం' ప్రాజెక్టు రివర్స్ టెండరింగ్ పేరుతో ముందుకు సాగకుండా పడకేసిన విధంగా వ్యవహరించారు. ఇసుక, మట్టి, మైనింగ్‌లలో భూకబ్జాలలో జగన్ మాఫియా ఈ అయిదేళ్లు యధేచ్ఛగా చెలరేగిపోయింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి మీద, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేసిన టిడిపి కార్యకర్తల మీద, నాయకుల మీద, సిపిఐ, సిపిఎం ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకుల మీద, ప్రజాసంఘాల మీద రకరకాల తప్పుడు కేసులు పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 'నామినేషన్లు' వేయకుండా అడ్డుకొని 99శాతం వై.యస్.ఆర్.సి.పి వారే ఎన్నికయ్యే విధంగా వ్యవహరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావడం ఎలా ఉన్నా ఉన్నవి ఎన్నో పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఎ.పి.ఐ.ఐ.సి ( ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) అనేది ఒక రియల్ ఎస్టేట్ సంస్థలాగా కొనసాగింది. బిసిలకు, ఎస్సీలకు, ఎస్టీలకు పప్పు బెల్లాల వంటి పదవులు ఇచ్చి అసలు, సిసలైన పదవులు, బలమైన ఆర్థిక వనరులు తన వర్గం గుప్పెట్లో పెట్టుకున్నారు. కొత్త ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి లేక నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వలస పక్షుల్లాగా ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. ఇటువంటి అనేక వర్గాల బాధితులు, నిర్బంధాలను, కష్టడీలను, రిమాండ్‌లను ఎదుర్కొన్న పోరాట యోధులు మొత్తం ప్రజలను జాగృతం చేయడంతో పాటు 'మోడీ,బాబు, పవన్‌ల కలయిక కలిసొచ్చి నిన్నటి ఎన్నికల తీర్పుద్వారా 'విధ్వంసం నుంచివిముక్తి వైపు' అంటూ సరికొత్త చరిత్ర సృష్టించినందుకు సర్వత్రాహర్షం వ్యక్తమవుతున్నది. తీర్పు ఇలా ఉండబోతుందని నేను 'ముగ్గురు యోధుల ప్రదేశ్' అనే పుస్తకం ద్వారా ముందే చెప్పాను. ఈ పుస్తకాన్ని మాజీ హోంశాఖమంత్రి వసంత నాగేశ్వరరావు, 'నందిగామ'లో మొదట విడుదల చేశారు. తర్వాత పుట్టపర్తి, కదిరి, మదనపల్లె నియోజకవర్గాలలో కందికుంటవెంకటప్రసాద్, పల్లె రఘునాథరెడ్డి, షాజహాన్ బాష ప్రత్యేకంగా విడుదల చేశారు. కాలవ శ్రీనివాసులు, బి.కె.పార్థసారథిలు రాయదుర్గం, పెనుకొండ ప్రాంతాలలో విరివిగా సరఫరా చేశారు. మంగళగిరిలో టి.డి.పి ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ కార్యాలయంలో, విజయవాడ బిజెపి స్టేట్‌ఆఫీస్‌లో ప్రముఖులకు కూడా ఆ పుస్తకాలను అందచేయడమైనది. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపాలన వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ●

# జపాన్ చూపు 'యువ' భారత్ పైనే!

డా.బుర్ర మధుసూదన్‌రెడ్డి

మనదేశ జనాభా 143 కోట్లుగా నమోదు అయింది. 'యువ' భారతంలో 66 శాతం (అనగా 80.8 కోట్లు) జనాభా 35 యేళ్లలోపు ఉన్నారని, 18-35 మధ్య వయస్సు ఉన్న యువత 60కోట్లు, 25 ఏళ్లలోపు యువత 50 శాతానికి పైగా ఉన్నారని తెలుస్తున్నది. 15-29 వయస్సు కలిగిన జనాభాను యువత అని పిలవడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రపంచ మానవాళి సగటు వయస్సు 31 యేళ్లు ఉండగా, భారత జనాభా సగటు వయస్సు 29.5 యేళ్లు ఉండడంతో మన దేశాన్ని 'యువ భారతం' అని పిలుస్తున్నది ప్రపంచ మానవాళి. ప్రపంచ దేశాల్లో అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తున్న విషయం మనకు ప్రధాన బలం కావాలి. 2024 అంచనాల ప్రకారం మొనాకో దేశ జనాభా సగటు వయస్సు 56.2 యేళ్లు, జపాన్ 49.5, ఇటలీ 48.1, జర్మనీ 46.7, ఫ్రాన్స్ 42.4, యూకెఒ 40.6, అమెరికా 38.8 నమోదు కాగా అతి తక్కువ సగటు వయస్సు ఉన్న దేశాలుగా 15.1తో నైగర్, 15.5తో ఉగాండా ఉన్నాయి. యువత అధికంగా ఉన్న యువ భారతాన్ని ఉద్యోగ ఉపాధుల సమస్య వెంటాడుతున్నది. ఇటీవల విడుదలైన భారత ఉద్యోగ, ఉపాధి నివేదిక 2024(ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024) పలు నిరుద్యోగ అంశాలను బహిర్గతం చేసింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) మానవ అభివృద్ధి విభాగం (ఐహెచ్‌డి) సంయుక్తంగా విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం యువ జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ విద్యార్హతలకు తగిన అత్యాధునిక నైపుణ్యాలు కొరవడడంతో ఉద్యోగ ఉపాధులకు దూరం అవుతున్నట్లు తెలిపింది. సెకండరీ, ఉన్నత విద్యార్హతల నిరుద్యోగ యువత 2000లో 35.2 శాతం ఉండగా 2022లో 65.7 శాతం వరకు పెరిగింది. గత రెండు దశాబ్దాల్లో సెకండరీ, ఉన్నత విద్యార్హతలు కలిగిన యువత నిరుద్యోగ రేటు ఆరు రెట్లు, డిగ్రీ ఆపైన విద్యార్హతలు కలిగిన యువత నిరుద్యోగ రేటు 9 రెట్లు పెరగడం గమనించారు. అభివృద్ధి చెందిన జపాన్ ప్రస్తుత జనాభా 12.3 కోట్లు ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 46.7 యేళ్లుగా నమోదు కావడంతో అక్కడ యువత జనాభా చాలా తక్కువగా ఉన్నట్టు అర్థం అవుతుంది. ప్రతి పది జపనీయుల్లో ఒకరు 80 ఏళ్లు దాటిన వారే ఉన్నారు. జపాన్‌లో 15 యేళ్లలోను వారు 11.98 శాతం, 15-64 ఏళ్ల జనాభా 59.32 శాతం ఉన్నారు. జపాన్ జనాభాలో 65 యేళ్లు దాటిన వృద్ధుల జనాభా దాదాపు మూడవ వంతు 3.6 కోట్లు (28.70 శాతం) ఉన్నది. జపాన్‌లో వృద్ధుల జనాభా పెరగడంతోపాటు ఆ దేశపు జనాభా వేగంగా తగ్గడం ప్రమాద హెచ్చరికగా పేర్కొంటున్నారు. జపాన్ జననాల రేటు తీవ్రంగా తగ్గడం, మరణాల రేటు రెట్టింపు కావడంతో జపాన్ అదృశ్యం అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదని ఆ దేశ ప్రధాని సైతం పేర్కొనడం పరిస్థితి గంభీరతను వెల్లడిస్తున్నది. 2022లో జపాన్‌లో జననాలు 8 లక్షలు ఉండగా మరణాలు 15.8 లక్షలు నమోదు కావడం గమనించారు. జపాన్‌లో యువ జనాభా



తగ్గడం, వృద్ధుల జనాభా పెరగడంతో వివిధ ఉద్యోగ ఉపాధుల నిమిత్తం అవసరమయ్యే నైపుణ్య యువత కోసం భారత్ వైపు చూడడం క్రమంగా పెరుగుతోంది. యువ జనాభా అధికంగా ఉన్న భారత్‌కు చెందిన నైపుణ్య యువతకు జపాన్, యూఎస్ లాంటి పాశ్చాత్య దేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. గత మూడు దశాబ్దాల్లో జపాన్ ఉద్యోగ శ్రామిక వర్గ జనాభా 15 శాతం కుంచించుకుపోవడంతో నేడు భారత్‌కు చెందిన ఇంజినీర్లు, డాక్టర్లు, టెన్నోక్రాట్లకు గిరాకీ పెరుగుతున్నది. జపాన్ సుజికీ ఫ్యాక్టరీలో మాత్రమే 400లకుపైగా భారత ఇంజినీర్లు పనిచేస్తున్నారు. వీరితోపాటు జపాన్‌లో వైద్యులు, డ్రైవర్స్, గృహ నిర్మాణ వర్కర్స్ కొరత తీవ్రంగా ఉన్నది. జపాన్‌లో పనిచేసే వయస్సు కలిగిన జనాభా తగ్గడంతో రిటైర్మెంట్ వయస్సుతోపాటు ఓవర్ టైమ్ సౌకర్యం కూడా పెంచడం జరుగుతున్నది. జపాన్‌లో డ్రైవర్ల సగటు వయస్సు 59 ఏళ్లు, నిర్మాణ రంగంలో 25శాతం జపనీయుల వయస్సు 60 దాటడం, వ్యాపార వర్గాలు 70 యేళ్లు దాటిన వృద్ధులు కూడా పనిచేయడం గమనిస్తున్నాం. కొన్ని నిర్ధారిత నైపుణ్యాలు కలిగిన ఇతర దేశాలకు చెందిన వ్యక్తులకు ఐదుయేళ్ల పాటు జపాన్‌లో పనిచేయడానికి అవకాశం కలిపించారు. ఉన్నత విద్య, అత్యున్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ యువతకు శాశ్వత నివాసంకూడా కల్పిస్తున్నారు. పర్యాటక, ఉపాధ్యాయ, అధ్యాపక రంగాల్లో కూడా భారతీయులకు జపాన్‌లో ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. జపాన్, యూఎస్ ఆస్ట్రేలియా లాంటి పలు దేశాల్లో ఉద్యోగ, ఉపాధులు పొందడానికి భారత్‌కు చెందిన యువత సరైన విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. విద్యకు సరైన నైపుణ్యం తోడైతేనే యువభారతం సమగ్రాభివృద్ధికి బాటలు పడతాయని గమనించాలి. ప్రస్తుతం అత్యధికంగా వ్యవసాయరంగంలో శ్రమిస్తున్న యువత ఆధునిక మార్పులకు అనుగుణంగా పట్టణ నిర్మాణ, సేవారంగాలవైపు చూస్తూ ఉపాధికి తగిన నైపుణ్యాలు కొరవడి సతమతం అవుతున్నారని తేలింది. జాతీయ, రాష్ట్ర జిల్లాస్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్స్‌ను సత్వరమే ఏర్పాటు చేసి ప్రణాళికల ప్రకారం డిమాండ్ ఉన్న ఆధునిక కోర్సుల్లో నైపుణ్య శిక్షణలను అందించాలి. పరిశ్రమల అవసరానికి తగినట్టుగా మార్చడం, అప్రెంటిషిప్, మెంటరింగ్, వృత్తి విద్య కేంద్రాలను పరిశ్రమలతో అనుసంధానం చేయడం, నైపుణ్య నిపుణుల అనుభవాలను నైపుణ్యాలను యువతకు అందించడం, ప్రైవేట్ నైపుణ్య కేంద్రాలకు రాయితీలు ఇవ్వడం, పన్నులు తగ్గించడం లాంటి చర్యల ద్వారా నిరుద్యోగ సమస్య కొంత వరకు తగ్గుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆన్-ది-జాబ్ ట్రేయినింగ్‌లు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ విభాగాలు ఏర్పాటు చేయడం, యాజమాన్యం తమ ఉద్యోగులకు నిరంతరం స్కిలింగ్ అప్‌స్కిల్లింగ్ శిక్షణలు ఇవ్వడం సముచితంగా ఉంటుందని గమనించాలి. అధికారిక వృత్తి విద్య, నైపుణ్య శిక్షణ పొందిన భారత యువతను కనీసం 15శాతం వరకు పెంచాల్సిన ఆగత్యం ఏర్పడిందని నివేదిక తెలిపింది. ప్రభుత్వాలు వృత్తిశిక్షణ కేంద్రాలు, యూనివర్సిటీలు, పరిశ్రమలు, సేవారంగాలు పూనుకొని అవసర ఆధునిక నైపుణ్యాలను అందిస్తూ, యువతను అప్‌డేట్ చేస్తూ విదేశాల్లోకి అవకాశాలను చేజిక్కించుకుంటూ నిరుద్యోగ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ దేశ సుస్థిరాభివృద్ధికి పటిష్ట పునాదులు వేయాలని సూచనలు చేయడం సముచితంగా ఉన్నది. భారత యువతను నైపుణ్య నిధిగా మార్చడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం. యువభారతం భవ్యదివ్య కేంద్రంగా మారాలని, రానున్న శతాబ్దం భారతానిదే అని ప్రపంచ దేశాలకు నైపుణ్య యువశక్తిని అందించే కేంద్రంగా భారతం మారాలని కోరుకుందాం. ●

## 'ఇండియా' కూటమి ఆధిక్యతలో

# రాహుల్, ప్రియాంక కీలకం



### కాంగ్రెస్ సీట్లు పెంచిన భారత్ జోడో యాత్ర

**న్యూఢిల్లీ, జూన్ 4:** ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తల్లకిందులుచేస్తూ ఇండియా కూటమి స్థానాలు ఎన్డీయేకు ధీటుగా పోటీగా వస్తుండటం వెనుక కృషి అంతా రాహుల్, ప్రియాంకలదే ఎక్కువ అని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. దశాబ్ద కాలంలో రాహుల్‌ను పప్పుఅని, షెహజాదే అని పిలుస్తూ ప్రతిచోటా కూడా రాహుల్‌ను కించపరిచేందుకే బిజెపి ప్రాధాన్యతనిచ్చింది. ఇపుడు ఎన్నికలపరంగాచూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఒక్కటే 100 సీట్లకుపైబడి గెలుస్తోందని తెలుస్తోంది. ఇండియా కూటమిని పటిష్టమైన శక్తిగా నిలపడంలో కూడా వీరిద్దరి పాత్రకూడా ఎంతో ఉంది. యువనాయకత్వంకు తోడు యుపిలో అఖిలేష్ యాదవ్‌సైతంవీరికి కొండంత అండగా నిలవడంతో గాంధీ కోటను తిరిగి సులువుగా కైవసంచేసుకున్నారు. అమేథి, రాయ్ బరేలిల్లో రెండుచోట్లాకూడా కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచారు. భారత్‌జోడో యాత్రతో చేసిన దేశవ్యాప్త పర్యటన రాహుల్‌ను దేశ ప్రజలకు చేరువచేసింది. ఈ యాత్ర ప్రభావం ఇపుడు ఎన్నికల్లో కనిపిస్తోందని కాంగ్రెస్ బేరీజువేస్తోంది. పర్యటించిన ప్రతిచోటా ప్రజలతో మమేకం కావడం, అందరినీ అలింగనం చేసుకుని పలకరింపులతో కొనసాగడం రాహుల్‌ను ప్రజలకు మరింత చేరువచేసింది.

ఇండియా బ్లాక్ తరపున దేశం మొత్తం పర్యటిస్తుంటే రాహుల్ పోటీచేస్తున్న నియోజకవర్గాలు, ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రియాంక గాంధీ కూడా పార్టీ కేడర్‌లో మంచి జోష్ నింపారు. అమేథి రాయ్ బరేలిల్లో అంతా తానై పర్యటించి కాంగ్రెస్ కేడర్‌కు మరింత బలాన్నిచ్చారు. గాంధీ కుటుంబ విధేయుడు కిశోరిలాల్‌శర్మ గెలుపులో ప్రియాంక పాత్ర ఎంతోఉంది. కేంద్ర మంత్రి స్మృతి ఇరానిపై కిశోరిలాల్‌ను గెలిపించి తన ప్రతీకారం తీర్చుకున్నారనే చెప్పాలి. దీనికితోడు ప్రధానిమోడీ తరచూ కాంగ్రెస్‌పార్టీపైనా, కాంగ్రెస్ కుటుంబంపైనా చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వడంలో ప్రియాంక ఆరితేరారు. మహిళల మంగళసూత్రాలను దొంగిలించాలని చూస్తోందని చేసిన విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ల అయిందని, కాంగ్రెస్ 55 ఏళ్లపాలించిందని, ఎప్పుడయినా మీ మంగళసూత్రాన్నిఈ పార్టీ తస్కరించిందా లేక బంగారం దోచుకుందాఅంటూ కౌంటర్ ఇచ్చారు. నా తల్లి తన మంగళసూత్రాన్ని ఈ దేశం కోసమే త్యాగంచేసిందని అన్నారు. ఓవైపు అధికార పార్టీ గాంధీ కుటుంబాన్ని రాయల్ ఫ్యామిలీ అని విమర్శలుచేస్తున్నా అందుకు ధీటుగా బదులిచ్చి ప్రియాంక వాళ్ల నోళ్లమూయించారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా 328 సీట్లలో మాత్రమే పోటీచేసింది. మిగిలిన 215స్థానాలను ఇండియా కూటమి మిత్రులకు వదిలేసింది. ఎన్నికలపరంగా చూస్తే ఇండియా కూటమి గెలుపులో రాహుల్, ప్రియాంకల పాత్రే ఎక్కువగా కనిపిస్తోంది. యూపిలాంటి రాష్ట్రంలో అఖిలేష్ యాదవ్‌కు ఈ జంట కూడా ఎంతో వెన్నుదన్నుగా నిలిచింది.



## కేరళలో ఖాతా తెరిచిన బిజెపి

### సురేష్‌గోపి ఘనవిజయం

**తిరువనంతపురం, జూన్ 4:** కేరళలో బిజెపికి తొలిసారి ఒక లోక్‌సభ స్థానం దక్కింది.త్రిసూర్ లోక్‌సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో దిగిన మలయాళ నటుడు భారీ ఆధిక్యంతో గెలిచారు. సురేష్‌గోపి సంబరాల్లో మునిగి తేలారు. స్థానిక బిజెపి శ్రేణులు, అభిమానులతో కలిసి ఆయన సంబరాలు జరుపుకుంటున్నారు. డప్పుచప్పుళ్లకు అనుగుణంగా డాన్స్ చేస్తూ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు.

## ఒడిశాలో కమలం ప్రవేశం

### మూడొంతుల స్థానాల్లో బిజెపి జయకేతనం

**భువనేశ్వర్, జూన్ 4:** కళింగరాజ్యంలో తిరుగులేని నేతగా కొనసాగిన సీఎం నవీన్‌పట్నాయక్ ఈసారి తనప్రాభవాన్ని కోల్పోతున్నారు. బిజుజనతాదళ్ ఆధ్వర్యంలో మూడు పర్యాయాలు మెజార్టీ సీట్లు సాధించి ముఖ్యమంత్రిగా కొనసాగిన నవీన్ ఈసారి ఓటమి అంచుల్లోకి వెళ్లారు. ఒడిశాలో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బిజెపి కైవసంచేసుకుంటున్నది. మొత్తం 147 స్థానాలున్న అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీ 81 స్థానాల్లో గెలుస్తుండగా బిజుజనతాదళ్ కేవలం 49 స్థానాలకే పరిమితం అయింది. కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లోను ఇతరులు నాలుగు స్థానాల్లోను గెలిచారు.

## నాసిక్‌లో కుప్పకూలిన సుఖోయ్ యుద్ధ విమానం!



**న్యూఢిల్లీ, జూన్ 4:** సుఖోయ్ యుద్ధ విమానం కుప్పకూలింది. మహారాష్ట్ర నాసిక్‌లోని షిరస్ గావ్ గ్రామ సమీపంలోని పొలంలో ఈ ఫైటర్ జెట్ నేలకూలింది. అయితే ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని.. పైలట్, కో-పైలట్ ఇద్దరూ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ విషయాన్ని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. సుఖోయ్ విమానానికి వింగ్ కమాండర్‌గా బోకిల్, సెకెండ్ ఇన్ కమాండర్‌గా బిస్వాస్ ఉన్నారు. నాసిక్‌లోని ఓజర్ నుంచి విమానాన్ని టేకాఫ్ చేశారు. మధ్యాహ్నం 1.20 గంటలకు షిరస్‌గావ్ గ్రామంలోని పొలంలో ఒక్కసారిగా ఈ జెట్ కూలిపోయింది. విమానంలో మంటలు చెలరేగి చుట్టూ పొగలు కమ్ముకున్నాయి. వెంటనే పోలీసులు, అత్యవసర సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పైలట్లను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రస్తుతం ఈ విమానం భారత్ వైమానిక దళం జాబితాలో లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పవర్ ఉన్నా పట్టునిలుపుకోలేని కాంగ్రెస్!





**బెంగళూరు, జూన్ 4:** లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీ గత ఎన్నికల మేజిక్‌ను పునరావృతం చేస్తుందా లేక అసెంబ్లీ ఎన్నికల్లో అందలమెక్కిన కాంగ్రెస్ చాటుతుందా అనే ఆసక్తి నెలకొంది. ఎగ్జాట్ పోల్స్ అంచనాలు ఎగ్జాట్ పోల్స్ ప్రతిబింబిస్తాయా అనే అంశంపైనా రాజకీయ పరిశీలకు నుంచి ప్రజల వరకూ చర్చోపచర్చలు సాగాయి. ఇక ఎన్నికల ఫలితాలను చూస్తే కన్నడ నాట ఇరు జాతీయ పార్టీలూ సంతృప్తికరమైన ఫలితాలు సాధించలేదని చెప్పాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటలో 28 స్థానాలకు గాను బిజెపి 26 స్థానాల్లో విజయం సాధించింది. ఈ సారి అదే మేజిక్ రిపీట్ చేస్తామని కాషాయ పార్టీ బలంగా విశ్వసించింది. ప్రధానిమోడీ సహ బిజెపి అగ్రనేతల సుడిగాలి ప్రచారంతో హోరెత్తించారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ సర్కార్ కూలదోసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని పావులు కదిపింది. కర్ణాటకలో బిజెపిని దీటుగా నిలువరించేందుకు ప్రణాళికలకు పదును పెట్టింది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆ పార్టీ అగ్రనేతల ప్రచారంలోపాటు సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డీకే శివకుమార్ ప్రత్యేక ఫోకస్‌తో ప్రచారం నుంచి అన్నీ ముందుండి నడిపించారు.

ఇంత చేసినా 9స్థానాలే దక్కించుకునే దిశగా కొనసాగుతుండగా గత లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 26 స్థానాలు గెలుచుకున్న బిజెపి మిత్రపక్షం జెడిఎస్‌ఎస్‌తో కలసి 19 స్థానాలు తమ ఖాతాలో వేసుకోనున్నాయి. దక్షిణాదిలో ప్రధానంగా కర్ణాటకలో తన ప్రాభవాన్ని నిలుపుకోవాలని కాషాయ పార్టీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మరోవైపు రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసిన కాంగ్రెస్ సైతం తన పట్టు నిలుపుకునేందుకు చెమటోడ్చినా రెండెంకెల సీట్లు కూడా దక్కలేదు. కర్ణాటకలో రెండు జాతీయ పార్టీలు తమ అంచనాలకు అనుగుణంగా సీట్లు సాధించలేక పోయాయి.

## ఎన్నికల చరిత్రలో భారీ మెజార్టీ



### ఇండోర్ బిజెపి అభ్యర్థికి పదిలక్షలు పైగా ఆధిక్యం

**న్యూఢిల్లీ, జూన్ 4:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌స్థానంలో బిజెపి అభ్యర్థి శంకర్ లాల్వాని సుమారు పదిలక్షలపైచిలుకు మెజార్టీ సాధించారు. ఈనియోజకవర్గంలో ఇండియా కూటమి నోటాకు ప్రచారంచేసిన సంగతి తెలిసిందే. ఇండోర్ సిట్టింగ్ ఎంపిగా ఉన్న లాల్వాని 12,26,761 ఓట్లుసాధించారు. ఆయన సమీపప్రత్యర్థి నోటాను 10,08,077 ఓట్లతో మట్టికరిపించారు. బహుజన్ సమాజ్‌పార్టీ సంజయ్ మూడోస్థానంలో నిలిచి 51,659 ఓట్లు సాధించారు.

దేశ ఎన్నికల చరిత్రలో లాల్వానిమెజార్టీ రికార్డు సృష్టించిందని బిజెపి చెపుతోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా లాల్వాని గెలిచారు. ఇండోర్‌లో 2,18,674 మంది ఓటర్లు నోటా ఆప్షన్ ఎంచుకున్నారు. మధ్యప్రదేశ్ లోక్‌సభ స్థానంలో నోటాకుఅత్యధికంగా ఓట్లు పోల్ అయినట్లు తేలింది. ఇండోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతిబామ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో కాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యారు. ఆ తర్వాత బిజెపిలో కంటిబామ్ చేరిపోయారు. 1989నుంచి ఇండోర్‌స్థానాన్ని బిజెపిగెలుస్తోంది. లాల్వాని, స్పీకర్‌గా 2014 నుంచి 2019 వరకూ పనిచేసిన సుమిత్రా మహాజన్ ఈనియోజకవర్గం నుంచే ఎనిమిది సార్లు గెలిచారు.

1961లో ఇండోర్‌లో జన్మించిన శంకర్ లాల్వాని 2019 ఎన్నికల మార్జిన్ 5.47 లక్షల ఓట్లతో గెలిచారు. ఇండోర్ మున్సిపాలిటీలో 1994 నుంచి 1999 వరకూ కౌన్సిలర్‌గా పనిచేసిన లాల్వాని 1999 నుంచి 2004 వరకూ మున్సిపల్‌ఛైర్మన్‌గా కూడా పనిచేసారు.

## యుపిలో ఇద్దరు కుర్రోళ్లదే హవా!

### ఫలించినరాహుల్, అఖిలేష్‌ల ప్రచారం

లక్నో, జూన్ 4: ఉత్తరప్రదేశ్‌లో ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి ఇండియా కూటమి ఝలక్ ఇచ్చింది. మొత్తం 80స్థానాల్లో 47 స్థానాలకుపైగా ఇండియా కూటమి పార్టీలు పరుగులు తీస్తున్నాయి. సమాజ్‌వాదిపార్టీ కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని 29 స్థానాల్లో ఆధిపత్యం వహించాయి. ఇద్దరుయూపి కుర్రాళ్ల అంటూ ప్రధాని తన ఎన్నికల ప్రచారంలో రాహుల్, అఖిలేష్‌లనను హేళనచేస్తూచేసిన వ్యాఖ్యలు ఓటర్లలో అసహనం పెంచినట్లు తెలుస్తోంది. అఖిలేష్,రాహుల్ ఇద్దరూ కూడాయుపి సొంతరాష్ట్రంగా కొనసాగుతున్నవారే కావడంతో మోడీ తన ప్రచారంలో వీరిద్దరిపైనే ఎక్కువ ఫోకస్‌చేసారు. ఆయన వ్యాఖ్యలకు భిన్నంగా ఇపుడు మొత్తం 41 స్థానాల్లో ఈ రెండుపార్టీలు లీడ్‌లో ఉన్నాయి. ముస్లిమ్ యాదవ్, ఓబిసి ఓట్లను సాధించుకోవడంలో ఇండియా కూటమి విజయం సాధించింది. అగ్నివీర్ స్కీం పట్ల కూడా యువత ఆగ్రహంతో ఉన్నారు. రాజ్‌పుత్ కమ్యూనిటీలో ఎన్డీయే పట్లఉన్న తీవ్ర వ్యతిరేకత ఇండియాకు కలిసొచ్చింది. రాజకీయ పార్టీలు తరచూ ఢిల్లీకివెళ్లాలంటే వయా ఉత్తరప్రదేశ్ వెళ్లాలని చెపుతుంటాయి. ఇపుడు ఇండియా కూటమి వంతువచ్చిందని పేర్కొంటు న్నారు. ఇండియా కూటమి 47 స్థానాల్లోతన పట్టును నిరూపించుకుంటున్నది. ప్రత్యేకించి పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని 29 స్థానాల్లోను కూడా ఇండియా కూటమికి కలిసొచ్చింది. 2019లో ఎన్డీయేకు ఈ ప్రాంతంలో మంచి ఫలితాలు సాధించింది. దీనికితోడు ఎన్డీయేకు ధీటుగా రాహుల్‌గాంధీ, అఖిలేష్ యాదవ్‌లు సమిష్టిగాచేసినప్రచారం యుపిలో ఈసారి ఎన్డీయేకు బ్రేకులు వేసింది.

## మూడు కేసుల్లో నిర్దోషిగా ఇమ్రాన్‌ఖాన్



**ఇస్లామాబాద్, జూన్ 4:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి, పాక్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ (పిటిఐ) వ్యవస్థాపకుడు ఇమ్రాన్‌ఖాన్ (71) మూడు ముఖ్యమైన కేసుల్లో నిర్దోషి అని సోమవారం కోర్టులు తీర్పు ఇచ్చాయి. వీటిలో ఆయనకు పదేళ్ల జైలు శిక్ష విధింపునకు కారణమైన సైఫర్ కేసు కూడా ఉంది. రహస్యంగా ఉంచాల్సిన దౌత్య లేఖలను ఇమ్రాన్ బహిరంగపరిచారని సైఫర్ కేసులో అభియోగం. 2022 ఏప్రిల్‌లో ఉద్వాసనకు గురైనప్పటి నుంచి ఇమ్రాన్‌పై 200 వరకు కేసులు పెట్టారు. నిరుడు ఆగస్టు నుంచి ఆయన జైలులోనే ఉన్నారు. ఇమ్రాన్‌తోపాటు మాజీ విదేశాంగ మంత్రి షా మహమూద్ ఖురేషిని కూడా సైఫర్ కేసు ఉంచి విముక్తులను చేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. 2022లో పిటిఐ పార్టీ కార్యకర్తలు రెండుసార్లు చేపట్టిన లాంగ్‌మార్చ్‌లలో దహనకాండ, విధ్వంసం జరిగాయి. ఆ సందర్భంగా ఇమ్రాన్, ఖురేషి, ఇతర పిటిఐ నాయకులపై దాఖలైన రెండు కేసుల్లో వారి నిర్దోషులని సోమవారం జిల్లా, సెషన్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇమ్రాన్‌పై అక్రమ వివాహం కేసు, ఖురేషిపై మే 9 నాటి అల్లర్ల కేసు కూడా ఉన్నందున వారిని జైలు నుంచి విడుదల చేయలేదు.



మంగళవారం ఉత్తరాఖండ్‌లో ఎన్నికల కౌంటింగ్ జరిగిన దృశ్యం

## ఇండోర్ లోక్‌సభ స్థానంలో

# రెండు సంచలనాలు

### అత్యధిక మెజారిటీ, నోటాకు రికార్డు ఓట్లు!




**భోపాల్, జూన్ 4:** ఈ సార్వత్రిక ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లోక్‌సభ స్థానం సంచనాలకు కేంద్ర బిందువుగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో వైదొలగడంతో అక్కడ రెండు సంచలన రికార్డులు నమోదయ్యాయి. ఆ స్థానం నుంచి పోటీ చేసిన బిజెపి అభ్యర్థి శంకర్ లల్వానీ 10 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదొక రికార్డు కాగా, నోటాకు అత్యధికంగా ఓట్లు వచ్చిన స్థానంగా కూడా ఇండోర్ నిలిచింది. నోటాకు రికార్డు స్థాయిలో 2 లక్షలకుపైగా ఓట్లు పోలయ్యాయి.

ఇండోర్ లోక్‌సభ స్థానానికి మే 13న ఎన్నికలు జరిగాయి. బిజెపి నుంచి సిట్టింగ్ ఎంపిగా శంకర్ లల్వానీ పోటీ చేయగా, కాంగ్రెస్ అభ్యర్థిగా అక్షయ్‌కాంతి బరిలో నిలిచారు. అయితే చివరి నిమిషంలో ఏప్రిల్ 29న అక్షయ్ పోటీ నుంచి వైదొలిగి బిజెపిలో చేరిపోయారు. దీంతో అక్కడ కాంగ్రెస్ పోటీలో లేకుండా పోయింది. అక్షయ్ కొట్టిన దెబ్బకు షాకైన కాంగ్రెస్.. నోటాకు ఓట్లేయమని ప్రచారం చేసింది. దీంతో కాంగ్రెస్ మద్దతుదారులు నోటాకు ఓట్లేశారు. ఫలితంగా శంకర్ లల్వానీకి 12 లక్షల ఓట్లు దక్కగా, నోటాకు 2.1 లక్షల ఓట్లు వచ్చాయి.

రెండో స్థానంలో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నేత సంజయ్‌కు కేవలం 51 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆయన కంటే నోటాకే 1.5 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. గతంలో బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో నోటాకు 51 వేల ఓట్లు వచ్చాయి. ఇప్పటివరకు అదే రికార్డు కాగా, తాజాగా ఇండోర్ ఫలితం ఆ రికార్డును అధిగమించింది.

## స్మృతి ఇరానీపై గెలిచిన కిశోరీలాల్ శర్మకు ప్రియాంక కంగ్రాట్స్!

**లక్నో, జూన్ 4:** ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ లోక్‌సభ స్థానంలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కిశోరిలాల్‌శర్మకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ అభినందనలు తెలియజేశారు. అమేథీలో కిశోరీలాల్ గెలుపు కోసం ప్రియాంకగాంధీ విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్‌కు కంచుకోట అయిన అమేథీలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఓటమి పాలయ్యారు. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఆయనపై పోటీచేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. అటు రాహుల్‌గాంధీ అమేథీలో ఓడినా కేరళలోని వాయనాడ్‌లో గెలిచారు. తమ కంచుకోట అయిన అమేథీని తిరిగి తమ ఖాతాలో వేసుకోవడం కోసం ప్రియాంక తీవ్రంగా శ్రమించారు. దాంతో ఆమెనే అమేథీ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం కోరింది. కానీ అందుకు ఆమె నిరాకరించింది. పార్టీ హైకమాండ్ కిషోర్‌లాల్ శర్మను బరిలోకి దించడంతో ఆయన గెలుపు కోసం ప్రియాంక విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

ఈరోజు ఫలితాల్లో ఆయన ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ప్రియాంకగాంధీ కిషోర్‌లాల్ శర్మకు ఎక్స్‌వేదికగా అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలిపారు. కిషోరిభాయ్, మొదటి నుంచి నాకు మీ గెలుపుపై ఎలాంటి అనుమానాలు లేవు. మీరు నెగ్గుతారని చెబుతూ వచ్చాను. మీకూ, అమేథీలోని నా సోదర సోదరీమణులకు అభినందనలు అని ప్రియాంక తన పోస్టులో పేర్కొన్నారు.

## హసన్‌లో ప్రజ్వల్ రేవన్న ఓటమి

**బెంగళూరు, జూన్4:** సెక్స్ స్కాండల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జెడిఎస్ సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్ రేవన్న తన సొంత నియోజకవర్గం హసన్‌లో ఓటమి పాలయ్యారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయస్ ఎం పాటిల్ 44,000 ఓట్ల తేడాతో ప్రజ్వల్‌పై గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభమైన సమయంలో ప్రజ్వల్ ఆధిక్యంలో కొనసాగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వెనుకంజలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు 44 వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 1.4 లక్షల మెజారిటీతో హసన్ నుంచి ప్రజ్వల్ గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక ఈసారి కర్ణాటకలో బిజెపితో పొత్తుతో జెడి(ఎస్) కర్ణాటకలో పోటీ చేసింది. కాగా, ఇటీవల మహిళలపై లైంగిక దౌర్జన్యం, కిడ్నాప్ వంటి ఆరోపణలతో ప్రజ్వల్ రేవన్న అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ప్రజ్వల్‌కు నిన్న వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ప్రజ్వల్‌ను సిట్ అధికారులు అంబులెన్స్‌లో శివాజినగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోర్టుకు సమర్పించేందుకు అవసరమైన మూడు, నాలుగు రకాల వైద్యపరీక్షలు చేయాలని వైద్యాధికారులను కోరారు. దీంతో మెడికల్ కాలేజీ డీన్, సూపరింటెండెంట్ సమక్షంలోనే వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రజ్వల్‌ను కస్టడీకి తీసుకుని మూడు నాలుగు రోజులు గడిచింది. ఏ ప్రశ్న అడిగినా తానుతప్పు చేయలేదని, ఇదంతా రాజకీయ కుట్ర అని, తనను రాజకీయంగా వేధిస్తున్నారని చెప్పినట్లు తెలుస్తోంది.

## మండిలో కంగనా రనౌత్ విజయం!



**సిమ్లా, జూన్ 4:** బాలీవుడ్ నటి కంగనా రనౌత్ రాజకీయ ఆరంగేట్రంలో జయకేతనం ఎగురువేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి స్థానంలో బిజెపి తరఫున పోటీ చేసిన కంగన తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్య సింగ్‌పై 722,088 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఏడో దశ ఎన్నికల్లో భాగంగా ఈ స్థానానికి జూన్ 1న పోలింగ్ జరిగింది.

ఇక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'మేమ ఈ ఎన్నికల్లో నరేంద్ర మోడీపేరు మీద పోరాడాము. ఆయ విశ్వసనీయత, ఆయన హామీ ప్రజల్లో ఆయనపై ఉన్న విశ్వాసం ఫలితంగానే మేము మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం' అని అన్నారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి అనురాగ్‌ఠాగూర్ విజయం సాధించారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థి చేతిలో ఓడిన ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, జూన్ 4:** జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఓటమి చవిచూశారు. స్వతంత్ర్య అభ్యర్థి అబ్దుల్ రషీద్ షేక్ చేతిలో ఆయన పరాజయం పాలయ్యారు. నార్త్ కశ్మీర్‌లో విక్టరీ కొట్టిన రషీద్‌కు ఒమర్ కంగ్రాట్స్ తెలిపారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఓటమిని అంగీకరిస్తున్నట్లు ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

ఓటర్లు తమ మనోగతాన్ని వెల్లడించారని, అదే కీలకమని ఆయన అన్నారు. అబ్దుల్ రషీద్‌న350858 ఓట్లు పోలయ్యాయి. ఒమర్ అబ్దుల్లాకు 191124 ఓట్లు పడ్డాయి. దీంతో 1,59,734 ఓట్ల తేడాతో ఒమర్ ఓటమి పాలయ్యారు.


57 ఏళ్ల రషీద్ అయిదేళ్లపాటు తీహార్ జైలులో ఉన్నారు. యూఎపిఎ చట్టం కింద గతంలో అతన్ని అరెస్టు చేశారు. స్వతంత్ర్య అభ్యర్థిగా ఈసారి ఆయన పోటీ చేశారు. ఆయన తరఫున ఇద్దరు కుమారులు తీవ్ర ప్రచారం చేశారు. బారాముల్లాలో అయిదో దశలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరిగాయి.

05-6p6exHMNWJQE.qxd:05-6p6exHMNWJQE.qxd 1/1/02 5:45 AM Page 1



# కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు ఘన విజయం

## - 48,343 ఓట్లతో వరుసగా ఎనిమిదో గెలుపు గతంకంటే పెరిగిన మెజారిటీ!



**కుప్పం, జూన్ 4 ప్రభాతవార్త :** కుప్పం అసెంబ్లీ స్థానం (175) నుంచి తెలుగుదేశం పార్టీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరుసగా ఎనిమిదో సారి ఘన విజయం సాధించారు. తన ప్రత్యర్థి వైఎస్సార్సీ తరపున పోటీ చేసిన ఎమ్మెల్సీ భరత్‌పై 48,343ఓట్ల తేడాతో గెలుపొందారు. గత 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు 30722ఓట్ల మెజార్టీ రాగా ఈసారి మెజార్టీ దాదాపు 18వేలు పెరగడం విశేష ం. కుప్పం నియోజకవర్గంకు సంబంధించి మొత్తం పోలైన ఓట్లు 2,02920 ఓట్లను 18 రౌండ్లలో లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, తొలి రౌండ్ నుంచే తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చారు. 18వ రౌండ్ ఫలితాలు ముగిసే సరికి చంద్రబాబునాయుడుకు మొత్తం 1,20926 ఓట్లు రాగా భరత్‌కు 73586 ఓట్లు వచ్చాయి. కాగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 1579 కాగా అందులో చంద్రబాబునాయుడుకు 1003 ఓట్లు వచ్చాయి. భరత్‌కు 337 ఓట్లు మాత్రమే లభించాయి. దీంతో చం ద్రబాబునాయుడు 48343 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. కుప్పం అసె ంబ్లీ సెగ్మెంట్ నుంచి మొత్తం 13మంది అభ్యర్థులు పోటీ చేశారు. వీరిలో 11మందికి డిపాజిట్లు కూడా దక్కలేదు. మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆవులగోపి నిలువగా నాలుగోస్థానంలో నోటా నిలవడం విశేషం. చంద్రబాబు నాయుడు మరలా సిఎం కానుండడంతో కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. కుప్పంలో ఈసారి చంద్రబాబుకు మెజార్టీ పెరగడంతో దేశం శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# అన్నను మించిన తమ్ముడు

## - రాజకీయాల్లో పవర్ చూపిన పవన్



**(ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్)** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రాజకీయాల్లో తన సత్తా చూపించారు. తన అన్న మెగా స్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీతో పోలిస్తే జనసేనను సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళ్లడమే కాకుండా తన పవర్ ఏమిటో చూపించారు. 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించి 2009లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాల్లో పోటీ చేసి 18 స్థానాలకు సాధించగలిగారు. తిరుపతి, పాలకొల్లు నుంచి ఆయన పోటీ చేసి తిరుపతి స్థానాన్ని మాత్రమే దక్కించుకోగలిగారు. అయితే పార్టీ స్థాపించిన కేవలం మూడేళ్లలో అంటే 2011కు పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అయితే అందుకు భిన్నంగా పవన్ కల్యాణ్ వ్యవహరించారు. 2014లో జనసేనను స్థాపించారు. అప్పటి ఎన్నికల్లో పాల్గొనకుండా తెలుగుదేశం పార్టీకి, బిజెపికి మద్దతు పలికారు. అనంతరం 2019 ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అయితే అనూహ్యరీతిలో పార్టీ పరాజయం పొందింది. గాజువాక, భీమవరంలలో పోటీ చేసి రెండు స్థానాల్లో పరాజయం పొందారు. ఈ ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి రాపోలు వర ప్రసాదరావు మాత్రమే విజయం సాధించారు. ఆయన కూడా వైఎస్ఆర్ పార్టీకి మద్దతుగా మారారు. అయినా పవన్ కల్యాణ్ మొక్కవోని ఆత్మస్థయిర్యంతో ప్రజల మధ్యనే ఉంటూ వివిధ ఉద్యమాలు నిర్వహించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై నిప్పులు చెరుగుతూ ప్రసంగాలు చేశారు. క్రమంగా ప్రజల్లో ఒక విశ్వాసాన్ని కల్పించారు. 2024 ఎన్నికల వచ్చే సరికి సత్తా ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. తెలుగుదేశం, బిజెపి పొత్తుల్లో భాగంగా కేవలం 21 స్థానాల్లో మాత్రమే పోటీ చేయాల్సి వచ్చింది. అయితే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించారు. ఆనాడు తన అన్న చిరంజీవి 294 స్థానాలకు పోటీ చేసి 18 స్థానాలు గెలిస్తే ప్రస్తుతం పవన్ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయభేరి మోగించారు. మరోపక్క కేంద్రంలో బిజెపీ అగ్ర నేత లతో సన్నిహితంగా మెలుగుతూ తెలుగుదేశం పార్టీతో పొత్తుకు ఆయన తన వంతు సహకారాన్ని అందించారు. ముందుగా బిజెపీ అగ్రనేతలు మోడీ, అమిత్‌షాలు అంతగా ఆసక్తికనబరచక పోయినా వైఎస్ఆర్ పార్టీ వ్యతిరేక ఓట్లు చీలకూడదన్న పక్కా ప్రణాళికతో కూటమికి ఒప్పించగలిగారు. ఇటు చంద్రబాబునాయుడిని, అటు మోడీ, అమిత్‌షాలను సమన్వయం చేసి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో సునామీ సృష్టించి వైఎస్ఆర్ పార్టీ మట్టికరిపించారు. రాజకీయ ఆరంగేట్రం చేసి పది సంవత్సరాల పాటు ఓపిగ్గా పోరాటం సాగించి తన సత్తాను పవర్ స్టార్ చూపించగలిగారు.

## సుబ్రమణ్య స్వామికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి..జూన్ 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాల యానికి అను బంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆకట్టుకునే రీతిలో అర్చకులు తీర్చి దిద్దుతున్నారు.

# 39 యేళ్ల తర్వాత మంగళగిరిలో టిడిపి గెలుపు పిలుపు

## - నారా లోకేష్ నాయకత్వంలో పసుపు జెండా రెపరెపలు



**అమరావతి, జూన్4,ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి నియోజకవర్గంలో టిడిపి గెలుపు పిలుపు వినబడి, పసుపు జెండా విజయగర్వంతో ఎగిరింది.. 39 ఏళ్ల తర్వాత మళ్లీ మంగళగిరి నియోజకవర్గంపై టిడిపి జెండా రెపరెపలాడింది. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన నారా లోకేష్ భారీ మెజారిటీతో గెలిచారు. టిడిపి ఆవిర్భావం నుంచి 1983, 1985 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు గెలిచారు. అప్పటి నుంచి మంగళగిరి నియోజకవర్గం పొత్తులతో కొన్నాళ్లు, పట్టు చిక్కక కొన్నాళ్లు అందని నియోజకవర్గమైంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుగా ప్రకటించినట్టుగానే మంగళగిరి నియోజకవర్గాన్ని కైవసం చేసుకుని మాట నిలబెట్టుకున్నారు. 39 ఏళ్లుగా టిడిపి గెలుపు పిలుపు వినపడని మంగళగిరి నియోజకవర్గాన్ని అత్యధిక మెజారిటీతో గెలిచి సంచలనం సృష్టించారు నారా లోకేష్. టిడిపి ఆవిర్భావం తర్వాత 1985లో టిడిపి మంగళగిరిలో గెలిచింది. ఆ తర్వాత 1989లో కాంగ్రెస్ అభ్యర్థి గోలి వీరాంజనేయులు, 1994లో సిపిఎం నుంచి ఎన్.రామ్మోహనరావు, 1999, 2004లో కాంగ్రెస్ నుంచి మురుగుడు హనుమంతరావు, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి కాండ్రుకమల, 2014, 2019లో వైఎస్సార్సీ పార్టీ నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డి విజయం సాధించారు. మంగళగిరి నియోజకవర్గం టిడిపికి ఒకింత అందని ద్రాక్షలా మారింది. మంగళగిరి నియోజకవర్గంపై టిడిపి జెండా ఎగురవేయటమే తన లక్ష్యం అంటూ ప్రతినబూని మరీ అహర్నిశలు కష్టపడి ప్రజల మనసు గెలుచుకుని నియోజకవర్గంలో విజేతగా నిలిచి నారా లోకేష్ సరికొత్త రికార్డు సృష్టించారు.



మంగళవారం ఉదయం బెజవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న నందమూరి రామకృష్ణ

## రాష్ట్రానికి అంతా మంచే జరగాలని దుర్గమ్మను కోరుకున్నా: నందమూరి రామకృష్ణ

**అమరావతి, జూన్4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి, ప్రజలకు ఇకపై అంతా మంచి జరిగేలా ఆశీర్వదించాలని దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఆకాంక్షించ,ఆరు.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను ఆయన దర్శించుకున్నారు. ఎన్నికల ఫలితాలు కూటమికి సానుకలంగా రాబోతున్నాయని, ఇకపై ప్రజలకు మంచి జరగనుందని అన్నారు. ఐదేళ్లుగా అనుభవిస్తున్న నరకానికి ఈ రోజుతో ముగింపు కలగబోతోందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు రాష్ట్రంపై, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ప్రజలకు అవస్థలు, తిప్పలు, పన్నుల మోతలు తప్ప మరేమీ లేవన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని మెరుగైన మార్గంలో నడిపించేలా ఎన్డీఏ కూటమికి అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వేదపండితులు ఆశర్వచనాలు స్వీకరించారు. కార్యక్రమంలో వీరమాచనేని శివప్రసాద్, వల్లూరు కిరణ్, సాయిజ్యోతి, పేరేపి ఈశ్వర్, పఠాన్ హయ్యత్‌ఖాన్, కాలేషపా వలి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు బటన్ నొక్కని జనం

## పశ్చిమలో 15కు 15 కూటమి గెలుపు 50 నుంచి 75 వేల మెజారిటీతో కూటమి కేక

**ప్రభాతవార్త: నరసాపురం:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో అంచనాలకు అందని అనూహ్యమైన విజయాలతో కూటమి అభ్యర్థులు కెవ్వు కేక అనిపించారు. మొత్తం 15 నియోజకవర్గాలకు 12 లేదా 13 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు గెలుస్తారనే కొందరు 9-6 ఉంటాయని మరికొందరు అంచనాలు వేసారు పందాలు కూడా అలాగే జరిగాయి జిల్లాలో నరసాపురం వంటి స్థానాలలో 4,5 చోట్ల కూటమి గెలుపును పోలింగ్ రోజునే జ్యోష్యం చెప్పారు. 15-25వేల మెజారిటీలపై పందాలు జరిగాయి తీరా ఈవియంలు తెరిచేసరికి ఫ్యాన్ గాలికి ఎగిరిపోగా కూటమి ఓట్లు కుప్పలు తెప్పలుగా కనిపించాయి. ఉపముఖ్య మంత్రి మంత్రి సైతం 60నుండి 72 వేల ఓట్ల తేడాతో ఓడిపోవడం పశ్చిమలో సంచలనం కల్గించింది రాష్ట్ర ప్రభుత్వం చీఫ్‌విఫ్ ముదునూరి ప్రసాద రాజు నరసాపురం నియోజకవర్గంలో వచ్చిన ఓట్లు ప్రత్యర్థి బొమ్మిడి నాయకర్ మెజారిటీ 50,691 కన్నా పదివేలు తక్కువ కావడం విశేషం ప్రసాదరాజుకు 43,945 ఓట్లు రాగా నాయకర్‌కు 93వేలకు పైగా ఓట్లు లభించాయి. మంత్రి కారుమూరు నాగేశ్వరరావు తణుకులో సైతం తెలుగుదేశం అభ్యర్థి ఆరిమిల్లి రాధా కృష్ణకు దాదాపు 72వేల మెజారిటీ లభించింది. తాడేపల్లిగుడెంలో మంత్రి కొట్టు సత్యనారా యణపై జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్‌కు 61,510ఓట్లు మెజారిటీ లభించింది. పాలకొల్లు నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి గుడాల గోపిపై నిమ్మల రామానాయుడు 68వేల ఓట్లు సాధించారు ఆయన ఈ నియోజకవర్గం నుండి మూడవసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టారు. టఫ్ అనుకున్నచోట కూడా దేశం జనసేన అభ్యర్థులు 10-25వేలు మెజారిటీ పొందడం విశేషం, ఆచంట నియోజకవర్గంలో మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజుపై 25,700ఓట్లు మెజారిటీతో పితాని సత్యనారాయణ విజేతగా నిలుచారు. తెలుగుదేశం జనసేన పార్టీలకు జనం పెద్దఎత్తున మద్దతు ఇవ్వడంతో ఇప్పుడు 15మందిలో మంత్రి పదవులు ఎంతమందికి వస్తాయి అవి ఎవరిని వరిస్తాయి అని చర్చలు మొదలయ్యాయి. ఏలూరు జిల్లాలో పోలవరం, నూజివీడు స్థానాలు తొలి రౌండ్స్‌లో టఫ్‌గా కనబడినా చివరకు అవి కూడా కూటమికే విజయహారాన్నీ అందించాయి. చింతలపూడిలో వైసిపి టికెట్ రాలేదని కాంగ్రెస్ నుండి పోటి చేసిని ఎలిజా 5వేలలోపు ఓట్లుతో సరిపెట్టు కోవల్సి వచ్చింది. ఈ నియోజకవర్గంలో సొంగా రోషన్‌కుమార్ విజేతగా నిలిచారు ఆది నుండి సంచలనాల హీరో రఘురామకృష్ణంరాజు చివరి క్షణంలో బి-ఫారం పొంది ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. తెలుగుదేశం పార్టీ ఉండి నియోజకవర్గంలో అభ్యర్థిని ప్రకటించిన తరువాత త్రిబుల్‌ఆర్ సైకిల్ ఎక్కి 56,500ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగురవేసి చరిత్ర సృష్టించారు ముక్కోనపు పోటీలో సైతం సైకిల్ ఇక్కడ దూసుకుపోయింది అలాగే దెందులూరు నియోజకవర్గంలో అబ్బాయి చౌదరి గెలుస్తారని ధీమాగా చెప్పిన ఇక్కడ టిడిపి అభ్యర్థి పోలీస్ వెర్సెస్ చింతమనేనిగా పేరుపొందిన చింతమనేని ప్రభాకర్‌కు 27వేల ఓట్లు మెజారిటీ రావడం గమనార్హం.



ఉండి ఎమ్మెల్యేగా రఘురామకృష్ణంరాజు


# ఉమ్మడి విజయనగరం జిల్లాలో 9 సీట్లు కూటమి కైవసం ఉమ్మడి శ్రీకాకుళంలోని 10 సీట్లు కూడా కూటమికే!

**విజయనగరం, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు...కూడిన కూటమి అభ్యర్థులను అందలమెక్కిస్తూ అధికార వైసీపీ అభ్యర్థులను అంధకారంలోకి నెట్టేశారు...ఉమ్మడి విజయనగరం జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాలను కూడా కూటమి అభ్యర్థులు గెలుచుకున్నారు. అధికార వైసీపీకి ఈ రెండు జిల్లాల్లో కనీసం ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ స్థానం కూడా దక్కలేదు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అదితి గజపతి రాజు తన సమీప అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామిపై విజయం సాధించారు. అలాగే, నెల్లిమర్ల నుంచి జనసేన అభ్యర్థిని లోకం మాధవి వైసీపీ అభ్యర్థి బడ్డుకొండ అప్పల నాయుడుపై గెలుపొందారు. ఎస్.కోట నుంచి కోళ్ళ లలిత కుమారి తన సమీప వైసీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాస్‌పై, బొబ్బిలి నుంచి బేబీ నాయన వైసీపీ అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పల నాయుడుపై, పార్వతీపురం నుంచి బోనెల విజయ చంద్ర తన సమీప వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావుపై, సాలూరులో గుమ్మిడి సంధ్యారాణి డిప్యూటీ సీఎం, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్న దొరపై, కురుపాం నుంచి పాముల పుష్పశ్రీ వాణిపై కూటమి అభ్యర్థిని తోయక జగదీశ్వరి, చీపురుపల్లిలో కిమిడి కళా వెంకట్రావు మంత్రి బొత్స సత్యనారాయణపై, గజపతినగరం నుంచి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తన సమీప వైసీపీ అభ్యర్థి బొత్స అప్పల నరసయ్యపై గెలుపొందారు. అలాగే, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు వైసీపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌పై విజయకేతనం ఎగురవేశారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కూడా ప్రజలు అనూహ్యమైన తీర్పునిచ్చారు. ఈ జిల్లాలో కూడా కూటమి అభ్యర్థులు అనూహ్యమైన విజయం సాధించారు. అధికార వైసీపీకి కనీసం ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ నియోజకవర్గం కూడా దక్కలేదు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గొండు శంకర్ తన సమీప వైసీపీ అభ్యర్థి, మంత్రి ధర్మాన ప్రసాదరావుపై విజయం సాధించారు. ఇచ్ఛాపురం నుంచి బెందాళం అశోక్ వైసీపీ అభ్యర్థి పిరియా విజయపై గెలుపొందారు. టెక్కలిలో కూటమి అభ్యర్థి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన సమీప వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌పై, పలాసలో కూటమి అభ్యర్థిని గౌతు శిరీష వైసీపీ అభ్యర్థి, మంత్రి సీదిరి అప్పల రాజుపై గెలుపొందారు. అలాగే, నరసన్నపేట నుంచి బగ్గు రమణమూర్తి వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌పై, పాతపట్నంలో కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు వైసీపీ అభ్యర్థిని రెడ్డి శాంతిపై, ఆమదాలవలస నియోజకవర్గం నుంచి కూన రవికుమార్ తన సమీప వైసీపీ అభ్యర్థి, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌పై విజయం సాధించారు. రాజాం నియోజకవర్గం నుంచి కోండ్రు మురళి వైసీపీ అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌పై, పాలకొండలో జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ తన సమీప వైసీపీ అభ్యర్థిని విశ్వాసరాయి కళావతిపై, ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి నడికుదిటి ఈశ్వరరావు వైసీపీ అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్‌పై విజయం సాధించారు. అలాగే, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన సమీప వైసీపీ అభ్యర్థి పేరాడ తిలక్‌పై భారీ మెజార్టీతో గెలుపొందారు. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మంత్రులు ఓటమి పాలయ్యారు. కనీసం ఒక్కరంటే ఒక్క మంత్రి కూడా గెలుపొందలేదు. విజయనగరం జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్నదొర, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పల రాజు పరాజయం పాలయ్యారు. అలాగే, విజయనగరం జిల్లాకు చెందిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, శ్రీకాకుళం జిల్లాకు చెందిన స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు కూడా పరాభవం తప్పలేదు...!.

# చిత్తూరు జిల్లాలో టిడిపి జైత్రయాత్ర

## - 'దేశం' ఎంపిగా దగ్గుమళ్ల 1.89 లక్షల ఓట్ల మెజార్టీతో విజయం
## - ఒక ఎంపి, ఆరు ఎమ్మెల్యే స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన తెలుగుదేశం

**చిత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సొంత జిల్లా చిత్తూరులో తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికలు-2024 ఫలితాల్లో క్లీన్ స్వీప్ చేసింది. చిత్తూరు జిల్లాలో ఒక ఎంపీ స్థానం, ఏడు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగగా ఇందులో ఒక్క పుంగనూరు అసెంబ్లీ స్థానం మినహా మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో ఇదే తరహా విజయం సాధించి వైకాపా చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో ఖంగు తినిపించగా ప్రస్తుతం సొంత జిల్లా చిత్తూరులో తనకు తిరుగు లేదని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిరూపించుకున్నారు. చిత్తూరు ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం కాగా ప్రతి రౌండులోను తెలుగుదేశం అభ్యర్థులు ప్రత్యర్థి వైకాపా అభ్యర్థులపై మెజార్టీలు సాధిస్తూ వచ్చారు. ప్రతి రౌండులోను తెలుగుదేశం అభ్యర్థులకు మెజార్టీ రావడంతో ఆ పార్టీ అభ్యర్థులు భారీ ఓట్లతో విజయం సాధించారు. చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థిగా దగ్గుమళ్ళ ప్రసాదరావు వైకాపా సిట్టింగ్ ఎంపీ రెడ్డప్పపై 1,89,194 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఎంపీ స్థానంకు జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండులోను తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావుకు 10 వేలకు పైగా ఓట్ల మెజార్టీ రావడం ప్రారంభమైంది. తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావుకు 6.74,338 ఓట్లు రాగా వైకాపా సిట్టింగ్ ఎంపీ రెడ్డప్పకు 4,85,155 ఓట్లు వచ్చాయి. అలాగే కుప్పం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి ఎమ్మెల్సీ భరత్‌పై 48 వేల ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు 1,20,996 ఓట్లు లభిస్తే వైకాపా అభ్యర్థి ఎమ్మెల్సీ భరత్‌కు 73,586 ఓట్లు దక్కాయి. పలమనేరు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి అమరనాధరెడ్డి వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటేగౌడపై 20,122 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో దేశం అభ్యర్థి, మాజీ మంత్రి అమరనాధరెడ్డికి 1,23,232 ఓట్లు లభించగా వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటేగౌడకు 1,03,110 ఓట్లు లభించాయి. నగరి నుండి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్‌కె రోజా తెలుగుదేశం అభ్యర్థి గాలి భానుప్రకాష్ చేతిలో 57 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక్కడి నుండి పోటీ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన గాలి భానుప్రకాష్‌కు 1,59,725 ఓట్లు లభించగా, వైకాపా అభ్యర్థి ఆర్‌కె రోజాకు 1,02,493 ఓట్లు వచ్చాయి. పూతలపట్టు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మురళీమోహన్ వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌పై 18 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్‌కు 1,07,572 ఓట్లు రాగా వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌కు 85 వేల ఓట్లు మాత్రమే లభించాయి.



## మళ్లీ డాక్టర్ గురుమూర్తికే పట్టం


### - తిరుపతి ఎంపిగా రెండవసారి గెలుపు

**తిరుపతి, జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైసిపికి వ్యతిరేక పవనాలు వీచినా తిరుపతి ఎంపిగా డాక్టర్ మద్దిల గురుమూర్తి రెండవసారి గెలుపొందారు. ప్రజలకు ఈయనపై ఉన్న విశ్వాసం, ఎన్‌డిఎ కూటమిలో వైసిపి నుండి బిజెపిలో వరప్రసాద్‌కు కలసి రాని పార్టీ మార్పు గురుమూర్తికి గెలుపుకు అవకాశంగా కలిసొచ్చింది. 2019లో జరిగిన ఎన్నికల్లో అప్పట్లో తిరుపతి ఎంపిగా బల్లి దుర్గాప్రసాద రావు గెలిచి కొంతకాలానికి గుండెపోటుతో మృతి చెందాడు. ఆ స్థానంలో 2021లో జరిగిన ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ అప్పట్లో తనకు విశ్వాసపాత్రుడైన ఫిజియోథెరపీ డాక్టర్ మద్దిల గురుమూర్తికి టిక్కెట్ ఇచ్చి పోటీ చేయించారు. అప్పట్లో ఆయన గెలిచారు. పట్టుమని మూడేళ్ళు కూడా ఎంపి పదవిలో పూర్తిచేసు కోలేదు. ఉన్న తక్కువ కాలంలోనే ఆయన పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు చేరువగా ఉంటూ వారి సమస్యలు పట్టించుకుని కొంతవరకు స్పందించారు. ఆయనకు ఇదే కలసిరావడం అదృష్టం. 2024 మేనెలలో జరిగిన ఎన్నికల్లో మళ్ళీ తిరుపతి ఎంపిగా వైసిపి నుండి డాక్టర్ గురుమూర్తి పోటీచేశారు. ఎన్నికల్లో వైసిపి ఎంపి అభ్యర్థి గురుమూర్తికి 6,32,228ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి 6,17659ఓట్లు లభించాయి.

# శ్రీకాళహస్తిలో టిడిపి అభ్యర్థి విజయం

## ప్రత్యర్థిపై 41,979 ఓట్ల మెజారిటితో గెలుపు

**శ్రీకాళహస్తి,జూన్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యుడుగా తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి విజయం సాధించారు. హోరాహోరిగా జరిగిన ఎన్నికల్లో సుమారు రెండు నెలల పాటు రాజకీయ పార్టీల నాయకులు ప్రచారాలు నిర్వహించారు. ఎన్నికల్లో అన్ని హంగులు ప్రదర్శించారు. అయితే తెలుగుదేశం అభ్యర్థి సుధీర్‌రెడ్డి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. తెలుగుదేశం అభ్యర్థి సుధీర్‌రెడ్డి ప్రత్యర్థి బియ్యపు మదుసూధనరెడ్డిపై 41,979 ఓట్లు మెజారిటితో గెలుపొందినట్లు ప్రకటించారు. తెలుగుదేశం అభ్యర్థికి 1,19,554 ఓట్లు రాగా వైకాపా అభ్యర్థికి 77575 ఓట్లు వచ్చినట్లు ప్రకటించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, అర్బన్, తొట్టంబేడు మండలాలున్నాయి. ఓటర్ల వివరాలను గమనిస్తే శ్రీకాళహస్తి అర్బన్‌లో 63,322 రూరల్‌లో 44,377, రేణిగుంటలో 61,350, ఏర్పేడులో 43,837, తొట్టంబేడులో 33,016 మంది ఓటర్లున్నారు. ఇక నియో జకవర్గంలో మొత్తం ఓటర్లు గత నెల 18న అధికారులు అందించిన సమాచారం మేరకు 2,45,902 మంది కాగా ఇందులో పురుషులు 1,18,787 మంది మహిళలు1,27,101, ఇతరులు 14 మంది ఉన్నారు. వీరు ఓటు హక్కు వినియోగించు కొనుటకు 293 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసారు. 2019 ఎన్నికల్లో అధికార వైకాపా అభ్యర్థికి 1,09,541 ఓట్లు సాధించగా 55.89శాతంగా ఉంది. తెలుగుదేశం అభ్యర్థి సుధీర్‌రెడ్డికి71,400 ఓట్లు అనగా 38.43శాతం ఓట్లు సాధించారు.



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

## 91,413 ఓట్ల మెజారిటీతో చరిత్ర తిరగరాసిన లోకేష్

### - మంగళగిరిలో సరికొత్త ట్రెండ్

**అమరావతి, జూన్4, ప్రభాతవార్త ప్రతినిధి:** 72 ఏళ్ల ఎన్నికల చరిత్రలో తిరుగులేని మెజారిటీ సాధించి నారా లోకేష్ రికార్డు నెలకొల్పారు. 1952లో మంగళగిరి నియోజకవర్గానికి జరిగిన తొలి ఎన్నిక నుంచి ఇప్పటివరకూ అంటే 2024 వరకూ పోటీ చేసిన అభ్యర్థుల్లో అత్యధిక మెజారిటీ 91,413 ఓట్ల రికార్డు నారా లోకేష్ సాధించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం అమలు అయ్యాక, అప్పటి మదరాసు రాష్ట్రంలో భాగమైన మంగళగిరి నియోజకవర్గంలో1952లో తొలిసారి ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన డి.లక్ష్మయ్య 17265 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇదే ఇప్పటివరకూ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ, 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసిన నారా లోకేష్ మొత్తం 1,67,710 ఓట్లు సాధించి తన ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి మురుగుడు లావణ్యపై 91,413 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. 72 ఏళ్ల రికార్డును అధిగమించిన నారా లోకేష్ సరికొత్త ట్రెండ్ సృష్టించారు.

## ఏపీలో అత్యధిక మెజారిటీ ఈయనకే..



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త : విశాఖ జిల్లా గాజువాకలో టీడీపీ సంచలన విజయం నమోదు చేసింది. ఇక్కడి నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పల్లా శ్రీనివాసరావు మంత్రి గుడివాడ అమర్నాథ్‌పై 95,235 ఓట్ల మెజారిటీతో గెలిచారు. రాష్ట్రంలోనే ఇది మొదటి మెజారిటీ కావడం విశేషం.

## రెండో అత్యధిక మెజార్టీ గంటాదే



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త విశాఖ జిల్లా భీమిలిలో టీడీపీ రెండో సంచలన విజయం నమోదు చేసింది. టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తన సమీప ప్రత్యర్థి అవంతి శ్రీనివాసరావుపై 92,401 ఓట్ల మెజారిటీ సాధించారు. రాష్ట్రంలోనే ఇది రెండో అత్యధిక మెజారిటీ.

# కూటమి ప్రభంజనం

- ఉమ్మడి విశాఖ జిల్లాలో 13 చోట్ల విజయం
- పనిచేయని వైసిపి ప్రభుత్వ పథకాలు
- ఆనందోత్సవాల్లో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు
- ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్న అభిమానులు
- పలుచోట్ల బాణసంచా కాల్చివేత

11లో

నర్సీపట్నం(టిడిపి)



మెజార్టీ : 24,676

మాడుగుల(టిడిపి)



మెజార్టీ : 28,026

పాయకరావుపేట(టిడిపి)



మెజార్టీ : 43,727

భీమిలి (టిడిపి)



మెజార్టీ : 92,401

తూర్పు (టిడిపి)



మెజార్టీ : 70,877

గాజువాక (టిడిపి)



మెజార్టీ : 95,235

దక్షిణం (జనసేన)



మెజార్టీ : 64,594

అనకాపల్లి (జనసేన)



మెజార్టీ : 65,764

పశ్చిమం (టిడిపి)



మెజార్టీ : 35,184

ఎలమంచిలి(జనసేన)



మెజార్టీ : 48,956

ఉత్తరం (బిజెపి)



మెజార్టీ : 47,534

చోడవరం(టిడిపి)



మెజార్టీ : 42,189

పెందుర్తి (జనసేన)



మెజార్టీ : 81,870

పాడేరు (వైసిపి)



మెజార్టీ : 19,338

అరకులోయ(వైసిపి)



మెజార్టీ : 31,877

## గెలుపొందిన లోక్‌సభ పార్లమెంట్ సభ్యులు వీరే..

విశాఖపట్నం (టిడిపి)



మెజార్టీ : 5,04,247

అనకాపల్లి (బిజెపి)



మెజార్టీ : 2,96,530

అరకులోయ (వైసిపి)



## జగన్‌పై వ్యతిరేకతకు ఇదే నిదర్శనం..

- ఏకపక్ష ఫలితాలను సమీక్షించిన గంటా, సీఎం రమేష్



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

కూటమికి ఏకపక్షంగా వచ్చిన ఎన్నికల ఫలితాల గురించి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ మంగళవారం సమీక్షించారు జగన్‌పై ఉన్న కసి వ్యతిరేకతలు ఫలితాల్లో స్పష్టంగా కనిపించియని అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి, జనసేన బీజేపీ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భీమిలి నియోజకవర్గం నుంచి అనేక మంది నేతలు కార్యకర్తలు గంటాను కలిసి అభినందించారు. గంటాను కలిసి అభినందించిన వారిలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ పివి మాధవ్ ఏపీటీఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి ,తదితరులు ఉన్నారు.



సంపత్ వినాయక ఆలయం, పెద్దగదిలి సాయిబాబా ఆలయంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో తనకు గెలుపును అందించిన దేవునికి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

## రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ రానంత ఓటింగ్ శాతం

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



8లో

## అనకాపల్లి జిల్లాలో కూటమి సునామీ

-ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయిన వైసీపీ -స్వయంకృతాపరాధంతో ఘోర ఓటమి



8లో

## అరకు ఎంపీ ఫలితంపై సందిగ్ధత



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

అరకు ఎంపీ అభ్యర్థి ఫలితం సందిగ్ధంలో పడింది.ఏడు వేల ఐదువందల తొమ్మిది ఓట్లు గల్లంతైనట్టు రిటర్నింగ్ అధికారికి బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ఫిర్యాదిచ్చారు. ఓట్ల లెక్కింపుపై క్లారిటీ ఇవ్వాలంటూ ఆమె ఆర్వోను ఆశ్రయించారు. ఫలితాల్లో 11 లక్షల 45 వేల 426 ఓట్లు పోలైనట్టు ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది. కౌంటింగ్ సమీపించేసరికి 11,37,917 ఓట్లను మాత్రమే లెక్కించారంటూ గీత అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై తక్షణమే ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రీకౌంటింగ్‌కు ఆదేశించాలని డిమాండ్ చేశారు.ఆమె ఎన్నికలు కమిషన్‌కు మంగళవారం ఫిర్యాదిచ్చారు.



విశాఖపట్నం దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గ స్థానం నుంచి గెలుపొందిన జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ధృవీకరణ పత్రం అందజేస్తున్న పరిశీలకులు అమిత్ శర్మ ,ఆర్వో సీతారామమ్మూర్తి

- విశాఖపట్నం, ప్రభాతవార్త

## సీఎం రమేష్ గెలుపుతో మిన్నంటిన సంబరాలు



8లో

## రాష్ట్ర అభివృద్ధి కోసమే ఈ ప్రజాతీర్పు

- దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం,జూన్4, ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధి కోసమే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని దక్షిణ నియోజవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన ఏయూ ఆవరణలో గల మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికే ఓటరు ఓట్లు వేశారని తెలిపారు. నేను ఇదేవిధంగా ఉంటానని ఉండటం ,నాకు నచ్చిందే చేస్తానని చెప్పితే ఓటర్లు కూడా అదేవిధంగా ఉంటారని తెలిపారు. ఎవరు ఎన్నిపెళ్ళిలు చేసుకు న్నారు, ఇసుక మాఫియా, మట్టిమాఫియా ,ఎక్కడెక్కడ భూములు దోచుకో వాలనే దానిపైనే దృష్టి పెడితే ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని ఆయన తెలిపారు. విశాఖ ప్రజలు కోరుకుంటున్నది ఎయిర్‌పోర్టు, ఐటీకంపెనీలు, రోడ్లు, కాలువలు, నాణ్యతమైన విద్యుత్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు అని చెప్పారు. ఇంట్లో పడుకొని బటన్ నొక్కితే అయిపోదని రెండు, మూడు నెలల్లో వైసీపీ ఖాళీ ఆయిపోతుందని ఆయన జ్యోష్యం చెప్పారు. తొరలోనే అద్భుతమైన మిరాకిల్ జరుగుతుందని రాష్ట్రాన్ని పవన్‌కళ్యాణ్, మిగతా 8 లో

## రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ రానంత ఓటింగ్ శాతం

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

ఎంవిపి కాలనీలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ రానంత ఓటింగ్ శాతం, సీట్ల సంఖ్యతో కూటమి ప్రభంజనం సృష్టించింది. వైసీపీ 10సీట్లకు పరిమితమవడానికి కర్త ఖర్మ క్రియ అంతా జగన్మోహన్‌రెడ్డే అని అన్నారు. ప్రతిపక్ష హోదా సైతం కోల్పోయి ఘోర ఓటమి చవి చూసిన జగన్ రాజకీయాలకు స్వస్తి చెబుతారా ఓడిపోయిన మంత్రులు ఎమ్మెల్యే లకు ఓదార్పు యాత్ర చేస్తారా!? మంత్రి పదవులనేవి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం ప్రకారం ఉంటాయి టీడీపీ సైకిల్ కి పవర్ ఇంజన్ పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్ పోటీ చేసిన 21అసెంబ్లీ 2, ఎంపీ స్ధానాల్లో 100శాతం స్ట్రైకింగ్ రేట్ సాధించడమనేది చరిత్ర సీఎం తన స్థాయిని మరిచిపోయి పవన్‌కళ్యాణ్ ను వ్యక్తిగతంగ టార్గెట్ చేసి చవకబారు విమర్శలు చేసి దానికి ఫలితం అనుభవించారు. 2019లో కొన్ని జిల్లాల్లో టిడిపికి ఒక్క సీటు రాలేదని విమర్శించిన వైసీపీకి ఈ ఎన్నికల్లో చక్ర వడ్డీతో సహా రిటర్న్ గెఫ్ట్ ఇచ్చాం అని అన్నారు. వైసీపీ భూ ఆరోపణలు స్కాంలంలపై న్యాయ విచారణ చెయ్యాలా కమిషన్ వెయ్యాలా అనేది ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నిర్ణయిస్తారు. పాలనను గాడిలో పెట్టే సామర్ధ్యమున్న చంద్రబాబు నాయకత్వంలో సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అందిస్తాం మేనిఫెస్టోలోని అంశాలన్నీ అమలు చేసి ప్రజల అంచనాలను అందుకుంటాం జాతీయ సర్వే సంస్థలు కూటమికి మెజారిటీ సీట్లు వస్తాయని చెప్పగా కొన్ని సర్వే సంస్ధలతో వాస్తవ సుదూరమైన లెక్కలు చెప్పించి వైసీపీ మైండ్ గేమ్ ఆడి బొక్క బోర్లా పడింది. ఇంటి దగ్గర్నుంచి ఎయిర్ పోర్టుకు వెళ్లడానికి కూడా జగన్ రోడ్డు కాకుండా హెలికాప్టర్ వాడే వారు గాలిలో ప్రయాణం చేసినా రోడ్డు మీద షాపులన్నీ మూయించి ఈ అయిదేళ్లు ప్రజలకు నరకం చూపించారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాము, భీమిలి టీడీపీ ఇంచార్జి కోరాడ రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో కూటమి సునామీ

అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో కూటమి దాటికి వైసీపీ పూర్తిగా తుడుచుపెట్టుకుపోయింది. కౌంటింగ్ సెంటర్ లో కూర్చున్న వైసీపీ ఏజెంట్లు అవమానంతో తలలు దించుకున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల లెక్కింపు లో ఏ రౌండ్ లో కూడా వైసీపీ అభ్యర్థులు అధిక్యం చూపలేకపోయారు. నాలుగు రౌండ్లు పూర్తి అయ్యేసరికి వైసీపీ అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాల నుంచి బయటకు వచ్చేసారు రౌండ్ రౌండ్‌కు మెజారిటీ పెరుగుతుండడంతో వైసీపీ కేడర్ లో నిస్సత్తువ ఆవహించింది. ఈ పరిస్దితికి కేవలం వైసీపీ ఎమ్మెల్యే లు మంత్రులు స్వయం కృతాపరాధమే కారణమని చెప్పాలి. ఏ నియోజకవర్గంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు సరికాదా గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న కార్యక్రమాలను కూడా పూర్తి చేయలేకపోయారు. ఎమ్మెల్యేల పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం ఇసుక, గ్రావెల్ దందాలపైనే దృష్టి సారించారు. తప్ప అభివృద్ధి వైపు కన్నెత్తి కూడా చూడలేదు ప్రధానంగా రహదారుల పట్ల ప్రజలు చాలా కాలంగా ఆగ్రహం తో ఉన్నారు. అన్ని అభివృద్ధి పనులకూ శంఖుస్ధాపన లేదు ఐదేళ్ల కాలంలో ఏమీ చేయలేని పాలకులు ఇంకేం ఉద్ధరిస్తారనే భావన ప్రజల్లో ఏర్పడింది ఈ ఐదేళ్ళలో రహదారి విస్తరణ పనులు కాని నూతన రోడ్లు నిర్మాణం కాని జరగలేదు. కనీసం రోడ్ల మరమ్మత్తులు పట్ల కూడా ఎమ్మెల్యేలు పెట్టినట్లు గా ఉన్నారు. ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురి అయినప్పటికీ ఎమ్మెల్యేలలో చలనం లేకపోవడంతో ఆగ్రహం తో ప్రజలు రగలిపోయారు ఎన్నికలు సమీపించడంతో తూ తూ మంత్రంగా రోడ్ల నిర్మాణం చేపట్టారు. గత ప్రభుత్వం నిరుపేదలకు టిడ్కో గృహాలను నిర్మించింది. ఐదేళ్లకాలం పాటు వాటిని నిరుపయోగంగా వదిలారు తప్ప పేదల సంక్షేమం గురించి పట్టించుకోలేదు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం పన్నులు కరెంట్ బిల్లులు నిత్యావసర సరుకుల ధరలు పెరగడం ఇలా అనేక కారణాలు వైసీపీ కొంపముంచాయి సుమారు 25వేలకు పైబడి కూటమి అభ్యర్థులు మెజారిటీ సాధించారంటే వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు ఎంతో ఆగ్రహంతో ఉన్నారో తెలిసిపోతుంది. కూటమి సునామీలో జిల్లా మొత్తం కొట్టుకుపోయింది.

## సీఎం రమేష్ గెలుపుతో మిన్నింటిన సంబరాలు



అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ కూటమి బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించడంతో అనకాపల్లి మెయిన్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు మిన్నంటాయి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కాకుండా కూటమి పార్టీలైన టిడిపి, జనసేన, పార్టీల నాయకులు కార్యకర్తలు కూడా అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. సీఎం రమేష్ ను పూలమాలలతో ముంచెత్తి అభినందించారు ఈసందర్భంగా విజయోత్సవ కేక్ ను కట్ చేసి సీఎం రమేష్ నాయకులు కార్యకర్తలుతో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయం కోసం అహోరాత్రులు శ్రమించిన బిజెపి టీడీపీ, జనసేన, నాయకులకు కార్యకర్తలకు ఆదరించి విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో గల 7శాసనసభలో నియోజకవర్గాలలో విజయాన్ని సాధించిన కూటమి అభ్యర్థులకు కూడా ఆయన అభినందనలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్ ఎల్ సి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తులతాతయ్యబాబు, సురేంద్రమోహన్ వెన్నా శ్రీరామమూర్తి శ్రీనివాసబాబు బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసమే ఈ ప్రజాతీర్పు

7వ పేజీ తరువాయి..

మాజీ సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తారని తెలిపారు. వైఎస్సార్సీపీని నమ్ముకున్నవాళ్ళను మోసం చేయడం, నమ్మకాన్ని ఎవరు ఒమ్మిచేసినవాళ్ళు బాగుపడరని విశాఖలో కామరాజు, కాటరాజు, బాటరాజు అనే ముగ్గురు వ్యక్తులు ఉన్నారని వారివలనే వైసీపీ నాశనం అయిపోయిందని ముందుగానే చెప్పుకున్నాని తెలియజేశారు. ఇటువంటి వాళ్ళు రాజకీయాల్లో ఉండకూడదని ఏవిధంగా ఓడిపోతారో నని సుమారు 70 వేల మెజారిటీతో కూటమి గెలుస్తుందని అప్పుడే చెప్పానని గుర్తుచేశారు. జనసేన పార్టీ తరపున 21 సీట్లకు 21 సీట్లు రావడం గొప్ప విషయమని తెలియజేశారు.



### అయ్యన్నపాత్రుడికి డిక్లరేషన్ ఫారం అందజేత

నర్సీపట్నం, జూన్ 4, ప్రభాత వార్త: నర్సీపట్నంలో అయ్యన్న పాత్రుడు 24676 మెజార్టీతో గెలుపు కౌంటింగ్ ప్రారంభం నుంచి ప్రతి రౌండ్‌లోని అధిక్యం సాధించిన టీడీపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు.. నర్సీపట్నం టీడీపీ పార్టీ అభ్యర్థి చింతకాయల అయ్యన్న పాత్రుడుకి డిక్లరేషన్ ఫారం నర్సీ పట్నం ఆర్డీఓ జయరాం అందజేశారు.




అనకాపల్లిలో జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవిపట్నన్ శెట్టి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ - ప్రభాతవార్త, అనకాపల్లి

## పదేళ్ల శ్రమ జయించిన జనసేన సూర్యచంద్ర

నర్సీపట్నం(నాతవరం)జూన్ 4, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజవర్గంలో పదేళ్లుగా జనసేన పార్టీకి క్రియాశీలకంగా పనిచేసిన రాజాని వీర సూరిచంద్ర కల నిజమైంది. వివరాల్లోకెళితే బీసీ సామాజిక వర్గానికి చెందిన సూర్యచంద్ర 2014 ఎన్నికల్లో జాతీయ పార్టీ ఎల్జెపీలో పోటీ చేసి అనంతరం పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టినటు వంటి జనసేన పార్టీలో చేరి నర్సీపట్నం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గలటువంటి ఓసీ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలను సమయత్వం చేసి ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యనే భావించి ప్రజల కోసం పనిచేయాలని దృఢ నిశ్చయంతో ప్రభుత్వ అధికారులపై ప్రభుత్వంపై పోరాటం చేసే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని నాతవరం మండలంలో తాండవ రోడ్డు గాని తాండవ ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టడంలో గాని ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వానికి ఘంటాపథంగా ధర్నాలు చేసి వెలుగెత్తి చాటినటువంటి సూర్యచంద్ర మాకవరపాలెం ఆంధ్రలో పనిచేసే కార్మికులకు కనీస మాత్రం ఇవ్వాలని గోల్కొండ మండలంలో ఏళ్ల తరబడి రోడ్డు మార్గాన్ని మరమత్తు చేయాలని ఆరిలోవ తారు రోడ్డు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రభుత్వంపై ఒత్తిడి, ధర్నాలు చేసి ఈ సమస్యను తీసుకు వెళ్లిన వ్యక్తులాగా జనసేన నాయకుడిగా గుర్తింపు సూర్యచంద్ర పొందారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో గల సమస్యలను ప్రభుత్వ అధికారుల వద్దకు, తహశీల్దారు ఆర్డిఓ జిల్లా కలెక్టర్‌కి తెలియజేసి ఉన్నతాధికారులకు పోరాటంలో తెలియజేసి ప్రజా పక్షాన నిలిచిన సూర్యచంద్ర పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం ఎన్డీఏ కూటమి నర్సీపట్నం అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ విజయం కోసం గత 70 రోజులుగా ప్రతి గ్రామంలోని ప్రచారం చేస్తూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలను వివరిస్తూ విజయానికి కృషి చేసినటువంటి ఘనత రాజాన వీరశూరచంద్రాన్ని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిరంతరము ఎమ్మెల్యే అటు ఎంపీ అభ్యర్థుల కోసం పోరాడి దానికి ఎమ్మెల్యే చేయలేనటువంటి పనుల కోసం ప్రజలకు వివరిస్తూ ఎన్డీఏ కూటమి విజయానికి ప్రచారం దూసుకుపోతూ సూర్యచంద్ర ఇప్పుడు ఎప్పుడూ ఎల్లప్పుడూ ప్రజల కోసమే ఉంటానని పత్రికా సోదరుల ద్వారా ఈరోజు తెలిపారు.

## అమనం గ్రామంలో ఆనందంతో కేక్ కటింగ్ చేసిన టీడీపీ నాయకులు

భీమునపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం అమనం గ్రామంలో రాష్ట్రంలో తెదేపా కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడంతోపాటు భీమునిపట్నం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస రావు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం అమనాం పంచాయితీలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ విజయంతో అమనాం తెదేపా కార్యాలయం వద్దకు తెదేపా జనసేన భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరారు. మహిళా కార్యకర్తలు సైతం వేడుకలను కేక్ కట్ చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. ఎన్నికల నిబంధనలను పాటిస్తూ విజయోత్సవ వేడుకలను జరుపుకున్నారు. వైకాపా ఎంపీపీ స్వగ్రామంలో తెదేపాకు మెజార్టీ రావడంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా తెదేపా విజయానికి గ్రామంలో కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా గ్రామం అధ్యక్షులు చుక్క ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ దంతులూరి నృసింహ సత్యనారాయణ రాజు, లీగల్ సెల్ అధ్యక్షులు మరగడ రఘురామిరెడ్డి, కంబపు శివకుమార్, జనసేన నాయకులు మునకాల అనిల్ కుమార్, కడారి మున్నా, మహిళలు చుక్క కొండమ్మ, బోర విజయ, చేట్ల ఉమాదేవి పాల్గొన్నారు.

## భీమిలిలో ఘన విజయం సాధించిన గంటా

### భీమిలి నియోజకవర్గం కూటమీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు 90735 మెజార్టీ



భీమునిపట్నం, జూన్4, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు సమీప వైసీపీ అభ్యర్థిపై 90,735లో మెజార్టీతో గెలుపొందారు. 2014 ఎన్నికలలో గంటా శ్రీనివాసరావు వచ్చిన మెజార్టీ కంటే ఈసారి వచ్చిన మెజార్టీ చాలా ఎక్కువ ఇంత భారీ మెజార్టీతో గంటా గెలుపొందడంతో భీమిలి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మూడు మండలాలతో పాటు జీవీఎంసీ వార్డ్‌లోను అన్ని వార్డులలోను మొదటి నుండి గంటకి ఆధిక్యత కనబరిచినది.

## పాడేరు కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతతో ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు

పాడేరు,జూన్4,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద మంగళ వారం నిర్వహించిన ఓటర్లు లెక్కింపులో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగ కుండా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో పాడేరు ఎఎస్పీ ధీరజ్ ఆద్వర్యంలో మూడం చెలు భద్రతను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్దకు ఎవరికైతే అను మతులు ఉన్నాయో వారినే పంపిస్తూ ఎవరూ నిబంధనలను అతిక్రమించకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కౌంటింగ్ ఐనంతవరకు ఎక్కడా ఎటువంటి సమస్యలు రాకుండా అనుక్షణం పోలీ సులు అప్రమత్తంగా ఉన్నారు. బయట వ్యక్తులను ఎవరు రాకుండా సినిమా హాలు జంక్షన్ నుంచి కౌంటింగ్ హాలు వరకూ అలాగే సంద్రుపుట్టు నుంచి కౌంటింగ్ సెంటర్ వరకూ పోలీసులు బారికేండ్లు ఏర్పాటు చేసి ద్వీచక్రవాహనాలను సైతం వెళ్లనీయకుండా జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుంచి ఉద్యోగులను తరలించడానికి ప్రత్యేక జీపులను ఏర్పాటు చేశారు. బందో బస్తును చింతపల్లి ఏఎస్పీ ప్రతీప్ శివ కిషోర్ పర్యవేక్షించారు. పాడేరు ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, ఎస్ఐలు నిర్వహించారు. ఏదిఏమైనా పాడేరులో కౌంటింగ్ ప్రశాంతంగా జరిగాయి.

## అనితమ్మకు శుభాకాంక్షలు తెలిపిన క్షత్రియులు..

నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



పాయకరావుపేట టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా వంగలపూడి అనిత విజయం సాధించడంతో పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న క్షత్రియులు ఆమెను కలిసి అభినందనలు తెలిపారు. ఆమెను కలిసిన వారిలో ఇందుకూరి రవిరాజు, సుధా రాజు, విజయరాజు, అయినంపూడి రామకృష్ణంరాజు, పచ్చమట్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## తల్లి దండ్రుల.....శ్రీ కుంచమాంబ అమ్మవారి దీవెనలు అందుకున్న పల్లా



గాజువాక, జూన్ 4, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ ఓట్లను సొంతం చేసుకొని సరి కొత్త రికార్డు సృష్టించిన గాజువాక కూటమి అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు గెలుపు ధృవపత్రాన్ని అందు కున్న అనంతరం గాజువాక శ్రీ శ్రీ శ్రీ కుంచుముంబ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తన తల్లి దండ్రులు మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం తల్లిని,కుటుంబ సభ్యులను కలిసి దీవెనలు అందుకున్నారు. ఈ విజయం గాజువాక ప్రజలకు, పార్టీ శ్రేణులకు, తల్లిదండ్రులకు, అభిమానులకు అంకితమిస్తున్నానని, ఈ విజయంతో మరింత భాద్యత పెరిగిందని పల్లా అన్నారు. ఈ అభిమానం తనపై ఎల్లప్పుడూ ఉంచాలని గాజువాక ప్రజలను కోరారు.



## నర్సీపట్నం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు



### చింతకాయల అయ్యన్నపాత్రుడు విజయకేతనం

నర్సీపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడు, పార్టీకి అత్యంత విశ్వస పాత్రుడు ఆయనే చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడు, పార్టీకి అత్యంత విశ్వసపాత్రుడు ఆయనే చింత కాయల అయ్యన్నపాత్రుడు. ఎన్టీఆర్, చంద్రబాబు క్యాబినెట్లో మంత్రిగా పనిచేసిన ఆయన ఎన్నో ఆటుపోట్లు తలెత్తిన పార్టీనే అంటిపెట్టుకొని ఉన్న నాయకుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు. అయ్యన్న పాత్రుడు సెప్టెంబర్ 4 1957న విశాఖ జిల్లాలోని నర్సీపట్నంలో జన్మిం చారు. ఆయన తండ్రి వరహాలు దొర. అయ్యన్నపాత్రుడుకు ఐదుగురు సోదరులు. ఇక ఆయన విద్యాభ్యాసం విషయానికి వస్తే.. ఆ చదువు అంత జిల్లాలోని జరిగింది. పాఠశాల విద్య నర్సీపట్నంలో జరగగా.. కాకినాడలోని పిఆర్ గవర్నమెంట్ కాలేజీలో బిఎ పూర్తి చేశారు. ఇక ఆయన తాతయ్య రాజకీయాల్లోనే క్రియాశీలకంగా ఉంటూ పలుపదువులను అలంకరించారు. అయితే.. తన తండ్రి మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. ఇక అయ్యన్నపాత్రుడు జూన్ 1, 1983న పద్మా వతిని వివాహం చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు విజయ్, రెండో కుమారుడు రాజేష్ విజయ్. వీరు టిడిపి సోషల్ మీడియా ఐటి విభాగంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అయన్న పెద్ద కుమారుడు రాజకీయాల్లో చాలా యాక్టివ్‌గా ఉంటారు. అయ్యన్న కుటుంబానికి పలు వ్యాపారాలు కూడా ఉన్నాయి. అయ్యన్న పాత్రుడు రాజీకియ జీవితం విద్యార్థి దశ నుంచే ప్రారంభమైందని చెప్పాలి. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ విధానాలు సిద్ధాంతాలు నచ్చి అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీలో చేరారు. 1983లో జరిగిన ఎన్నికల్లో అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో రామచంద్రరాజు పై 9వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇలా యువ నాయకుడిగా అసెంబ్లీలో తొలిసారి అడుగు పెట్టారు. 1984లో ఆయనను ఎన్టీఆర్ తన మంత్రివర్గంలో తీసుకున్నారు. సాంకేతిక విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. ఈ సమయంలో అయ్యన్న స్థానికంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ ఏర్పాటుకు కృషిచేశారు. దీంతో పాటు ప్రభుత్వ సాంకేతిక శిక్షణ సంస్థ, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు. 1985 ఎన్నికల్లో ఆయన మళ్లీ నర్సీపట్నం నుంచి పోటీ చేశారు. ఈసారి శ్రీరామ్ మూర్తిపై గెలిచారు. ఈ సమయంలో నియోజకవర్గం పలు అభివృద్ధి పనులు చేశారు. కానీ, 1989 ఎన్నికల్లో నర్సీపట్నం నుంచి మూడోసారి పోటీ చేసిన అయ్యన్న ఈ ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఇక 1994 ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో అయన్న మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కృష్ణమూర్తి రాజుపై 20 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ సమయంలో అంటే.. 1994–96 మధ్యకాలంలో రహదారులు, భవనాల శాఖ మంత్రిగా పనిచేస్తారు. అప్పట్లో నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాల పరిధిలో వందల కిలోమీటర్ల పంచాయితీరాజ్ రోడ్డును ఆర్‌ఎంపీకి బదలాయించి అభివృద్ధి పరిచారు. ఇక 1996లో 11వ లోక్ సభకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున అనకాపల్లి లోక్ సభ సభ్యుడిగా పోటీ చేసి ఆయన తొలిసారిగా ఎంపీగా గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఈసారి 8559 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ ఎన్నికల్లో టీడీపీకి అత్యధిక సీట్లు రావడంతో అయన్న పాత్రుడికి అటవీశాఖ మంత్రి దక్కింది. ఆ సమయంలో నియోజకవర్గంలోని పెదిమికొండ నర్సరీ, ఆరిలోవ ఔషధ మొక్కల పెంప కానికి ప్రత్యేక నిధులు కేటాయించారు. 2004 ఎన్నికల్లో అయ్యన్న ఎమ్మెల్యేగా విజయం సాధించినా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఖాళీగా వుండకుండా ప్రజల సమస్యలపై పోరాడారు. ఆ తరువాత 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ముత్యాలపాప చేతిలో అయ్యన్న ఓటమి పాలయ్యారు. 2014 ఎన్నికలలో శాసనసభ్యునిగా విజయం సాధించి మంత్రివర్గంలో నియమించ బడ్డారు. 2024 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌పై 24,676 ఓట్లతో విజయకేతనం ఎగరవేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అన్న నినాదానికి కూటమితో నిరూపించారు. నర్సీపట్నంలో కూటమి ప్రజలు భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు.

## అనితమ్మకు ఘన స్వాగతం

### ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త




పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి టీడీపీ అభ్యర్థిగా ఊహించని విధంగా అత్యధిక మెజార్టీ సాధించి వంగలపూడి అనితకు ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో అనిత తన పిల్లలతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యకర్తలు కేరింతలు నడుమ పెద్ద ఎత్తున ర్యాలీ సాగింది. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, అమల కంటి అబద్ధం, రమా కుమారి, కొప్పిశెట్టి కొండబాబుతో పాటు పలువురు ఉన్నారు.

## అనితర సాధ్యుడు సీఎం రమేష్

### అంచెలంచెలుగా రాజకీయ ప్రస్థానం -మొదటిసారిగా బరిలోకి దిగి రికార్డు మెజారిటీ

అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంటు స్థానంకు బరిలోకి దిగి ఊహించని మెజారిటీ అందుకున్న సీఎం రమేష్ అనితరసాధ్యుడని రాజకీయ వర్గాల్లో తనకున్న బిరుదును సార్ధకం చేసుకున్నారు. సీఎం రమేష్ రాజకీయ ప్రస్థానం చూస్తే ఆశ్చర్యం కలుగకమానదు. గ్రామ స్థాయి నుంచి ఢిల్లీ స్థాయికి ఎదగడం ఒక ఎత్తు అయితే కేంద్ర స్థాయిలో కీలక వ్యక్తిగా ఎదగడం సామాన్యమైన విషయం కాదు. 1985లో చంద్రబాబుతో ఏర్పడిన పరిచయం రాజకీయ రంగ ప్రవేశానికి తొలిమెట్టు అయింది. చిన్న వయసులోనే పార్టీలో వివిధ పదవులు చేపట్టారు. అలాగే రమేష్ రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్‌ని ఆయన స్థాపించారు. 1999లో హైదరాబాద్‌లో పరిమితమైంది. తరువాత రెండు సంవత్సరాలలో, అతను కంపెనీని ఒక సంస్థగా తీర్చిదిద్దాడు. మెగా నిర్మాణంపై నిర్దిష్ట ఒత్తిడితో అత్యుత్తమ మౌళిక సదుపాయాల కల్పన, మైనింగ్ ప్రాజెక్టులు. తక్కువ వ్యవధిలో ఆయన వ్యవస్థాపక విజయం అభినందనీయం. రమేష్‌కి మెగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో దశాబ్దంన్నర అనుభవం ఉంది. దేశవ్యాప్తంగా కార్పొరేట్, ప్రాజెక్ట్ కార్యాలయాల విస్తృత నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశారు. వనరుల సమీకరణ, నిర్వహణ నైపుణ్యాలు. అతని డైనమిక్ నాయకత్వంలో, మెసర్స్ రిత్విక్ ప్రాజెక్టులు "ఇమేజ్‌ని పెంచారు. దీనికి భారతీయ శిరోమణి పురస్కారాన్ని కూడా అందుకున్నారు. 2006లో భారతదేశం", "ఉత్పాదకత, నాణ్యత, ఆవిష్కరణ, నిర్వహణ"లో అత్యుత్తమ పురస్కారం లభించింది. 2007లో "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ స్టడీస్" న్యూ ఢిల్లీ ప్రదానం చేసింది. మరోవైపు రాజకీయాలపై దృష్టి సారించారు. 1985 నుండి చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శి, ఎన్నికల మానిటరింగ్ కమిటీ సభ్యునిగా పనిచేశారు. అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికలు రెండింటి బాధ్యతను అతనికి అప్పగించారు. నాయకులతో నెట్వర్కింగ్. తక్కువ వ్యవధిలో, 2009లో, అతను "వైస్ స్థానానికి చేరుకున్నాడు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. అతని రాజకీయ చతురత, నిబద్ధతను గుర్తించింది. పార్టీ నాయకత్వం ఆయనను రాజ్యసభకు పార్లమెంటు సభ్యునిగా నామినేట్ చేయడం ద్వారా మొదటి గుర్తింపు తెచ్చుకున్నారు. ఏప్రిల్ 2012లో కూడా, అతని నైపుణ్యం మరియు నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయనను నామినేట్ చేసారు. మే–ఆగస్టు 2012 నుండి బొగ్గు, ఉక్కుపై స్టాండింగ్ కమిటీ "సభ్యుడు". పదవిని అలంకరించారు. స్టాండింగ్ కమిటీ నియమించిన అనేక ముఖ్యమైన కమిటీలు, కమిటీ ఆన్ రూల్స్, స్టాండింగ్ కమిటీ ఆన్ ఫైనాన్స్, కన్సల్టేటివ్ కమిటీ ఆన్ హ్యూమన్ వనరుల అభివృద్ధి, పార్లమెంటు సభ్యుడు స్థానిక ప్రాంత అభివృద్ధి పథకంపై కమిటీ, పబ్లిక్ అండర్‌టేకింగ్స్, నేషనల్ షిప్పింగ్ బోర్డుపై కమిటీ తదితర పదవులు వరించాయి. అలాగే పౌరసత్వ సవరణ చట్టం, ట్రిపుల్ తలాక్ బిల్లులను ఆమోదించడంలో కీలక పాత్ర పోషించారు. అతి తక్కువ సమయంలో బీజేపీ సీనియర్ నాయకులు అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాల విశ్వాసం చూరగొన్నారు. ప్రతిష్టాత్మక సంస్థలు నిర్వహించిన విశిష్ట నాయకత్వ కార్యక్రమాల్లో రమేష్ పాల్గొన్నారు. యేల్ యూనివర్సిటీ, కింగ్స్ కాలేజ్ లండన్ వంటివి ఇందులో కలవు. కోవిడ్–19 మహమ్మారి ఉధృతంగా ఉన్న సమయంలో అతను సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాడు. కోవిడ్–19 సృష్టించిన విపత్కర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అతను విరాళాలు ఇచ్చారు. సిఎంఎస్ఎన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడిగా ఉంటూ సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాలకు, పేద కుటుంబాల కోసం 600 ఇళ్లు నిర్మించారు. పేదల కోసం అనేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు ద్వారా మౌళిక సదుపాయాలు,ఆర్థిక సహాయం లేని నిరుపేద విద్యార్థులకు వారు పాఠశాల, కళాశాల విద్యను అందించారు.

### యువతకు స్ఫూర్తి....

అనకాపల్లి ఎంపీగా బరిలోకి దిగినపుడు సీఎం రమేష్‌పై పెద్దగా అంచనాలు లేవు. కానీ విచిత్రంగా కొద్దిరోజులకే జిల్లా ప్రజానీకాన్ని తనవైపు తిప్పుకోవడం నిజంగా అనితరసాధ్యం. డిపాజిట్ కూడా రాదని గేలి చేసినవారు నేడు సీఎం రమేష్ గెలుపు చూసి షాక్ అయ్యారు. గెలవడం కష్టమైన ప్రాంతంలో భారీ మెజారిటీతో సాధించడం చాలా గొప్ప విషయం. అనకాపల్లి పార్లమెంటు చరిత్రలో ఇంత భారీ మెజారిటీతో ఎవరికీ లేదు. లక్ష్యం ఎంత పెద్దది అయినా సాధించే అంకితభావం, ఆత్మస్థైర్యం సీఎం రమేష్‌లో పుష్కలంగా ఉంది. గెలుపు సాధించడమే కాకుండా ఉనికి లేని బీజేపీకి జవసత్వాలు అందిం చారు. నేటితరం యువ రాజకీయ నాయకులకు సీఎం రమేష్ ఎంతో స్ఫూర్తి అని చెప్పడం అతిశయోక్తి కాదు.

## భారత్ మార్కెట్లోకి టిఐడిఎల్

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

అమెరికాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నొప్పి నివారణ బ్రాండ్ టిఐడిఎల్ తదుపరి తరం నొప్పి నివారణ పరిష్కారాలను అందించడానికి క్రికెట్ సూపర్ స్టార్ విరాట్ కోహ్లీతో కలిసి త్వరలో భారత మార్కెట్లోకి ప్రవేశించనుంది బైద్యనధ్ గ్రూప్‌తో కలిసి ఈ భాగస్వామ్యం భారతదేశం నొప్పిని అర్థం చేసుకునే విధానాన్ని మార్చనుంది 2021లో వరల్డ్ క్లాస్ యుఎఫ్‌సి ఛాంపియన్ అయిన కోనార్ మెక్‌గ్రెగర్ టీఐడీఎల్ టీమ్‌తో చేతులు కలిపారు. మెక్‌గ్రెగర్ మాట్లాడుతూ విరాట్ కోహ్లీతో కలిసి టీఐడీఎల్‌ను భారత్‌కు తీసుకురావడం అపురూపమైన గౌరవంగా భావిస్తున్నామన్నారు. టీఐడీఎల్ యొక్క పరిష్కారాలు భారతీయులు నొప్పిని అర్థం చేసుకునే విధానాన్ని మార్చబోతున్నాయి.

# ప్రజా తీర్పును శిరసా వహిస్తా

## కార్యకర్తలు అధైర్య పడవద్దు..నేను ఎల్లప్పుడూ అండగా ఉంటా - వైసీపీ ఓటమిపై కె కె రాజు స్పందన

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వెలువడిన ఫలితాలలో వైసీపీ పరాజయం పొందడంతో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు స్పందించారు. ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై ప్రజా తీర్పును శిరసావహిస్తానని అన్నారు. ఈ ఫలితాలను చూసి ఎవరు అధైర్యపడవద్దని ప్రతి కార్యకర్తకు నేను ఎల్లప్పుడు అండగా ఉంటానని కార్యకర్తలను ఓదార్చారు అలాగే జరిగిన ఎన్నికల్లో నా వెంటే ఉంటూ రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# బిజెపి అభ్యర్థుల విజయం పట్ల మాజీ ఎమ్మెల్సీ మాధవ్ హర్షం...

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో ఉత్తరాంధ్రలో బిజెపి తరపున పోటీ చేసి విజయం సాధించిన అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్ విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు ఎచ్చెర్ల నియోజకవర్గం శాసన సభ అభ్యర్థి ఎన్ నాగేశ్వరరావులకు మాజీ ఎమ్మెల్సీ ఏపీ బిజెపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఒక ప్రకటనలో అభినందనకు తెలిపారు. అదేవిధంగా అటు కేంద్రంలో మోదీ నేతృత్వంలో విజయం సాధించిన ఎన్డీయే నాయకులకు ఇటు ఆంధ్రప్రదేశ్‌లో కూటమిగా పోటీచేసి విజయం సాధించిన ఎన్టీయే కూటమి నాయకులకు కూడా మాధవ్ అభినందనలు తెలిపారు. ముఖ్యంగా కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్టీయే కూటమి అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధికి అవకాశం కల్పించిన ప్రజలకు కూడా మాధవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి విజయంలో పవన్‌కళ్యాణ్‌కే 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు'

## తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



ఐదేళ్ళపాటు వైసిపి అరాచకపాలనకు ప్రజలు చరమగీతంపాడి..కూట మిని గెలిపించారని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ అన్నారు. ఇది తెలుగుప్రజలు సాధించిన అఖండ విజయం అని అభివర్ణించారు. తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో బివిరామ్ మాట్లాడుతూ నా ఎస్సీ,నాఎస్టీ, నా బిసి, నా మైనార్టీ అంటూ కల్లబొల్లి కబుర్లుచెప్పి, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వైయస్ జగ న్మోహనరెడ్డికి ప్రజలు తిరుగులేని జవాబు చెప్పారన్నారు. వైయస్ జగన్ మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తానని చెప్పి మహిళలకు పూర్తిగా అన్యాయం చేసారన్నారు. ఇందుకు ప్రతిఫలంగా మహిళలు వైసిపిని సాగనం పారన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలను వైయస్ జగన్ పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. తద్వారా ఘోరపరాజయంలో వైసిపికి సొంత పార్టీ వారే కీలకంగా వ్యవహరించి కూటమికి ఓట్లు వేయించారని వ్యాఖ్యానించారు. ఇక తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి విజయాన్ని తీసుకున్నట్టయితే పవన్‌కళ్యాణ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైఎస్ జగన్మోహనరెడ్డి బారి నుంచి కాపాడాలనే ఉద్దేశ్యంతో కూటమి విజయానికి ఓటు వేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి, విదేశాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి బివిరామ్ కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని, అన్ని వర్గాలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు. కూటమి అఖండ విజయంలో పివి వసంతరావు, గుంపు ధర్మారావు, రాయుడు వెంకటరమణ, కె.రాంప్రసాద్, వి.వంశీ, జి.రాంబాబు, వెంకట స్వరూపకృష్ణ, మాకినేని శ్రీనివాస్,నరసింహారావు, రాపేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా విజయం ...

## ఈ విజయం ప్రతీఓటరుకు అంకితం - విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

విశాఖపట్నం,జూన్4 ప్రభాతవార్త



తన విజయం ప్రజావిజమని ప్రతీ ఒక్క ఓటరుకి ఈ విజయం అంకితమని విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. మంగళవారం ఏయూలో గల మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరుల తోమాట్లాడుతూ ఓటరు కృతజ్ఞతలు తెలుపుతూ తాను ఒక సమయంలో కొంత మేర బయపడ్డానని కానీ ప్రజల్లో కూటమి పై ఉన్న ఉత్సాహంతో కొండంత బలం వచ్చిందని తెలిపారు. ఈ గెలుపు వలన తనకు మరింత బాధ్యత పెరిగి ఉందని తెలిపారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి అందరూ కలసి రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టి అభివృద్ధి పదంలో నడిపించబోతున్నారని కృషిచేస్తారనితెలిపారు. గెలుపు ఓటములు సహజమని వాటికోసం ఒకే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇంత పెద్ద మెజారిటీ అందిస్తున్న ఓటర్లుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏపీకి అన్యాయం జరిగిందని ఇప్పుడు ఏపీ అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేసారు.

# రాష్ట్రానికి చంద్రబాబు అవసరం ఉంది

## పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం,జూన్4 ప్రభాతవార్త



నాల్గోసారి తనను నియోజవర్గ ప్రజలు ఎమ్మెల్యే గా ఎన్నుకొన్న పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే గణబాబు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన ఏయూ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఓటరు కు సమ స్వతంత్రంగా ఓటు హక్కు వినియోగించుకోకుండా ఇబ్బందులు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు వినియోగించుకోవాలని ఆటువంటి ఓటుకోసం ఎక్కడెక్క నుండో ఎండలో నిలబడి మరి అర్థరాత్రి వరకూ ఓట్లు వేసారని తెలిపారు. ఒక అహంకారికి చరమగీతం పాడాలని ఓటర్లు నిర్ణయించుకున్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వానికి చంద్రబాబు అవసరం ఉందని రాష్ట్రాన్ని అంతా చెడగొట్టారని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనుభవం ఉన్న లాంటి నాయకుడు చంద్రబాబు అని అటువంటి వ్యక్తి వలనే రాష్ట్రం గాడిలో పడుతుందని తెలిపారు. ఇప్పటి నుండి మరింత బాధ్యత పెరిగిందని 36వేల మెజారిటీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంబరంలో తూర్పు టీడీపీ నాయకులు

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులుగా వెలగపూడి రామకృష్ణబాబు వరుసగా నాల్గవ సారి గెలుపొంది తన ప్రభంజనం సృష్టించడంతో తూర్పు తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబరాన్నంటిన సంబరాల్లో మునిగి తేలారు. తిరుగులేని నాయకుడిగా పేరుగాంచిన వెలగపూడి రామకృష్ణబాబుపై పోటీ చేసిన వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ పరాజయం పాలయ్యారు. 70877 ఓట్లు మెజార్టీతో ఎంవీవీపై నెగ్గి తన సత్తా చాటుకున్నారు వెలగపూడి రామకృష్ణబాబు. దీంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం తోటగరువు పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం పై నమ్మకంతో ఇంతటి విజయం ఆంధ్రరాష్ట్ర ప్రజలు అందించారని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుదుమూరి గోవింద్, పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వంశీకృష్ణ శ్రీనివాస్‌కు అభినందనలు

జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త



బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బిసి టైగర్ వంశీకృష్ణశ్రీనివాస్ విశాఖ దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన సందర్భంగా ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ వంశీకృష్ణశ్రీనివాస్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో ఒట్లే సిటీని గ్రేట్ సిటీగా వంశీకృష్ణ శ్రీనివాస్ మారుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డి అరాచక విధ్వంస, దాష్టీక పాలన నుంచి విముక్తి

## జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు

అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



జగనరెడ్డి అరాచక విధ్వాంస దాష్టీకం పాలన నుంచి విముక్తి ఆంధ్రప్రదేశ్ మంగళవారం కౌంటింగ్‌లో ప్రజా తీర్పు ఇచ్చారని అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో కూటమి విజయోత్సవ వేడుకల్లో కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. జగన్‌రెడ్డికి ప్రజల ఇచ్చిన తీర్పును తనసోంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కొంతమంది పోలీసులు ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బెదిరించి లొంగదీసుకున్నారని రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేసి ఇష్టం వచ్చినట్లు జీవోలు ఇచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన విషయాన్ని ప్రజలు గమనించి బాబు ఇటీవల జరిగిన ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు వైసీపీకి గోరి కట్టారని ఇది ముమ్మాటికీ ప్రజా విజయమని తాతయ్య బాబు అన్నారు. నాగజగదీష్ మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు నూటికి నూరు శాతం ప్రజలు ఓట్లు వేశారని తెలుగుదేశం పార్టీ కార్యాలయం పైన నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు మం త్రులు జగ న్‌రెడ్డి కనుసనల్లో చేసిన పాతకాలపై తెలుగుదేశం శ్రేణుల్లో కసితో ఎన్నికల్లో పనిచేసి విజయం సాధిం చారని ఇప్పుడు చంద్రబాబునాయుడు పై గురు తరమైన బాధ్యత ఉందని ఇచ్చిన హామీలు నెరవే ర్చుకుంటూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర అభివృద్ధి నిరుద్యోగ నిర్మూలన రాజధాని నిర్మాణం అమరావతి రైతుల త్యాగాలు మరిచిపోకుండా వారికి న్యాయం చేస్తూ పోలవరం సుజల స్రవంతి వెనుకబడి ప్రాంతాల అభివృద్ధికి పాటుపడవలసి ఉందని నాగజగదీష్ అన్నారు. ప్రగడ నాగేశ్వరరావు డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ జగన్‌రెడ్డికి కోట్లు వేసి గెలిపించిన ప్రజల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి నిత్యవసర వస్తువుల ధరలు, ఇంటి పన్నులు కరెంటు చార్జీలు పెంచి వారిపై కక్ష సాధించారని ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పి వైసీపీని సాగనంపారని నాగేశ్వరరావు అన్నారు. ఈకార్యక్రమంలో లాలం కాశీనాయడు వినోద్ రాజు, కోట్ని రామకృష్ణ కాండ్రేగుల సత్యనారాయణ బొద్దే మురళి జంపా మల్లికార్జునరావు విల్లూరి రమణబాబు సబ్బవరపు గణేష్, దూలం ప్రసాదు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం నూకరాజు లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు కోట్ని రాంబాబు కుప్పిలి జగన్ సాలపు నాయుడు, బొబ్బిలి నరసింహారావు సూరిశెట్టి బల్లమ్మ పాల్గొన్నారు.

# మార్పే.. తీర్పు

## వంశీకృష్ణ గెలుపుతో జనసైనికుల్లో జోష్

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో ఎన్‌డీఏ కూటమికి తిరుగులేని ఆధిక్యంతో విజయం సాధించడంతో ఆంధ్రాలో కూటమి అభ్యర్థుల ఘనవిజయం చారిత్రాత్మకమని జనసేన పార్టీ శ్రేణులు స్పష్టం చేశారు. విశాఖ సౌత్ జనసేన పార్టీ ఎమ్మెల్యేగా సి.హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ 64594 ఓట్లు మెజార్టీతో వైఎస్సార్‌సీపీ వాసుపల్లి గణేష్‌కుమార్‌పై అఖండ విజయం సాధించడంతో వంశీకృష్ణ స్వగృహం వద్ద పెద్ద ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో జనసేన నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పవన్‌కళ్యాన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మార్పే.. తీర్పు జై పవనీజం, జై జనసేన అంటూ నినాదాలతో ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రరాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని, సైకో పాలన పొయిందని గెంతులు వేశారు. ఇది ప్రజల విజయమని, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని తెలిపారు.

# కూటమి విజయం పట్ల టిడిపి శ్రేణుల హర్షం

కూనవరం, జూన్ 4, ప్రభాతవార్త :

రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అపూర్వమైన ఘన విజయాన్ని సాధించింది. రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి మిరియాల శిరీషాదేవిలు ఘన విజయం సాధించడంతో అల్లూరి జిల్లా కూనవరం మండలంలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శిరీషాదేవికి 10154 ఓట్లు ఆధిక్యంతో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ కూనవరం మండలంలో ఆధిక్యత గూర్చి వివరించారు. మండలంలో 1480 ఓట్లు మెజారిటీ రావడం జరిగిందన్నారు. సమిష్టిగా పనిచేసిన కూటమి నాయ కులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే బూత్ ఇంచార్జిలకు, యూనిట్ ఇంచార్జి లకు అన్ని గ్రామ శాఖలకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు ఎన్నికలలో కష్టపడి చేయడం జరిగిందని కూడా అన్నారు. ఉదయం ఎన్నికల ఫలితాలు ఇండ్లలో టీవీల ద్వారా ప్రజలు వీక్షించడం జరిగింది. దీంతో రోడ్లన్నీ సాయంత్రం వరకు నిర్మాణుష్యంగా మారాయి.

# రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి పథంలో నడిపిస్తారు

జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త



ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి రికా ర్డుస్థాయిలో విజయం సాధించడంతో కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సమక్షంలో విశాఖపట్నం టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జివిఎంసి 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి దంపతులు విజయోత్సవ కేక్‌ను వారి కార్యాలయంలో కట్‌చేసి ఆనందోత్సహాల మధ్య నృత్యాలు చేసి అందరికి పంచిపెట్టారు. డాక్టర్ విల్లూరి చక్రవర్తి మాట్లాడుతూ జగన్ ఐదేళ్ళ పాలనలో వ్యవస్థలను సర్వనాశనం చేసి మంచి జరిగితేనే ఓటు వేయమని అడిగిన జగన్మోహనరెడ్డికి ప్రజలు సరైన రీతిలో బదులిచ్చారన్నారు. అన్ని వర్గాల ప్రజలను రాక్షసంగా హింసించిన జగన్‌కు ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమన్నారు. విశాఖను రాజధానిగా ఉత్తరాంధ్ర ప్రజలెవ్వరూ సమ్మతించలేదని తేలిపోయిందన్నారు. చంద్రబాబు అపార అనుభవంతో అభివృద్ధిపథంలోకి రాష్ట్రాన్ని తీసుకు వస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. కూటమి విజయానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జిలుగంధా సత్య, బూత్ ప్రెసిడెంట్ సింగంపల్లి మాధవి, పోట్నూరు మీనాక్షి, ఎల్‌కనకదుర్గ, డి.శాంతి,జి.అరుణ, ఎం.రామలక్ష్మి, సిహెచ్ వెన్నెల, పి.ఆదినారాయణ, జి.భరత్ తదితరులు పాల్గొన్నారు.



# గుడ్డు పగిలింది....ఆమ్లెట్ అయ్యింది

## మంత్రి గుడివాడ అమర్ ఘోరపరాజయం - మితిమీరిన ఆత్మవిశ్వాసం - కొంప ముంచిన సొంతనిర్ణయాలు - స్థానిక కేడర్ పై అలసత్వం - ఏకే కేడర్‌ను నమ్ముకున్న వైనం

గాజువాక,జూన్04,ప్రభాతవార్త

జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గాజువాక అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా బరిలో నిలిచిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాద్ ఘోర పరాజయం పాలైయ్యారు. సుమారు లక్ష ఓట్ల పై చిలుకు మేజార్టీతో తెదేపా అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు చేతిలో కనీవినని రీతిలో ఓటమిని చవిచూ సారు. మొదటి రౌండ్ నుంచి పరాజయంవైపుగా పయనించిన అమర్ చివరకు ఓటమిపాలైయ్యా డు. గాజువాక మింది ప్రాంతానికి చెందిన గుడివాడ అమర్‌నాథ్ 2019 సార్వత్రిక ఎన్నికలలో అనకాపల్లి వైకాపా ఎమ్మెల్యేగా గెలిచి,తొలి రెండున్నరేళ్ళు ఎమ్మెల్యేగా...అనంతరం రెండున్నరేళ్ళు ఐటి, భారీ పరిశ్రమల మంత్రిగా విధులు నిర్వహించాడు. అయితే ఏనాడూ రాష్ట్రం కోసంగాని, అనకాపల్లి ప్రజలకోసంగాని సేవ చేసిన దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత ఆప్తుడనే అహంకారంతో మంత్రిగా ఉన్న సమయంలో ప్రజలవైపుకూడా గుడివాడ కన్నెత్తి చూడలేదు. పైగా అధిస్థానం మెప్పుకోసం సమయం చిక్కినప్పుడల్లా ప్రతిపక్షపార్టీల నేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లపై బురద జల్లడానికే సమయం వెచ్చించాడనే అభిప్రాయంతోపాటు అకకాపల్లిలో ల్యాండ్, శాండ్ మాఫియాలకు తెరతీసి కోట్లు కూడబెట్టుకున్నారనే వాదన ప్రజలల్లో బలంగా నాటుకుంది. దీంతో అనకాలపల్లిలో పోటీ చేస్తే ఓటమి తప్పదని పక్కజిల్లా వైపు కన్నేసాడు. ఈ ఎన్నికలలో చివర వరకు వైకాపా అధిస్థానం ఏ నియోజకవర్గంలో గుడివాడకు సీటు కేటాయించక పోవడంతో ఒక దశలో ఈ ఎన్నికలకు దూరంమవుతారనే వాదన బలంగా వినబడింది. అప్పటికే గాజువాకలో వైకాపా అధిస్థానం స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కాదని, 70వవార్డు వైకాపా కార్పొరేటర్ ఉరుకూటి రామచం ద్రరావు(చందు)కి గాజువాక అసెంబ్లీ టికెట్టు కేటాయించి గెలుపు కోసం పార్టీ కేడర్ కృషి చేయాలని ఆదేశాలు సైతం జారీ చేసింది. అన్ని విధాలుగా చందూ ఏర్పాట్లు చేసుకున్న తరుణంలో అనుహ్యంగా గాజువాక టికెట్టు కొట్టేయడంతో గాజువాక వైకాపా ముఖ చిత్రం మారిపోయింది. అవన్నీ పక్కనపెట్టి తన గెలుపుకు కృషిచేయాలని, గెలిపిస్తే ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని, ఎమ్మెల్యే నాగిరెడ్డి సూచలనలమేరకే నడుచుకుంటానని హామీతో అమర్ ఇంటింట ప్రచారం మొదలి పెట్టాడు. తాజా, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డిలతో పాటు సీనియర్ నాయకుల సూచలనలు పక్కన పెట్టడం, కార్యకర్తలను నమ్మకపోవడం, నవరత్నాలే గెలపిస్తాయనే మితిమీరిన విశ్వాసంతో సొంత నిర్ణయాలతో ముందు కుపోవడం, అకకాపల్లి నుంచి కొంత కేడర్‌ను తీసుకొచ్చి వారితో వ్యవహారాలు నడపడంతో ఇక్కడ వైకాపాకు పెద్ద బొక్కపడిందని కొంతమంది వైకాపా శ్రేణులే బహిరంగంగా చర్చించుకుంటు న్నారు. ఒక ప్రక్క గంగవరం నిర్వాసితుల సమస్య, మరో ప్రక్క ఉక్కు ప్రవేటీకరణ, నిర్వాసి తుల సమస్యతో కొట్టు మిట్టాడుతున్న గాజువాకకు ఎన్నికలప్పుడుకూడా అమర్ సరైన భరోసా ఇవ్వకపోవడమే ఘోరపరా జయానికి ప్రధాన కారణం అంటున్నారు కొంతమంది కార్యకర్తలు. ఎన్నికల పేరు చెప్పుకొని పారిశ్రామిక వేత్తల వద్ద భారీ ఎత్తున ఎన్నికల నిధులు సమీకరించారని, అధిస్థానం నుంచి 30కోట్ల పార్టీ ఫండ్ ను సైతం నోక్కేసి పార్టీ విజయానికి ఖర్చుపెట్టలేదని,తనకు తానుగా రాజకీయ ఆత్మహత్యకు తనే పాల్ప డ్డాడనే ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైన మిడి మిడి జ్ఞానం, తప్పుడు నిర్ణయాలు, అహంకారం, ఎంతటి మనిషికైన చేటు తెస్తుందని అదే గాజువాక నుంచి వైకాపా పోటీ చేసిన గుడివాడ అమర్ విషయంలో నిజమైందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రక్క కేడర్, మరో ప్రక్క ప్రజల విశ్వాషం కోల్పోడంతో ఘోర పరాజయాన్ని అమర్ మూటగట్టుకున్నాడని పార్టీ కేడర్ బహిరంగంగా చర్చించుకుంటుంది.



భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు భారీ మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో ఆనందంతో అతన్ని ఆలింగనం చేసుకున్న కుమారుడు రవితేజ ( విశాఖపట్నం ప్రభాతవార్త )

# పాడేరు ఎమ్మెల్యే పీఠంపై మత్స్యరాస విశ్వేశ్వరరాజు

## గిరిజన ప్రజలంతా వైఎస్ జగన్ వైపే మొగ్గు - వైసిపిపై చెక్కుచెదరని గిరిజనుల విశ్వాసం - ఫలించిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు నిరీక్షణ

పాడేరు,జూన్4,ప్రభాతవార్త



పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపు ఫలితాల్లో పాడేరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వ రరాజు సమీప కూటమి టిడిపి అభ్యర్థి గిడ్డి ఈశ్వరి పై ఘన విజయం సాధించారు. రాష్ట్రంలో పునర్విభజన అనంతరం నవ్యాంధ్ర ప్రదేశ్‌లో జరిగిన 2014,2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ నియోజక వర్గంలో వరుసగా మూడవ సారి పాడేరు ఎమ్మెల్యే ఫీటం వైసిపి దక్కించు కోవడం విశేషం. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని ఆశించినా మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టాణం టిక్కెట్ తనకు ఇవ్వకుండా కొట్టగుల్లి భాగ్యల క్ష్మికి కేటాయించడంతో పాడేరు ఎమ్మెల్యేగా భాగ్యలక్ష్మి ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే భారీ మెజార్టీతో గెలుపొం దారు. అయితే పాడేరు టిక్కెట్ ఆశించి భంగపడిన మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ మెంబర్‌గా నియమించి కొంత న్యాయం చేయగా విశ్వేశ్వరరాజు భార్య శివరత్నంకు జికెవీధి జెడ్పీటిసి టిక్కెట్ ఇవ్వగా జెడ్పీటిసిగా శివరత్నం గెలుపొందారు. పాడేరు టిక్కెట్ ఇవ్వక పోయినా వైసిపి అధిష్టాణం మాత్రం విశ్వేశ్వరరాజుకు న్యాయం చేసిందనే చెప్పాలి. అయితే 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా పాడేరు సిట్టిం గ్ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని టిక్కెట్ కేటాయి ంచకుండా పాడేరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మత్స్య రాస విశ్వేశ్వరరాజును అధిష్టాణం ప్రకటించిం ది. విశ్వేశ్వరరాజును పాడేరు అభ్యర్థిగా ప్రకటిం చడంతో మళ్లీ పాడేరులో వైసిపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమాతో పార్టీ కేడర్ ఎన్నికల ప్రచా రంలో నియోజకవర్గంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలు,అభివృద్ధి సంక్షేమ పథకాలు మళ్లీ ఇంటి వద్దకే రావాలంటే మళ్లీ వైసిపి ప్రభుత్వం రావాల ంటూ టిడిపి కూటమి వస్తే జగన్ ఇచ్చిన పథకాలు అన్ని రద్దు కావడమే కాకుండా గిరిజనులు తీవ్రంగా నష్టపోతారనే ప్రచారం నియోజకవర్గ ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఏజెన్సీ లో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంటే గిరిజనుల్లో ఎంతో ప్రేమ విశ్వాసం చూరగొని ఉన్నారు. అయితే వైఎస్ఆర్ మరణాంతరం వారసుడుగా వైఎస్ఆర్ కుమారుడు వైఎస్ జన్మోహన్‌రెడ్డి వైసిపి పార్టీ స్థాపించడంతో మళ్లీ గిరిజన ప్రజలంతా వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపైనే విశ్వాసం చూపుతూ ఏ ఎన్నికలు గిరిజన ప్రాంతంలో జరిగినా వైసిపికే పట్టం కడుతూ వస్తూ ఉన్నారు. రాష్ట్ర విభజన అనంత రం 2014,2019 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గిరిజన ప్రజలంతా వైసిపి వైపే మొగ్గు చూపుతూ ఎస్టీ నియోజక వర్గాల్లో వైసిపి అభ్యర్థులనే ఎమ్మెల్యేలుగా గెలిపిస్తూ వస్తూ ఉన్నారు. 2024 ఎన్నికల్లో కూడా వైసిపి అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును పాడేరు ఎమ్మెల్యేగా గెలిపించారంటే వైఎస్ఆర్‌పై తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై గిరిజనుల్లో ఎంత విశ్వాసంతో మద్దతు ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. పాడేరు అసెంబ్లీలో నియోజక వర్గంలో మరో సారి వైసిపికి పట్టం కట్టారంటే వైసిపి అంటే గిరిజనులకు ఎంత విశ్వాసం నమ్మకం ఉందో తెలుస్తోంది. పాడేరులో వైసిపి విజయం అభ్యర్థి ఎవరైనా గెలుపు ఖాయమనే సాంకేతాలు ఈ ఎన్నికల ఫలితాలు బట్టీ అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ,జనసేన,బిజెపి కూటమి ప్రభంజపనం ఉన్నా పాడేరులో మాత్రం వైసిపికే గిరిజన ప్రజలు మద్దతు తెలిపి గెలిపించారు. ఏదిఏమైనా ఏజెన్సీ లో తెలుగుదేశం పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అబిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు పాలన ఏవిధంగా ఉంటుందో వేచిచూడాలి మరి. పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు అదృష్టవరించిందనే చెప్పవచ్చు.

**పాడేరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బయోడేటా...**

| | |
|---|---|
| **పేరు** | : మత్స్యరాస విశ్వేశ్వరరాజు |
| **కులం** | : భగత సామాజిక వర్గం |
| **పుట్టినతేది** | : 01.07.1985 |
| **వృత్తి** | : 2011 న్యాయవాధి వృత్తి |
| **విద్యార్హత** | : ఎం.ఎ,ఎల్ఎల్‌బి |
| **తండ్రి** | : పెంటంరాజు, తల్లి సుభద్రమ్మ |
| **భార్య** | : శివరత్నం,జెడ్పీటిసి,జికెవీధి |
| **పిల్లలు** | : ఇద్దరు |
| **స్వగ్రామం** | : కిల్లంకోట గ్రామం, పంచాయితీ, జి.మాడుగులమండలం, అల్లూరి జిల్లా. ప్రస్తుతం ఎస్టీ కమీషన్ సభ్యులు ఉన్నారు. |


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా - 530002. Ph : 0891-2500458, Email : sbi.05016@sbi.co.in.

**స్వాధీనతా ప్రకటన సెక్షన్ 13(4) ప్రకారం**

(Rule 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): యూనిట్ : మెస్సర్స్ కామేశ్వరి ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ వాఘుల రామకృష్ణ**, తండ్రి : వి. జోగారావు, డి.నెం.55-14-30/3, ఫ్లాట్ నెం.36 & 37, సీతమ్మధార, విశాఖపట్నం జిల్లా - 530013. **డైరెక్టర్ : శ్రీమతి వాఘుల కామేశ్వరి,** భర్త : శ్రీ వాఘుల రామకృష్ణ, డి.నెం.55-14-30/3, ఫ్లాట్ నెం.36 & 37, సీతమ్మధార, విశాఖపట్నం జిల్లా - 530013. **శ్రీ వాఘుల రామకృష్ణ,** తండ్రి : వి. జోగారావు, డి.నెం. 50-120-06, ఫ్లాట్ నెం.502, దత్తసాయి రెసిడెన్సీ, ఎన్‌ఇ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం జిల్లా - 530013. **శ్రీమతి వాఘుల కామేశ్వరి,** భర్త : శ్రీ వాఘుల రామకృష్ణ, డి.నెం. 50-120-06, ఫ్లాట్ నెం.502, దత్తసాయి రెసిడెన్సీ, ఎన్‌ఇ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం జిల్లా - 530013. **(MSME CC USUAL CREDIT A/C NO: 40402992669)** వారు **తేది.12.09.2023** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.25,02,581-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల రెండు వేల ఐదు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది: 13.09.2023** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.12-09-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 30-05-2024న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.12.09.2023** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.25,02,581-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల రెండు వేల ఐదు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.13.09.2023** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, విశాఖపట్నం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు - ఎ :** విజయనగరం జిల్లా మరియు విజయనగరం జాయింట్ ఎస్ఆర్ఓ, విజయనగరం రెవెన్యూ మండలం, సారిక గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.230/1 & 230/3 లోని వుడా ఆమోదం పొందిన లేఅవుట్ లోని ఎల్.పి.నెం.39/2016 యొక్క ప్లాట్ నెం.133, 134 & 135 లోని 867.77 చ॥గ॥లు లేదా 728.92 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో గల "వరాహ నగర్ ఫేజ్-1" ఆస్తి. **హద్దులు : మొత్తం హద్దులు : తూర్పు** : సర్వే నెం.231 లోని ఖాళీ స్థలం, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.136 లోని ఖాళీ స్థలం.

**పైన తెలిపిన విస్తీర్ణం మొత్తంలో 48.5 చ॥గ॥లు (40.74 చ॥మీ॥లు) అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణం కలిగినది ఎ-షెడ్యూలు ఆస్తి.**

**షెడ్యూలు - బి :** పైన తెలిపిన "ఎ" షెడ్యూలు ఆస్తి స్థలం మొత్తంలో నిర్మించిన "వినాయగర్ హైట్స్" అను పేరుగల ఆర్‌సిసి స్లాబ్ భవనం క్రింది అంతస్తు నందు 1360 చ॥అ॥లు (కామన్ ఏరియాలు, మెట్లు మరియు సెట్‌బ్యాక్ ఏరియాలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల బి-బ్లాక్ లోని ఆర్‌సిసి నివాస ఫ్లాట్ నెం.104 రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4837/2018, తేది.20.10.2018 ప్రకారం శ్రీ వాఘుల రామకృష్ణ, తండ్రి : వి. జోగారావు గారికి చెందిన బి-షెడ్యూలు ఆస్తి. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

**తేది : 30-05-2024**
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ఎన్డీయే కూటమి ఘన విజయం

## పాడేరులో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు ఆధ్వర్యంలో సంబరాలు



పాడేరు, జూన్4, ప్రభాతవార్త

రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఎన్డీఏ కూటమి ఊహించని రీతిలో అంచనాలకు మించి 13 జిల్లాలలో తెలుగు దేశం పార్టీ జెండా రెపరెపలాడిందనీ అలాగే జనసేన 21 స్థానాలకు గాను 21 స్థానాలు పూర్తిగా క్లీన్ స్వీప్ చేయడం జరిగిందను సైకో పోవాలి సైకిల్ రావాలి అన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు మాట తప్పకుండా ఓటు రూపంలో తెలియ జేశారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు పేర్కొన్నారు. కూటమి ఘన విజయంలో భాగంగా పాడేరు లో టీడీపీ శ్రేణులతో కలిసి కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కూటమి తెలుగుదేశం పార్టీ విజయోత్స వంలో భాగంగా పాడేరు మేజర్ పంచాయితీలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, సీనియర్ నాయకులు వర్తన పిన్నయ్య దొర, బీసీ విభాగం కొణతాల ప్రశాంత్, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో కూటమి విజయానికి జనసేన పార్టీ అధినేత పవన్ శ్రమ, కృషి

## జనసేన పాడేరు ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య



పాడేరు, జూన్4, ప్రభాతవార్త

విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఆలోచన చేసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో స్థాపింపజేయడానికి ఆలోచన చేసిన ఆంధ్ర ప్రజానీ కానికి క్షేత్రస్థాయిలో విశేష కృషి చేస్తూ అలుపెరగకుండా శ్రమించిన కూటమిలో గల భాజపా, తెదేపా, జనసేన పార్టీ కార్యకర్తలందరికి మేము ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని జనసేనపార్టీ పాడేరు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య పేర్కొ న్నారు. జనసేనపార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర క్షేమం కోసం తనను తాను తగ్గిన ప్రజలు నెగ్గాలనే ఒకేఒక్క ఆలోచనతో ఎన్డీఏ కూటమి విజయం అవశ్యకతపై సుదీర్ఘ ప్రణాళిక రచించి జనసేనపార్టీలో క్షేత్రస్థాయి జనసైనికుడు నుంచి ప్రతి ఒక్క వీరమహిళ, నాయ కులదాక తమ సిద్ధాంతాల మర్మాన్ని ఆంధ్రప్రదేశ్, ఈ దేశ జనతాకోసమేననే వాస్తవాన్ని నూరిపోశారు. ఏదైతే రాక్షస పాలనలో అన్నిరంగాల ప్రజలందరూ తమ తమ జీవన ప్రమాణాలను కోల్పోయి, విద్య, వైద్య, ఉద్యోగ కల్పన, ఆర్థిక వృద్ధిలేమి, వంటి అనేక రంగాలను నీరుగార్చి వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి ప్రజాస్వామ్య విలువలను ఊచకోత కోసిన నరకాసుర ప్రభుత్వాన్ని ప్రజలే తగిన శాస్తి చేశారు. ఎలా యెన్స్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఏదైతే నిర్వీర్యం కాబడ్డ రంగాలు ఉన్నాయో వాటిని రాష్ట్ర క్షేమం కోసం తిరిగి పున:ప్రారంభం చేయాల్సిన బాధ్యత తప్పకుండా కూటమి ప్రభుత్వం ప్రథమ కర్తవ్యంగా భావించి చేస్తుంది.సకల జనుల సంక్షేమం కోసం తప్పకుండా కూటమి ప్రభుత్వం తమ కార్యదక్షతను ప్రజలకు అందుబాటులో ఉంచగలదని మేము విశ్వసిస్తున్నాం. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలో ఉన్న కార్యకర్తల నిజాయితీ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ తెగువను, అసలు ఏ పదవితో సంబంధం లేకపోయినా కూడా ఈ దేశ రాజకీయ అనిశ్చితిపై యుద్ధం చేసే యోధులవంటి ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తలకు, మహిళలకు, యావత్ ప్రజానీకానికి మేము ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం.

# పరారీలో ఉన్న అధికారులకు లుకౌట్ నోటీసులు జారీ చేస్తాం

## అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్



అనకాపల్లి/ నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్ అండతో అడ్డగోలుగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడి ఇపుడు దేశం వదిలి పరారు అవుతున్న అధికారుల కు లుకౌట్ నోటీసులు జారీ చేస్తామని అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. మంగళవారం కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ కొంతమంది అధికారులు చట్టాలను అతిక్రమించి అవినీతికి కొమ్ము కాసారని వారిని విడిచి పెట్టే ప్రశక్తి లేదన్నారు. ప్రభుత్వం మారుతుంది, మీరు వైసీపీ నాయకులతో కలిసి చేసిన బాగోతాలు ఇపుడు బయట పడతాయని అన్నారు. అధికార పార్టీ నాయకుల అండతో చట్ట విరుద్ధమైన పనులు చేసిన అధికారులు ఇపుడు తట్టా బుట్టా సర్దుకుంటున్నారని, వాళ్లు ఎక్కడ దాక్కున్నా పట్టుకుని తీసుకువస్తామని అన్నారు. మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని, మహిళా ఓట్లతో అధికారంలోకి వస్తామని వైసీపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారని, నేడు అదే మహిళలు ఛీ కొట్టారని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో వంద రూపాయలు ఇచ్చి తిరిగి వారి నుంచి రెండు వందలు గుంజే జగన్ నైజాన్ని ప్రజలు పసిగట్టారని, అందుకే కసితో ఓటు వేశారని అన్నారు. ఇపుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అన్ని శాఖల అధికారులు ప్రశాంతంగా విధులు చేపట్టవచ్చని అన్నారు. కాగా కూటమి ఏర్పడటానికి, ఘన విజయం సాధించడం వెనుక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు.

# శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న కొణతాల

అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



అనకాపల్లి ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని తెలుగుదేశం. జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కొణ తాల రామకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కొణతాల రామ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంద రూ కూటమి అభ్యర్థులని గెలిపిస్తున్నం దుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ అల్లుడు భీమరశెట్టి రాంకీ, దాడి జై వీర్, బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర, మళ్ళ రాజా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉమ్మడి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వస్తున్నందుకు నూకాంబిక అమ్మవారి పాదాల దగ్గర 116 కొబ్బరి కాయలు కొట్టి ముక్కు తీర్చుకున్నారు. పొలమరశెట్టి సత్యనారాయణ కొణతాల మాధవ్ మల్ల సంతోష్, రాజు, ఎస్.భానుచందర్ (అఖి), జొన్నాడ సురేష్ నంద్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జనసేన దే

## భారీ మెజారిటీతో కొణతాల గెలుపు

అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల పోరులో జనసేన పార్టీ విజయం సాధించింది. కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ వైసీపీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్‌పై 64,429 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఇది అనకాపల్లి ఆల్ టైం రికార్డు. 32 వేల మెజారిటీతో ఇంతవరకూ మాజీమంత్రి దాడి వీరభద్రరావు పేరిట రికార్డు ఉండేది. ఆది నుంచి కూడా ప్రతి రౌండ్‌లో కొణతాల ఆధిక్యాన్ని ప్రదర్శించారు. తెలుగు దేశం పార్టీ శ్రేణులు జిల్లా పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు. అలాగే జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు స్వీట్లు పంచుకుని జై కొణతాల, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. తెలుగు దేశం, బీజేపీ నాయకులు కొణతాలకు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ఓటమి స్వయంకృతాపరాధం గానే చెప్పాలి. మంత్రి అమర్ చేసిన తప్పిదాలు మలసాలకు శాపంగా మారాయి. అలాగే పార్టీ శ్రేణులను కలుపుకుపోవడంలో భరత్ విఫలం చెందారు. కూటమి అభ్యర్థిగా కొణతాలను ప్రకటించినప్పుడు తెలుగు దేశం పార్టీలో కూడా అసంతృప్తి జ్వాలలు రేగాయి. కాని విశేష రాజకీయ అనుభవం ఉన్న కొణతాల తెలివిగా పరిస్థితులు చక్కదిద్దుకున్నారు. తెలుగు దేశం, బీజేపీ శ్రేణులను కలుపుని ప్రచారాలు సాగించారు. ముఖ్యంగా వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించడంలో విజయం సాధించారు.

# పాయకరావుపేట నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోలేను..

## వారికి సేవ చేస్తా : వంగలపూడి అనిత



నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

ఊహించిన విధంగా కొంగు చాపి అడిగినందుకు ఇంత విధంగా ఆదరిస్తారు అనడానికి ఈ ఎన్నికల్లో ఇచ్చిన విజయమే నిదర్శన మని దాన్ని దృష్టిలో ఉంచుకొని పాయకరావుపేట నియోజక వర్గం ప్రజలు రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనని వారికి సేవ చేస్తానని విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో నుంచి 45 వేల పైచిలుకు మెజారిటీ సాధించిన సందర్భంగా కౌంటింగ్ కేంద్రం నుంచి ఆమె మాట్లాడుతూ ఇది తన విజయం కాదని పాయకరావుపేట ప్రజలు జనసేన కార్యకర్తలు వీర మహిళలు టీడీపీ శ్రేణులు బీజేపీ శ్రేణులదని ఇది ఎన్నటికీ మరిచిపోనని ఆమె అన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, భారత ప్రధాని నరేంద్ర మోడీ వీరందరి ఆశీస్సులతో పాయకరావుపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చరిత్రలో నిలిచిపోయే విధంగా పాయకరావుపేట నియోజకవర్గానికి సేవ చేస్తానని ఆమె అన్నారు. తన విజయానికి పనిచేసిన టీడీపీ, జనసేన, బీజేపీ ప్రతి ఒక్క కార్యకర్తకు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో తన విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు.

# సీఎం రమేష్‌ను అభినందించిన తోట నగేష్

నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసి అనూహ్య విజయాన్ని అందుకున్న సీఎం రమేష్‌ను మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ అభినందించారు. ఈ సందర్భం గా తోట నగేష్ మాట్లాడుతూ సీఎం రమేష్ గెలుపుతో జిల్లా అభివృద్ధి జరుగుతుందని జిల్లా ప్రజలు సంపూర్ణంగా విశ్వసించారని, ముఖ్యంగా యువత మీ గెలుపుకు కృషి చేశారని అన్నారు. తోట నగేష్‌తో పాటు నక్కపల్లి మండల పార్టీ నాయకులు కూడా సీఎం రమేష్‌ను అభినందించారు. అలాగే పాయకరావుపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన అనితను కూడా తోట నగేష్ అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధి మీ భుజస్కంధాలపై ప్రజలు పెట్టారని, అందుకే మంచి మెజారిటీతో గెలిపించారని అన్నారు.

# ఎమ్మెల్యే అనిత నివాస గృహం వద్ద కూటమి హంగామా



నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

పాయకరావుపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన వంగలపూడి అనిత స్వగృహం వద్ద కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు హంగామా చేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు వచ్చి ఆమె కు అభినందనలు తెలిపారు. తన గెలుపుకు కృషి చేసిన పార్టీ నాయకులకు అనిత కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్‌పై వ్యతిరేకతకు ఇదే నిదర్శనం

## ఏకపక్ష ఫలితాలను సమీక్షించిన గంటా, సీఎం రమేష్

భీమునిపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



కూటమికి ఏకపక్షంగా వచ్చిన ఎన్నికల ఫలితాల గురించి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్‌లు మం గళవారం సమీక్షించారు. జగన్‌పై ఉన్న కసి, వ్యతి రేకతలు ఫలితాల్లో స్పష్టంగా కనిపించాయని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భీమిలి నియోజకవర్గం నుంచి అనేక మంది నాయకులు, కార్య కర్తలు గంటాను కలిసి అభినందించారు. గంటాను కలిసిన అభినందించిన వారిలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ పి.వి.మాధవ్, ఏపీటీఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి ఉన్నారు.

# కూటమి విజయంపై బీజేపీ సంబరాలు

గాజువాక, జూన్ 4, ప్రభాతవార్త



గాజువాక పంతులు గారి మేడ దగ్గర గల బిజెపి కార్యాలయంలో కూటమి విజయంపై నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావు ఆధ్వర్యంలో మంగళవారం సంబ రాలు చేసుకున్నారు. కేక్ కోసి మిఠాయిలు పంచారు. కేంద్రంలో ప్రదాని మోదీ నాయకత్వంలో రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి నాయకత్వంలో ఎన్.డి.ఏ కూటమి అధికారంలోకి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. అఖండ విజయం చేకూర్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణంరాజు, సిరసపల్లి నూకరాజు, గూటూరు శంకరరావు, సోంబాబు, బొండా యల్లాజీ, శశిధరన్ పిల్లై, బాటా శ్రీను, కట్టా పద్మ, శ్రీదేవి, జిలకర్ర రమణ, భువనేశ్వరి, వెంకటరమణ, పేర్ల సత్యారావు, కిలాని ముసలయ్య, నాగేశ్వరరావు, బొత్స దిలీప్, జగదీష్, సంతోష్, శర్మ, లావణ్య, అనిత, గురప్ప, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సనపల సంబరాలు

## కూటమి గెలుపు పట్ల సనపల ఆనందోత్సవం -వైసీపీ నేతలు ఇక కుర్చీలు మడతపెట్టండి

మాధవధార, జూన్4, ప్రభాతవార్త



వైసీపీ నేతలు ఇక కుర్చీలు మడత పెట్టండి అని 50వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో కూటమి గెలుపు పట్ల 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. ప్రజలు వైసీపీని నమ్మే పరిస్థితిలో లేరని రుజువు అయ్యిం దని, రాష్టంలో నేటి నుంచి రామరాజ్యం మొదలయిందని అన్నారు. ఉత్తర నియోజకవర్గంలో విష్ణు కుమార్ రాజు, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి భరత్ గెలుపు పక్కాగా కనిపించిందని ఇక నుంచి ప్రజలు ప్రశాంతంగా ఎవరి పని వారు చేసుకువచ్చని చంద్రబాబు నాయుడు అభివృద్ధి పట్ల ప్రజలు ముగ్దలు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గంటా శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపిన టీడీపీ, జనసేన శ్రేణులు

నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భారీ విజయం సాధించడంతో పాయ కరావుపేట నియోజకవర్గానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీ నాయకులు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బైరా ఫౌండేషన్ చైర్మన్ దిలీప్ చక్రవర్తి, మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజుతోపాటు మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్లోనూ ఆధిక్యం

నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల ఫలితాల్లో పోస్టల్ బ్యాలెట్లోనూ టీడీపీ అభ్యర్థిని అనితకు పూర్తి ఆధిక్యం లభించింది. నియోజకవర్గం పరిధిలో మొత్తం పోస్టల్ బ్యాలెట్లు 2140 వుండగా, అనితకు 1367 ఓట్లు లభించగా, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులకు 701 ఓట లభించాయి. బహుజన సమాజపార్టీకి 5, కాంగ్రెస్ అభ్యర్థికి 28 ఓట్లు, దళిత బహుజన పార్టీకి 16, జై భారత్ నేషనల్ పార్టీకి 2, ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీకి 1, ఒక ఇండిపెండెంట్‌కు 3 ఓట్లు పోలయ్యాయి.

# అరకు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసిన వైసీపీ

## కూటమి ప్రభంజనంలోనూ గిరా గిరా తిరిగిన ఫ్యాన్





అరకులోయ, జూన్ 4, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి తన స్పష్ట మైన ప్రభంజనాన్ని చూపించింది. 175 స్థానాలకు 164 స్థానాలను కైవసం చేసుకొని సునామి సృష్టిం చగా, కూటమి ప్రభంజనంలో వైసీపీ కొట్టుకు పోయింది. అయితే అరకు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల్లో మాత్రం వైసిపి విజయకేతనం ఎగరవేసి గిరిజన ప్రాంతంలో వైసీపీకి తిరిగి లేదని మరోసారి నిరూపించింది. ఈ దఫా జరిగిన సార్వత్రిక ఎన్ని కలలో అరకు పార్లమెంటు వైసిపి అభ్యర్థి గుమ్మా తనుజారాణి విజయం సాధించగా, ఆ పార్టీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం విజయ కేతనం ఎగురవేశారు. దీంతో ఆ పార్టీ నాయకులు రాష్ట్ర వ్యాప్త ఫలితాలకు నిరాశ చెందినప్పటికీ, అరకు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ గెలవడంతో కొంతవరకు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో ఒకవైపు ఎన్డీఏ కూటమి మొదటి నుండి కని విని ఎరుగని రీతిలో మెజార్టీ సాధిస్తూనే ఉండగా, మరో వైపు అరకు పార్లమెంటు అసెంబ్లీ స్థానాల్లో మాత్రం వైఎస్ఆర్సిపి తన స్థానాలను నిలబెట్టుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. అరకు ఎమ్మెల్యేగా రేగం మత్స్యలింగం 31,877 ఓట్లతో గెలుపొందారు. ఇదిలా ఉండ గా అరకు అసెంబ్లీలో మాత్రం మూడు నాలుగు స్థానాలకు బి.ఎస్.పితో పాటు స్వతంత్ర అభ్యర్థులు పోటీపడ్డారు. మొత్తం రౌండ్‌లు ముగిసేసరికి మూడువ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి వంతల రామన్న నిలవగా, బి.ఎస్.పి అభ్యర్థి లకే రాజారావు నాలుగువ స్థానంలో నిలిచారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో గెలవడంతో అరకులోయ నియోజకవర్గంలో కూటమి నాయకులు, అభిమానులు స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.

# చరిత్ర సృష్టించిన వంగలపూడి అనిత



నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో ఎవరు ఊహించని విధంగా అసెంబ్లీ ఫలితంలో ఊహించని చరిత్ర సృష్టించారు. పాయక రావుపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా 43727 మెజారిటీ సాధించడం గొప్ప చరిత్ర గతంలో కాకర నూకరాజు అనంతరం 2019 ఎన్నికల్లో బాబురావు మెజారిటీలను అధిగమించి ఈ మెజారిటీ సాధించి పాయకరావుపేట నియోజకవర్గంలో వంగలపూడి అనితకు చరిత్ర ఉందని నిరూపించుకున్నారు. ఎవరు ఊహించని విధంగా ఈ మెజారిటీ దక్కడంతో పాయకరావుపేట నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణుల్లో ఊహించిన విధంగా సంబరాల్లో మునిగితేలారు. పలు దేవాలయాల్లో పూజలతో పాటు కేకులు కట్ చేస్తూ మహిళలు పెద్ద ఎత్తున నృత్య ప్రదర్శన చేశారు. అనితమ్మ ఇంటి వద్ద కోలాహాలంగా మారింది. మొదటి రౌండ్ నుండి చివరి పోస్టల్ బ్యాలెట్ వరకు ఎక్కడ తగ్గకుండా మెజారిటీ కొనసాగుతూ వచ్చింది. పాయకరావుపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ సంబరాలు నిర్వహించారు.

# అరకు ఎమ్మెల్యేగా రేగం మత్స్యలింగం విజయం

అరకులోయ, జూన్ 4, ప్రభాతవార్త



అరకు ఎమ్మెల్యేగా వైసీపీ పార్టీ నుండి పోటీ చేసిన రేగం మత్స్యలింగం విజ యం సాధించారు. ఈ మేరకు రిట ర్నింగ్ అధికారి వి.అభిషేక్ రేగం మత్స్యలింగంకు డిక్లరేషన్ పత్రంను అందించారు. కాగా మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో రేగం మత్స్యలింగం తమ సమీప కూటమి (బిజెపి) అభ్యర్థి పాంగి రాజారావుపై 31,877 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. మొదటి రౌండ్ నుండి చివరి రౌండు వరకు రేగం మత్స్యలింగం మెజార్టీ సాధిస్తూనే వచ్చారు. రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి సునామి సృష్టించినప్పటికీ, అరకులో మాత్రం వైసీపీ పార్టీ నుండి పోటీ చేసిన రేగం మత్స్యలింగం విజయం సాధించారు. దీంతో అరకులోయ నియోజకవర్గంలో వైసీపీ పార్టీ నాయకులు, రేగం మత్స్యలింగం అనుచరులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

# చీడిగుమ్మలలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దాడి

గొలుగొండ, జూన్ 4, ప్రభాతవార్త



చీడిగుమ్మల గ్రామంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవిందా కార్యకర్తలపై వైసీపీ దాడి చేసింది. టీడీపీ ముఖ్య కార్యకర్త లంతా మాజీ మంత్రి సిహెచ్ అయ్యన్నపాత్రుడు ఇంటికి వెళ్లేందుకు బయలుదేరగా ఆడవారిపై వైసీపీ కార్యకర్తలు దాడికి దిగారు. దీంతో విష యం తెలుసుకున్న టీడీపీ ముఖ్య నాయకులు అక్కడ చేరుకోవడంతో వారిపై కూడా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో మహిళా కార్యకర్తలను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. గాయపడిన గోవిందు, గణేశులకు ప్రథమ చికిత్స అందిస్తున్నట్లు మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న నర్సీపట్నం డి.ఎస్.పి. గొడవలు జరుగుతుండగానే సంఘటన స్థలము చేరుకొని అదుపు చేసే ప్రయత్నం చేశారు. డి.ఎస్.పి మోహన్‌తో పాటు, సిఐ హరి గోల్కొండ ఎస్సై కృష్ణారావు కృష్ణాదేవిపేట ఎస్సై ఉపేంద్ర సిబ్బందితో చిరుగాములలో పిటికేట్ నిర్వహించారు.

# అనూహ్య ఫలితాలు ఇచ్చిన పద్మనాభం మండల ప్రజలకు టీడీపీ నాయకుల అభినందనలు

భీమునిపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజక వర్గం పద్మనాభం మండలంలో 22 పంచాయితీలకు 21 పంచాయితీలలో మెజారిటీ సాధించామన్నారు. పోలింగు బూత్‌ల వారిగా చూస్తే 45 పోలింగ్ కేంద్రాలకు గాను 42 పోలింగ్ బూత్‌లలో తెలుగుదేశం పార్టీకి అనూహ్య మెజార్టీని అందించిన ప్రజలందరికీ పద్మనాభం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పద్మనాభంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు నేతృత్వంలో టీడీపీ శ్రేణులు జనసైనికులు బీజేపీ కార్యకర్తలు అందరూ సమిష్టిగా కూటమి అభ్యర్థి గెలుపునకు అహర్నిశలు కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ అభ్యర్థి గెలుపుతో పాటు అత్యధిక మెజార్టీ సాధనే లక్ష్యంగా కష్టించి పని చేశారని పేర్కొన్నారు. వైసీపీ రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. అందరూ కృషితో పద్మనాభం మండలంలో 8650 ఓట్లు మెజారిటీ సాధించగా తెలుగు దేశం పాలనను ప్రజలు బలంగా కోరుకున్నారని అనడానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఎంతటి అద్భుత ఫలితాలు అందించిన మండల ప్రజానీకానికి తెలుగుదేశం బీజేపీ జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారు పేర్కొ న్నారు. మండల పార్టీ అధ్యక్షులు కే రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు కే దామోదర్ రావు, మాజీ ఎంపీపీ డి.గోపీబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు కేవీ సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పివి రమణ, ఇతర నాయకులు ఈగల శ్రీరామ్మూర్తి, అప్పలనాయుడు, రమణ, ప్రసాద్ కే.ఏర్రినాయుడు, కే.శ్రీను, పుప్పాల వంశీ పాల్గొన్నారు.

# భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఇసకలపాలెం వాస్తవ్యులు అభినందనలు

భీమునిపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



భీమిలి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలి చిన సందర్భంగా పద్మనాభ మండలం ఇసుకలపాలెం గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పద్మనాభం మండలం పద్మనాభం గ్రామపంచాయితీ లోని శివారు గ్రామమైన ఇసకలపాలెం గ్రామంలో తెలుగుదేశంకు భారీ ఓటు బ్యాంకు నమోదు కావడంతో చాలా సంతోషంతో తెలుగుదేశం నాయకులు గంటా శ్రీనివాసరావును కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల యువమోర్చా అధ్యక్షులు హంస మహేష్‌తో పాటు ఇసుకలపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# అందరి సమిష్టి కృషితో ఎన్నికలు విజయవంతం : జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, జూన్ 4, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఎన్నికల సిబ్బంది అందరూ ఏకత్రాటిపై నడిచి అలు పెరగకుండా విధులు నిర్వర్తించడంతో పాటు అందరూ పరస్పర సహాయ సహకారాలు అందించటంతో అందరి సమన్వయంతో కృషి చేయటం వలన ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. కౌంటింగ్ పూర్తి ఫలితాల ప్రకటన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేశారని తాను కలెక్టర్‌గా జాయిన్ అయినా అతి తక్కువ సమయంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించగలగామంటే అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ముఖ్యంగా రిటర్నింగ్ అధికారులు, అటక అప్పుడు అవసరమైన శిక్షణలో అందిస్తూ చేయటం, జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిస్తా బందోబస్తు ఏర్పాటు చేయటంలో పోలీస్ శాఖ కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ కలెక్టర్ బాధ్యతల స్వీకరించిన అతి కొద్ది సమయంలోనే ఎంత పెద్ద టార్గెట్ ఛేధించడం కలెక్టర్ కృషికి నిదర్శనమని, ఆమె దిశా నిర్దేశం, ఎప్పటికప్పుడు ఒక సూచనలు జారీ చేయటం వల్లనే ఎన్నికలు సక్రమంగా విజయవంతంగా నిర్వహించగలిగామని కలెక్టర్‌ను అభినందించారు.

# బీజేపీ అభ్యర్థుల విజయం పట్ల మాజీ ఎంఎల్‌సి మాధవ్ హర్షం



అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో ఉత్తరాంధ్రలో బీజేపీ తరపున పోటీ చేసి విజయం సాధించిన అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు, ఎచ్చెర్ల నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఎన్.నాగేశ్వరరావులకు మాజీ ఎమ్ఎల్‌సి, ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. అదేవిధంగా అటు కేంద్రంలో మోదీ నేతృత్వంలో విజయం సాధించిన ఎన్డీయే నాయకులకు, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో కూటమిగా పోటీ చేసి విజయం సాధించిన ఎన్డీయే కూటమి నాయకులకు కూడా మాధవ్ అభినందనలు తెలిపారు. ముఖ్యంగా కేంద్రంలోనూ, రాష్ట్రం లోనూ ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధికి అవకాశం కల్పించిన ప్రజలకు కూడా మాధవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# అల్లూరి జిల్లాలో పాడేరు,అరకు అసెంబ్లీలో వైసిపి హవా

## రంపచోడవరం అసెంబ్లీలో కూటమి టిడిపి గెలుపు

పాడేరు,జూన్4,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న పాడేరు,అరకు,రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు,అరకు అసెంబ్లీ స్థానాలను కైవశం చేసుకుని పాడేరు,అరకు ఎమ్మెల్యే పదవులను దక్కించుకోగా రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఊహించని విధంగా కూటిమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మిరియాల శిరీష ఎమ్మెల్యేగా విజయంసాది ంచారు.అల్లూరిసీతారామరాజు జిల్లాలో పాడేరు,అరకు,రంపచోడవరం నియోజక వర్గాలు కంచుకోటగా వైసిపికి ఉండేవి అయితే ఈ ఎన్నికల్లో పాడేరు,అరకు వైసిపి కైవశం చేసుకోగా రంపచోడవరం ఎమ్మెల్యే స్థానాన్ని టిడిపి కైవశం చేసకున్నారు.ఏజెన్సీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టున్న నియోజకవర్గాలు అయితే రంపచోడవరం అసెంబ్లీని టిడిపి కైవశ ం చేసుకోవడంతో వైసిపికి ఊహించని షాక్ తగిలిందనే చెప్పాలి.రాష్ట్రంలో కూటమి ప్రభంజనంలో కూడా పాడేరు,అరకు ఎమ్మెల్యే స్థానాలతో పాటు అరకు ఎంపి స్థానం కూడా వైసిపి గెలుచుకుందంటే వైసిపికి గిరిజన ప్రాంతంలో ఏవిధంగా పట్టు ఉందో తెలుస్తోంది.అల్లూరి జిల్లాలో మూడు నియోజకరవ్గంలో పాడేరు,అరకులో ఫ్యాన్ గాలి వీయగా రంప చోడవరం నియోజకవర్గంలో కూటమి గాలిలో టిడిపి ఘన విజయంసాధించిందనే చెప్పాలి. ఏదిఏమైనా రాష్ట్రంలో కూటమి ప్రభంజనంలో కూడా అరకు ఎంపి,పాడేరు,అరకు ఎమ్మెల్యే పదవులను కైవశం చేసుకుని వైసిపి పట్టును మరో సారి గిరిజన ప్రాంతంలో నిరూపించుకున్నారు.

# పాడేరు ఎమ్మెల్యేగా డిక్లరేషన్ దృవపత్రాన్ని అందుకున్న మత్స్యరాస విశ్వేశ్వరరాజు



పాడేరు,జూన్4,ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో పాడేరు వైసిపి అభ్యర్థి మత్స్సరాస విశ్వేశ్వరరాజు పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందటంతో పాడేరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భావన వైశిష్ట, పరిశీలకులు గజేంద్ర కుమార్ సింగ్ చేతుల మీదుగా ఎమ్మెల్యేగా గెలుపొందిన డిక్లరేషన్ దృవపత్రాన్ని పాడేరు శాసనసభ్యులుగా ఎన్నికైన మత్స్యరాస విశ్వేశ్వరరాజు అందుకున్నారు.

# పాడేరు ఎమ్మెల్యేగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు

## 19,338 ఓట్లు మెజార్టీతో ఘన విజయం - పాడేరులో మూడవ సారి సత్తా చాటిన వైసిపి

పాడేరు,జూన్4,ప్రభాతవార్త



పాడేరు అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు సమీప కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి ఈశ్వరిపై ఘన విజయం సాధించారు.మంగళవారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి,జిల్లా జాయింట్ కలెక్టర్ భావనవిశిష్ట్ ఆధ్వర్యంలో ప్రశాంతం జరిగాయి.పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రారంభం మొదటి రౌండ్ నుంచి 23 రౌండ్ వరకూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు మెజార్టీ కొనసాగిస్తూ భారీ మెజార్టీతో గెలుపొందారు.పాడేరు ఎమ్మెల్యేగా గెలిచిన మత్స్యరాస విశ్వేశ్వ రాజుకు పోస్టల్ ఓట్లతో పాటు 68,170 ఓట్లు రాగా సమీప కూటమి టిడిపి అభ్యర్థి గిడ్డి ఈశ్వరికి పోస్టల్ ఓట్లుతో పాటు 48,832 ఓట్లు పోలయ్యాయి.దీంతో పాడేరు ఎమ్మెల్యేగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు 19,338 ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు.రౌండ్ల వారిగా అభ్యర్థులకు పోలైన వివరాలు ఈవిధంగా ఉన్నాయి.పాడేరు వైసిపి అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు మొదటి రౌండ్‌లో 2949 ఓట్లు రాగా టిడిపి అభ్యర్థికి 2276 ఓట్లు,రెండవ రౌండ్‌లో వైసిపికి 2983 రాగా,టిడిపికి2117 ఓట్లు,మూడవ రౌండ్‌లో 3806ఓట్లు రాగా టిడిపికి 2993 ఓట్లు రాగా,నాల్గవ రౌండ్‌లో 3343 ఓట్లు రాగా టిడిపికి2396 ఓట్లు రాగా 5వ రౌండ్‌లో వైసిపికి 3519 ఓట్లు రాగా టిడిపికి2689 ఓట్లు రాగా,6వ రౌండ్‌లో వైసిపికి 2851 ఓట్లు రాగా టిడిపికి2336 ఓట్లు రాగా,7వ రౌండ్‌లో వైసిపికి 3787 ఓట్లు రాగా,టిడిపికి 3700 ఓట్లురాగా,8వ రౌండ్‌లో వైసిపికి 3855 ఓట్లు రాగా, టిడిపికి 2523 ఓట్లు రాగా,9వ రౌండ్‌లో వైసిపికి 2331 ఓట్లు రాగా,టిడిపికి 2034 ఓట్లు రాగా,10వ రౌండ్‌లో వైసిపికి 2186 ఓట్లు రాగా,టిడిపికి 2181 ఓట్లు రాగా 11వ రౌండ్‌లో వైసిపికి3845 ఓట్లు రాగా,టిడిపికి1572 ఓట్లు రాగా,12వ రౌండ్‌లో వైసిపికి 3365 ఓట్లు రాగా టిడిపికి 1027 ఓట్లు రాగా,13వ రౌండ్‌లో వైసిపికి 2673 ఓట్లు రాగా, టిడిపికి 1027 ఓట్లు రాగా 14వ రౌండ్‌లో వైసిపికి 2808 ఓట్లు రాగా టిడిపికి 2381 ఓట్లు రాగా,15వ రౌండ్‌లో వైసిపికి 4096 ఓట్లురాగా టిడిపికి 1269 ఓట్లు రాగా 16వ రౌండ్‌లో వైసిపికి 2699 ఓట్లు రాగా,1556 ఓట్లు రాగా,17వ రౌండ్‌లో వైసిపికి 2504 ఓట్లురాగా,టిడిపికి 1522 ఓట్లు రాగా,18వ రౌండ్‌లో వైసిపికి 2829 ఓట్లురాగా,టిడిపికి1927 ఓట్లురాగా 19 వ రౌండ్‌లో వైసిపికి 2113 ఓట్లు రాగా,1156 ఓట్లు రాగా,20వ రౌండ్‌లో వైసిపికి 2299 ఓట్లు రాగా,టిడిపికి 3164 ఓట్లురాగా,21వ రౌండ్‌లో వైసిపికి 3036 ఓట్లురాగా టిడిపికి 2816 ఓట్లు రాగా 22వ రౌండ్‌లో వైసిపికి 2081 ఓట్లురాగా టిడిపికి 1649 ఓట్లు రాగా 23వ రౌండ్‌లో వైసిపికి 1405 ఓట్లురాగా,టిడిపికి 554 ఓట్లు పోలయ్యాయి.నోటాకి 1420 ఓట్లురాగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి వంతల సుబ్బారావుకు15935 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 13566 ఓట్లు పోలయ్యాయి.కాంగ్రెస్ రెబల్ అభ్యర్థికి కాంగ్రెస్ అభ్యర్థికంటే ఎక్కువ ఓట్లు పోలు కావడం గమన్హాం.ఏదిఏమైనా రాష్ట్రంలో టిడిపి,బిజెపి,జనసేన కూటమి ప్రభంజనంలో కూడా పాడేరులో వైసిపి జెండా ఎగురవేసింది.

# పలకజీడి సబ్‌సెంటర్ గ్రామాల్లో మెడికల్‌క్యాంపెయినింగ్




కొయ్యూరు, జూన్4, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల యు.చీడిపా లెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంపరిధిలోని పలకజీడి సబ్‌సెంటర్ పరిధిగ్రామాలైన రేవుల కోట, బిల్లపాలెం, ఈదులబంద, తోటచిలక గ్రామాల్లో ఎఎంఒ సత్యనారాయణ, వైద్యాధికారి డా.జయప్రకాష్, వైద్యసిబ్బంది మెడికల్ క్యాంపెయినింగ్ నిర్వహించారు. జ్వరాలకు పరీక్షలు నిర్వహించడంతోపాటు, జనరల్ వ్యాధులను పరీక్షించి చికిత్స అందించారు. అంతేగాక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌వి విజయలక్ష్మి, ఎల్‌టి ఆనంద్, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ఫలితాలలో టిడిపి విజయం

## వైసిపిపై కంటే 9,139 ఓట్లు ఆదిక్యం

రాజవొమ్మంగి/రంపచోడవరం, జూన్ 4, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నేపద్యంలో రంపచోడవరం గురుకుల కళాశాలలో మంగళవారం ఓట్ల లెక్కింపు ఉత్కంఠంగా సాగింది. రంపచోడవరం నియోజకవర్గంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో పాస్‌లేని ఒక్కరినీ లోపలకు అనుమతించలేదు.. అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రానికి పిఓ సూరజ్‌గనోరే, పార్లమెంట్ ఓట్లు లెక్కింపుకు సబ్‌కలెక్టర్ పర్యవేక్షణలో సాగింది, ఒక్కో విడత 20 టేబుల్ వంతున 20 రౌండ్లు లెక్కింపు సాగింది.. తదుపరి కౌంటింగ్‌లో త్రిముఖపోటీ సాగింది. మొదటి రౌండ్‌లో వైసిపి ఓట్లు 3,333 ఓట్లు, టిడిపి 2,859 ఓట్లు, సిపియంకు 734 ఓట్లు వచ్చాయి. రెండో రౌండ్‌లో వైసిపి 3,658 టిడిపిసిపియం ఓట్లు, మూడో రౌండ్‌లో వైసిపి ఓట్లు, టిడిపి ఓట్లు, సిపియం ఓట్లు వచ్చాయి. మూడో రౌండ్‌లో వైసిపి , టిడిపికి 4,487 ఓట్లు, సిపియంకు 888 ఓట్లు, నాలుగో రౌండ్‌లో వైసిపి ఓట్లు 2,885 ఓట్లు, టిడిపి 4,531 ఓట్లు, సిపియం 994 ఓట్లు పోటీసాగింది. ఐదో రౌండ్‌లో వైసిపికి 3,309 ఓట్లు, టిడిపికి 4,716 ఓట్లు సిపియం 687 ఓట్లు వచ్చాయి. ఆరో రౌండ్‌లో టిడిపి 5,201 ఓట్లు, వైసిపికి 2,807 ఓట్లు, సిపియంకు 805 ఓట్లు వచ్చాయి. ఏడో రౌండ్‌లో వైసిపి కి 4233 ఓట్లు,టిడిపికి 4,816 ఓట్లు, సిపియంకు 226 ఓట్లు, ఎనిమిదో రౌండ్‌లో టిడిపికి 3,645 ఓట్లు, వైసిపి కి 3,607 ఓట్లు, సిపియం 1,029 ఓట్లు,తొమ్మిదో రౌండ్‌లో వైసిపికి 3,030 ఓట్లు, టిడిపికి 2,424 ఓట్లు, సిపియంకు 700 ఓట్లు, పదో రౌండ్‌లో వైసిపి 3,699 ఓట్లు,టిడిపికి 3418 ఓట్లు, సిపియంకు 1,070 ఓట్లు. పదకొండో రౌండ్‌లో వైసిపికి 3,729 ఓట్లు, టిడిపికి 4,666 ఓట్లు, సిపియం కు 397 ఓట్లు వచ్చాయి. 12 రౌండ్‌లో టిడిపికి 5,146 ఓట్లు, వైసిపి 3,413 ఓట్లు, సిపియం 386 ఓట్లు, 13 రౌండ్‌లో వైసిపికి 4,318 ఓట్లు, టిడిపికు 4,975 ఓట్లు, సిపియంకు 326 ఓట్లు, 14 రౌండ్‌లో టిడిపి 5,178 ఓట్లు, వైసిపి 5,648 ఓట్లు, సిపియంకు 753 ఓట్లు వచ్చాయి. 15 రౌండ్‌లో వైసిపికి 5,632 ఓట్లు, టిడిపికు 4,354 ఓట్లు, సిపియం 887 ఓట్లు, 16 రౌండ్‌లో వైసిపికి 5,315 ఓట్లు, టిడిపి కి 5272 ఓట్లు,సిపియంకు 1,905 ఓట్లు, 17 రౌండ్‌లో వైసిపికి 4,353 ఓట్లు, టిడిపికి 4,987 ఓట్లు, సిపియంకు 1,537 ఓట్లు, 18 రౌండ్‌లో టిడిపికు 5,022 ఓట్లు, వైసిపికి 4,221 ఓట్లు, సిపియం 1,469 ఓట్లు, 19 రౌండ్‌లో టిడిపికి 3,288 ఓట్లు, వైసిపికి 4,314 ఓట్లు, సిపియం 2,366 ఓట్లు, 20 రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి టిడిపి అభ్యర్థి మిరియాల శిరీషాదేవికి 90,087 ఓట్లు,వైసిపి అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మికి 80,948 ఓట్లు, సిపియం అభ్యర్థి లోతా రామారావుకు 21,265 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి శిరీషాదేవికి 9,139 ఓట్లు మెజార్టీతోవైసిపి అభ్యర్థి ధనలక్ష్మిపై గెలుపొందారు.

# గాజువాక టిడిపి అభ్యర్థి పల్లాకు ఏపీలోనే అత్యధిక మెజార్టీ

## మంత్రి అమర్‌నాథ్‌పై 95,235 ఓట్ల మెజార్టీతో గెలుపు - సి.యం.జగన్ రికార్డును బ్రేక్ చేసిన పల్లా - సంబరాలలో కూటమి శ్రేణలు - గాజువాక ప్రజలకు ఋణపడి ఉంటా - గాజువాక కూటమి అభ్యర్థి పల్లా



గాజువాక,జూన్4,ప్రభాతవార్త

గాజువాక జనసేన, బిజెపి, తేదేపా కూటమి అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఈ ఎన్నికలలో సంచలనం నమోదు చేసారు. ఏకంగా 95వేల 235 ఓట్ల మెజార్టీతో రాష్ట్ర చరిత్రలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రత్యర్థి రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ పై 95వేల235 ఓట్ల మెజార్టీతో గెలుపును సొంతం చేసుకున్నారు. నగరంలోని ఏ యులో మంగళవారం జరిగిన 2024సార్వత్రిక ఎన్నికలల లెక్కింపులో మొదటి రౌండ్ నుంచి అధిఖ్యం ప్రదర్శిస్తూ చివరకు విజయాన్ని సొంతం చేసుకున్నారు. 2019 ఎన్నికలలో పులివెందులలో 90వేల 110ఓట్లు సాధించిన జగన్ రికార్డును పల్లా బ్రేక్ చేసాడు. 2014ఎన్నికలలో గాజువాక నుంచి తెదేపా ఎమ్మెల్యేగా గెలిచిన పల్లా శ్రీనివాసరావు, 2019 ఎన్నికలలో ఓటమి చెందారు. మొదటినుంచి తేదేపాలోనే కొనసాగుతూ గాజువాక ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతీ సమస్య పరిష్కారంలో పాలు పంచుకుం టూ, పోరాటాతో ఉద్యమిస్తూ గాజువాక ప్రజలకు దగ్గరయ్యారు. వైకాపా అధిస్థానం పల్లా ఆస్తులను ద్వంసం చేసి, ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన మొక్కఓని దీక్షతో పార్టీ బలోపేతానికి, గాజువాక ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిషలు పాటుపడుతు, ప్రజలకు దగ్గరయ్యారు. ఉక్కు ప్రవేటీకరణ విషయంలో వారం రోజులు నిరాహార దీక్షకు దిగి ఉక్కు నిర్వాసితులకు, కార్మికులకు అండగా నిలిచారు. ఉక్కు కార్మిక సంఘాల పిలుపు మేరకు ప్రతీ పోరాటంలో ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేసారు. గంగవరం పోర్టు నిర్వాసితులకు అండగా ఉంటూ గంగవరం పోర్టు యాజమాన్యంతో చర్చలు జరిపి నిర్వాసితుల డిమాం డ్‌లను నెరవేర్చడంతో సఫలీకృతమైయ్యారు. దీంతో పల్లానే సరైన అభ్యర్థి అని తలచిన గాజువాక ప్రజలు భారీ విజయాన్ని అందించారు. నియోజకవర్గంలో ఉక్కు, గంగవరం నిర్వాసితులు అధికంగా ఉన్నారు. అంతేకాకుండా కాపు సామాజిక వర్గం, యాదవ సామాజిక వర్గం, గవర సామాజిక వర్గం అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో పల్లా గతంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటర్లు ఘన విజయాన్ని అందించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి భారీ విజయం అందించిన ఓటర్లకు, గాజువాక ప్రజలకు కృతజ్ఞతలను తెలుపుతూ జనసేన, బిజేపి, తేదేపా సంబరాలు చేసుకున్నాయి. ఈ సంధర్భంగా గెలుపొందిన పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను గాజువాక ప్రజలకు ఎప్పటికి ఋణపడి ఉంటానని రాష్ట్ర చరిత్రలోనే నిలిచిపోయేలా తనకు విజయాన్ని అందించిన గాజువాక ప్రజలకు కృతజ్ఞతలను,ధన్యవాదాలను తెలిపారు. గాజువాక అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడతానని,గాజువాక ప్రజల హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించుకుంటానని, తనపై ఇప్పటిలాగే అభిమానాన్ని, ఆదరణను చూపాలని గాజువాక ప్రజలను కోరారు.


# కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు



ప్రభాతవార , విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...



సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....



ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత ్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి–అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

# సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..





విశాఖపట్నం, ప్రభాతవార్త

దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని ఆంశ)కు అంకితం.

### ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం. 108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం. ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహాలను ప్రదక్షిణాల ద్వారా చేరుకొనవచ్చును. ఈ దేవాలయంలో విగ్రహాలకు కుల, సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.



### చరిత్ర...

ఎన్.ప్రహ్లాద శాస్త్రి (అమృతఆనంద నాథ సరస్వతి), 2007లో దేవీపురాన్ని స్థాపించాడు. దేవీపురంలో సహ్రక్షి మేరు ఆలయం నిర్మాణం 1985లో ప్రారంభమైంది. ఈ దేవాలయం పూర్తియై మొదటి కుంభాభిషేకం హిందూమత సంప్రదాయం ప్రకారం 1994లో జరిగింది. పన్నెండవ వార్షికోత్సవం ఫిబ్రవరి 2007లో జరిగింది. దేవీపురం స్థాపకుడు ప్రహ్లాద శాస్త్రి మాజీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, అణు భౌతిక శాస్త్రవేత్తగా ముంబైలో ఉన్న టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో 23 సంవత్సరాల కెరీర్ వదిలి 1983లో దేవీపురం ఆలయ పని ఆరంభించారు. అతను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు.

# రంపచోడవరంలో 15 యేళ్ళ తరువాత టిడిపి విజయ కేతనం

రంపచోడవరం/ రాజవొమ్మంగి, జూన్ 4, ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అసెంబ్లీ ఎన్నికల్లో 15 సం.లు తరువాత టిడిపి విజయకేతనం ఎగురవేసింది. 20 రౌండ్ల లెక్కింపులో టిడిపి అభ్యర్థికి పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 90,087 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మికి 80,948 ఓట్లు వచ్చాయి. టిడిపి 9,139 ఓట్లు మెజార్టీతో మిరియాల శిరీషాదేవి గెలుపొందారు. ఇతరులకు 10,936 ఓట్లు వచ్చాయి. రాజవొమ్మంగి మండలం అనంతగిరి గ్రామంలో అంగన్‌వాడీ వర్కరుగా పనిచేస్తూ ఉద్యోగాన్ని వదిలి రాజకీయంలో అడుగెట్టి అతితక్కువ కాలంలో ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగింది. ఇదే మండలానికి చెంది సిపియం అభ్యర్థి లోతా రామారావుకు 21,265 ఓట్లు సాదించారు. నోటాకు 7,249 ఓట్లు, పోస్టల్‌లో 20 నోటా ఓట్లు వచ్చాయి. అరకు యంపి అభ్యర్థికి వైసిపికి 8,197 ఓట్లు మెజార్టీ రంపచోడవరం నియోజకవర్గ ఎన్నికల్లో అరకు యంపి అభ్యర్థుల ఓట్ల లెక్కింపులో వైసిపి అభ్యర్థి గుమ్మ తనూజారాణికి 83,963 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 75,766 ఓట్లు వచ్చాయి. సిపియం అభ్యర్థి అప్పలనరస పాచపెంటకు 24,547 ఓట్లు సాదించారు. వైసిపి అభ్యర్ధిరి 8,197 ఓట్లు మెజార్టీని సాదించారు. ఇతరులకు పదిమందికి 11,598 ఓట్లు వచ్చాయి, నోటాకు 7122 ఓట్లు నమోదు అయ్యాయి.

# అందుబాటులోకి మెన్ ఆఫ్ ప్లాటినం క్రికెట్ గేమ్ డే స్టైల్ ప్లే బుక్

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

కొత్త క్రికెట్ సీజన్ సందర్భంగా ఇష్టమైన జట్టుకు మద్దతు తెలుపుతున్న వేళ, తాజా మెన్ ఆఫ్ ప్లాటినం కలెక్షన్ నుంచి స్టేట్‌మెంట్ పీస్‌లతో గేమ్ డే రూపాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవచ్చని ప్లాటినంకి సంబంధించిన సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచలోని అత్యంత విలువైన అరుదైన లోహాలలో ప్లాటినం లభిస్తుంద న్నారు. సొగసైన చైన్‌లు బోల్డ్ రిస్ట్‌వేర్ నుంచి స్టేట్‌మెంట్ రింగ్‌ల వరకు, ప్లాటినం జ్యువెలరీ పీస్ లు మీ రూపాన్ని ఆధునిక సొగసుతో అండర్ స్టేటెడ్ ఆకర్షణతో పెంచుతాయన్నారు. మెన్ ప్లాటినం నుంచి స్టేట్‌మెంట్ పీస్ లతో గేమ్ రోజున ఒక స్టైలిస్ స్టేట్‌మెంట్ చేయాలని క్రికెట్ పట్ల ఉన్న అభిరుచిని, నిష్కళంకమైన శైలిని ప్రతిబింబిస్తూ మెటల్ అరుదైన విలువైనతను ప్రదర్శిస్తుందన్నారు. మెన్ ఆఫ్ ప్లాటినం తాజా కలెక్షన్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉందన్నారు. ఈ క్రికెట్ సీజన్‌లో మీకు ఇష్టమైన జట్టుతో మీరు వున్నవేళ, ఖచ్చితంగా మిమ్మల్నీ ప్రత్యేకంగా నిలబెట్టే కొన్ని స్టేట్‌మెంట్ పీస్‌లు ఉన్నాయని మరిన్ని వివరాలకు మెన్ ఆఫ్ ప్లాటినం వెబ్సైట్‌ను సందర్శించాలని కోరారు.

# కూటమి సునామి..

## కొట్టుకుపోయిన వైసీపీ - సైకిల్ జోరుకు ఫ్యాన్‌కుదేలు - మంత్రులు సైతం ఓటమి - జిల్లాలో అన్నిస్థానాలు ఎన్‌డీఏవే

విశాఖపట్నం,జూన్4 ప్రభాతవార్త

విశాఖజిల్లాలో ఎన్‌డీఏ కూటమి సునామీ సృష్టించింది ఈ సునామీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తుడుచుపెట్టకుపోయింది. జిల్లాలోని ఆరు నియోజవర్గాల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారు. ఆ నియోజవర్గాలలో వైసీపీ అభ్యర్థులు కూటమి అభ్యర్థుల చేతుల్లో ఘోర పరాజయాన్ని చవి చూశారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజృంభణ కొనసాగింది. తెలుగేదేశం జనసేన బీజేపీ కూటమి మేజిక్ ఫిగర్‌ను దాటేసింది. అధికారం చేపట్టేందుకు 88 సీట్లు అవసరం కాగా, మూడు పార్టీలు కలిసి 124స్థానాల్లో విజయం సాధించాయి. టీడీపీ ఒంటరిగానే 100 స్థానాల్లో విజయం సాధించాయి. జనసేన 21స్థానాల్లో, బీజేపి 8, స్థానాల్లో విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ ఓట్ల లెక్కింపులో ఎన్డీయే కూటమి భారీ ఆధిక్యంతో దూసుకుపోతోంది. మొత్తం 25 స్థానాల్లో టీడీపీ 16,బీజేపీ3, జనసేన 2 స్థానాల్లో అధిక్యంలో ఉన్నాయి. వైకాపా 4 స్థానాల్లో ముందజలో ఉంది. కూటమి అభ్యర్థుల్లో చాలా మంది 2 లక్షలకు పైగా అధిక్యంతో దూసుకెళ్తున్నారు. ఇప్పటివరకూ వెలువడిన ఫలితాల ప్రకారం విశాఖపట్నం టీడీపీ అభ్యర్థి మతుకుమిల్లి భరత్ తన సమీప వైకాపా అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిపై 5,04247 ఓట్ల అధిక్యంలో దూసుకెళ్తున్నారు. అనకాపల్లి బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ తన సమీప వైకాపా అభ్యర్థిపై 2,96,530 ఓట్ల అధిక్యంలో కొనసాగుతున్నారు.

### ఏపీ ఎన్నికల ఫలితాలు..

ఏపీ ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించింది. 175 లో ఏకంగా 166చోట్ల విజయదుందుభి మోగించింది. మరో వైపు టీడీపీ సొంతగానే 130కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఆపార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు 2014,2019,2024 ఎన్నికల్లో వరుసగా గెలిచారు.

### టీడీపీలో హ్యాట్రిక్ వీరులు వీళ్లే...

### విశాఖపట్నం పార్లమెంట్, అసెంబ్లీలు మెజార్టీలు....

గాజువాక..టీడీపీ పల్లాశ్రీనివాస్ 95235 ఓట్ల మెజార్టీ, భీమిలీ ..గంటా శ్రీనివాస్ 92401 ఓట్ల మెజార్టీ , తూర్పు నియోజవర్గం టీడీపీ వెలగపూడి రామకృష్ణబాబు 70877 ఓట్ల మెజార్టీ, పశ్చిమ నియోజవర్గం టీడీపీ గణబాబు 35184 ఓట్ల మెజార్టీ, ఉత్తర నియోజవర్గం బీజేపీ విష్ణుకుమార్‌రాజు 47534 ఓట్ల మెజార్టీ, దక్షిణ నియోజవర్గం జనసేన వంశీకృష్ణ 64594 ఓట్ల మెజార్టీ, ఎస్‌కోట నియోజవర్గం టీడీపీ లలితకుమారి 38790 ఓట్ల మెజార్టీ, విశాఖపట్నం టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ 5,04247 ఓట్ల భారీ మెజారిటీ వచ్చింది. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ.

# ప్రజాసేవకునికే పట్టం

## ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన ఎన్ఇఆర్ - హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు



రణస్థలం, జూన్ 4, ప్రభాతవార్త

కులం బలం ఉంటేనే రాజకీయాల్లో రాణిస్తాం లేదంటే రాజకీయాలు చేయలేమన్న చరిత్రను ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన నడుకుదిటి ఈశ్వరరావు తిరగరాశారు. రాజకీయాలు చేయాలంటే ఉండాల్సింది కుల బలం కాదని ప్రజాసేవే మార్గమని ఆయన నిరూపించారు. గత పదేళ్లుగా ఆయన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ చేసిన సేవలే ఆయన్ను ఈరోజు ఎమ్మెల్యేగా నిలబెట్టాయి.

**కానరాని కుల ప్రస్తావన..**

ఎచ్చెర్ల నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గమే రాజకీయాలను శాషిస్తుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. నియోజకవర్గం జనరల్‌కు కేటాయించడంతో ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన వారే ఎమ్మెల్యేగా పోటీ చేయాలే తప్పా మిగిలిన కులాల వారు పోటీ చేయాలంటే వెనుకంజ వేసేవారు. అటువంటి నియోజకవర్గంలో ఈసారి కమ్మ సామాజిక వర్గానికి చెందిన నడుకుదిటి ఈశ్వరరావు కాపు సామాజికి వర్గానికి చెందిన గొర్లె కిరణ్‌కుమార్‌తో తలపడ్డారు. మంగళవారం వెలువడిన ఎని ్నకల ఫలితాలు అటు కాపు సామాజిక వర్గాన్ని, ఇటు రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్య పరిచాయి. ఈ ఫలితాల్లో ఎన్ఇఆర్ ఘన విజయం సాధించడంతో కుల ప్రస్తావన కానరాకుండా పోయింది. ఇక ఈరోజుల్లో కుల రాజకీయాలు చెల్లుపోయాయని ప్రజలకు ఎవరు సేవ చేస్తే వారికే ప్రజలు పదవులు కట్టబెడతారని ఎన్ఇఆర్ నిరూపించారు.

**ఎన్ఇఆర్ విజయం పట్ల హర్షం..**

ప్రజాసేవకుడైన ఎన్ఇఆర్ ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్లుగా స్థానికంగా ఉంటూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఎన్ఇఆర్ ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# బొబ్బిలి రాజు ఘనవిజయం

## ఆయన నిరీక్షణే విజయానికి సోపానం - ఘన విజయంతో బేబి -2004 నుంచి రాజకీయ అరంగేట్రం -ఆయన త్యాగదనమే బొబ్బిలి ప్రజలు బ్రహ్మరథం -ప్రజా తీర్పుకు అందరు ఒక్కటే -ఘనవిజయంతో బొబ్బిలిలో సంబరాలు

బొబ్బిలి, జూన్ 4, ప్రభాతవార్త



ప్రజాతీర్పుకు అందరు తలవంచవల సిందే మనం చేకార్యక్రమాలుపై ప్రజలు కన్నేసి ఉంటారని ఈఎన్నికలు చెబు తున్నాయి.అక్కడ డబ్బు కాదు పార్టీ యొక్క కార్యకళాపాలపై ప్రజలు నిశితంగా పరివేక్షిస్థారన్నది ఈఎన్నికలు తీరే తెలుస్తుంది .బొబ్బిలి రాజవంశంలో చిన్నవాడు అయన ఆర్‌విఎస్‌కెకె రంగా రావు (బేబినాయన) రాజ కుటుంబంలో పుట్టినా ఏనాడు భేషజాలకు పోకుండా బేబినాయన ఆబాల గోపాలకు నోటిలో నాలుకవలకు కనుసన్ననతో ఇట్టే ఆకుట్టకున్న మనస ్థత్వంగా ఉన్న ప్రవర్తించే బేబినాయనకు సుధీర్గ నిటూర్పుతో ఒక్కసారి బ్రహ్మాథం ఎక్కించడంతో రాష్ట్రచరిత్రలో రాజకుంటుబీకులకు ఇంత ప్రాముఖ్యం ఉందాఅన్న సందేహం కలగకమానదు.2004లో ఎన్నికల సమయంలో ఆయన ఎన్నికలలో పాల్గోనే వయసు లేక యువరాజుగా మిగిలిపోయి బొబ్బిలి రాజులు పూర్వచరిత్రిపైఆయన తన పూర్వీకులు, తాతలు యొక్క ఆచారవ్యవహారాలు భావిభారత పౌరులకు తెలియ జేయువిదంగా బొబ్బిలొఇ కోటనుతీర్చిద్ది పూర్వవైభవం సంసకృతి ఉట్టిపడేవిదంగా ఆనేక రాజ కార్యక్రమాలుచేసి పూర్వరాజులు ఇలా ఉండేవారా అన్న సందేహం కలిగేది. ప్రస్తుతం 2004లో బేబి నాయన యువకుడు రాజకీయం పూర్తిగా సమర్ధుడు కాదని, ప్రభుత్వ నిభందన ప్రకారం 18సంవత్సరాలు నిండకపోవడంతో తన అన్న సుజయకృష్ణరంగారావుకు ఎట్టం కట్టేఅందకు అలుపెరుగని రాజకీయ చతురతో మబ్బులలో వచ్చే చంద్రుడు వలే అన్న గెలుపు తన గెలుపుగా బావించి పట్టం కట్టించడంలో కీలకపాత్ర వహించాడు.నాటినుంచి నేటివరకు అడిగినవాడికి తన చేతిలో లేదనక అన్నదాన వస్త్రదానం, అనేక ఆర్ధిక సమస్యలుకు నేను ఉన్నాను నేను చేస్తానూఅనే మాటతప్ప ఇచ్చినమాట నిబెట్టుకున్నసవ్యచాచిగా వ్యవహ రించిన వ్యకత్వం. తనదైన శైలిలో ఎవరికి నొప్పించక తానొవ్వక పనిచేసి చూపించేవ్యక్తి బేబినాయన అనడంలో సందేహంలేదు.ప్రస్తతం సుదీర్గరాజకీయ చరిత్ర ఉన్న వివిద పార్టీలలో పనిచేసిన శంబంగి వెంకటచినఅప్పలనాయుడు పై 48వేల ఓట్లు మెజార్టీతో గెలిచి బొబ్బిలి పులై గాడ్రించు చున్నాడు. ఈయనకు చంద్రబాబుఃయుడు సమిత స్థానం కల్పించాలని బొబ్బిలి ప్రజలు కొరుచున్నారు.

**గెలుపు నాదేఅన్న బావోద్వేగంకు లోనైన బేబినాయన**

గెలుపు మీదే అన్నసందేహంతో అన్న సుజయకృష్ణ రంగారావుతో ఆనందబాష్పాలతో కూడిన ఆలింగనం చేసుకొని ప్రజల మస్సును దొచుకొన్నారు. ఇద్దరు అన్నదము ్మలలను చేసి బొబ్బిలి ప్రజలుఆహా ఇది అన్నదమ్ముల అనుబందం అని ప్రత్యేకంగా ప్రసంశించారు. ప్రజలు ఇచ్చిన ఈఘణ విజయాన్నితన జీవితంలో రాజఠీవి ఉట్టిపడేలా పరిపాలన సాగిస్థారని కొరుకొందామం..

# క్వీన్ స్వీప్...!

విజయనగరం, జూన్ 4, ప్రభాతవార్తప్రతినిధి

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు...కూడిన కూటమి అభ్యర్థులను అందలమెక్కిస్తూ అధికార వైసీపీ అభ్యర్థులను అంథకారంలోకి నెట్టేశారు...ఉమ్మడి విజయనగరం జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాలను కూడా కూటమి అభ్యర్థులు గెలుచుకున్నారు. అధికార వైసీపీకి ఈ రెండు జిల్లాల్లో కనీసం ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ స్థానం కూడా దక్కలేదు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అదితి గజపతి రాజు తన సమీప అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామిపై విజయం సాధించారు. అలాగే, నెల్లిమర్ల నుంచి జనసేన అభ్యర్థిని లోకం మాధవి వైసీపీ అభ్యర్థి బడ్డుకొండ అప్పల నాయుడుపై గెలుపొందారు. ఎస్.కోట నుంచి కోళ్ళ లలిత కుమారి తన సమీప వైసీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాస్‌పై, బొబ్బిలి నుంచి బేబీ నాయన వైసీపీ అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పల నాయుడుపై, పార్వతీపురం నుంచి బోనెల విజయ చంద్ర తన సమీప వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావుపై, సాలూరులో గుమ్మిడి సంధ్యారాణి డిప్యూటీ సీఎం, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్న దొరపై, కురుపాం నుంచి పాముల పుష్పశ్రీ వాణిపై కూటమి అభ్యర్థిని తోయక జగదీశ్వరి, చీపురుపల్లిలో కిమిడి కళా వెంకట్రావు మంత్రి బొత్స సత్యనారాయణపై, గజపతినగరం నుంచి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తన సమీప వైసీపీ అభ్యర్థి బొత్స అప్పల నరసయ్యపై గెలుపొందారు. అలాగే, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు వైసీపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌పై విజయకేతనం ఎగురవేశారు.


**శ్రీకాకుళం జిల్లాలో...!.**

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కూడా ప్రజలు అనూహ్యామైన తీర్పునిచ్చారు. ఈ జిల్లాలో కూడా కూటమి అభ్యర్థులు అనూహ్యమైన విజయం సాధించారు. అధికార వైసీపీకి కనీసం ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ నియోజకవర్గం కూడా దక్కలేదు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గొండు శంకర్ తన సమీప వైసీపీ అభ్యర్థి, మంత్రి ధర్మాన ప్రసాదరావుపై విజయం సాధించారు. ఇచ్ఛాపురం నుంచి బెందాళం అశోక్ వైసీపీ అభ్యర్థి పిరియా విజయపై గెలుపొందారు. టెక్కలిలో కూటమి అభ్యర్థి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన సమీప వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌పై, పలాసలో కూటమి అభ్యర్థిని గౌతు శిరీష వైసీపీ అభ్యర్థి, మంత్రి సీదిరి అప్పల రాజుపై గెలుపొందారు. అలాగే, నరసన్నపేట నుంచి బగ్గు రమణమూర్తి వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌పై, పాతపట్నంలో కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు వైసీపీ అభ్యర్థిని రెడ్డి శాంతిపై, ఆమదాలవలస నియోజకవర్గం నుంచి కూన రవికుమార్ తన సమీప వైసీపీ అభ్యర్థి, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌పై విజయం సాధించారు. రాజాం నియోజకవర్గం నుంచి కోండ్రు మురళి వైసీపీ అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌పై, పాలకొండలో జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ తన సమీప వైసీపీ అభ్యర్థిని విశ్వాసరాయి కళావతిపై, ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి నడికుదిటి ఈశ్వరరావు వైసీపీ అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్‌పై విజయం సాధించారు. అలాగే, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన సమీప వైసీపీ అభ్యర్థి పేరాడ తిలక్‌పై భారీ మెజార్టీతో గెలుపొందారు.

**మంత్రుల ఓటమి...!.**

ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మంత్రులు ఓటమి పాలయ్యారు. కనీసం ఒక్కరంటే ఒక్క మంత్రి కూడా గెలుపొందలేదు. విజయనగరం జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్నదొర, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పల రాజు పరాజయం పాలయ్యారు.అలాగే, విజయనగరం జిల్లాకు చెందిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, శ్రీకాకుళం జిల్లాకు చెందిన స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు కూడా పరాభవం తప్పలేదు...!.

# అదితి భారీ విజయం...!



విజయనగరం, జూన్ 4, ప్రభాతవార్తప్రతినిధి

జిల్లా కేంద్రమైన విజయనగరం శాసనసభా నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు తన సమీప వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిపై అనూహ్యమైన విజయం సాధించారు. గెలుపు ఎవరిదైనా ఎడ్జ్‌లోనే ఉంటుందన్న అంచనాలను తారుమారు చేస్తూ ఆమె భారీ మెజార్టీ సాధించి విజయాన్ని కైవసం చేసుకున్నారు. జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో ఏ అభ్యర్థికీ రాని మెజార్టీ సాధించి ఆమె అందర్నీ విస్మయపర్చారు..దీంతో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. బంగ్లాలో పండుగ వాతావరణం నెలకొంది. నిరాడంబరంగానే టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణ సంచా కాల్చడంతో పాటు మిఠాయిలతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలు అదితికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కాగా అదితి గజపతి రాజు మంగళవారం సాయంత్రం అధికారికంగా సంబంధిత అధికారుల నుంచి గెలుపొందిన ధృవీకరణ పత్రం కూడా అందుకున్నారు.



# సంధ్యారాణి ఘన విజయం

సాలూరు, జూన్ 4, ప్రభాతవార్త

సాలూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశంపార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన గుమ్మడి సంద్యారాణి తన సమీప అభ్యర్థి పీడిక రాజన్నదొరపై గెలుపొందారు. తెలుగుదేశం పార్టీని మొదటి నుంచి ఆమె ఒక సైన్యంలా నడిపిస్తూ వైసీపీ ప్రభుత్వ పాలనలో చేసిన తప్పులను ఎండగడుతూ ప్రజలలో పార్టీ క్యాడర్ నిలబెడుతూ ఆమె చేసిన కష్టానికి ఫలితంగా ఈ రోజు ఎమ్మెల్యేగా సుమారు 14 వేల ఓట్లు జారీ మెజరిటీ సాధించి తన సత్తాను చాటారు. వైసీపీ సీనియర్ లీడర్లది ప్రజలు ఇచ్చిన ఈ తీర్పుతో ఓవర్ కాన్ఫడెన్స్ అని తేలిపోయింది.

# నెల్లిమర్లలో కూటమి అభ్యర్థి నాగమాధవి ఘన విజయం

## నియోజకవర్గంలో సంబరాలు



నెల్లిమర్ల, జూన్ 4, ప్రభాతవార్త

నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా టీడీపీ,జనసేన, బిజేపీ కూటమి అభ్యర్థి, జనసేన నాయకురాలు లోకం నాగమాధవి ఘన విజయం సాధించారు. ఈమె తన సమీప ప్రత్యర్థి వైసీపీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుపై 39,720 ఓట్లు మెజారిటీతో విజయం సాధించి చరిత్ర సృష్టించారు. తొలి నుంచి లెక్కింపులో అన్ని రౌండ్లలోను ఈమె అధిక్యత కనబరిచారు. ఈమెకు 38,801 ఓట్లు మెజారిటీతో పాటు పోస్టల్ బ్యాలెట్‌లో 817 ఓట్లు మెజారిటీ, సర్వీసు ఓట్లలలో 102 మెజారిటీ లభించింది. ఈమెకు మొత్తంగా ఒక లక్షా 8 వేల 23 ఓట్లు రాగా, ప్రత్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడుకు 69,222 ఓట్లు లభించాయి. పోస్టల్ బ్యాలెట్లలలో ఈమెకు 1419 ఓట్లు రాగా, బడ్డుకొండకు 602 మాత్రమే వచ్చాయి. అలాగే సర్వీసు ఓట్లలలో నాగమాధవికి 177 ఓట్లు రాగా, బడ్డుకొండకు 75 ఓట్లు లభించాయి. మొత్తానికి ఈమె విజయాన్ని సొంతం చేసుకున్నారు. విద్యావేత్త, పారిశ్రామిక వేత్త అయిన లోకం నాగమాధవి 2019 ఎన్నికలకు ముందే రాజకీయ రంగంలో అరంగేట్రం చేశారు. ఆ ఎన్నికల్లో జనసేన తరపున స్వతంత్రంగా పోటీ చేసి కేవలం 7,630 ఓట్లుకు పరిమితమయ్యారు. అయినప్పటికీ పట్టు వదలకుండా ఈ సారి మళ్ళీ అదే జనసేన పార్టీ తరపున టిక్కెట్‌ను ఆశించిన పొత్తుల్లో భాగంగా నెల్లిమర్ల టిక్కెట్టును సొంతం చేసుకున్నారు. ఒక పక్క జనసేనతో పాటు టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమన్వం చేసుకుంటూ ప్రచార కార్యక్రమాల ద్వారా తీవ్రంగా కృషి చేశారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన ప్రజల్లో ఆమె ప్రత్యేకత సాధించారు. నాగమాధవి విజయంతో అటు జనసేనతో పాటు ఇటు ఆమెకు మద్దతు ఇచ్చిన తెలుగుదేశం బీజేపీ పార్టీ క్యాడర్‌లో ఉత్సాహం పెల్లుబుకుతోంది. ఆమె విజయం సాధించారన్న వార్త తెలిసి పార్టీ నాయకులు లెక్కింపు కేంద్రాలను పరిసరాలకు చేరుకుని శుభాకాంక్షలు చెప్పేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నించారు.

**నియోజకవర్గం సమస్యలపై అవగాహన ...**

ఆమె రాజకీయ రంగంలో అడుగుపెట్టి ఎమ్మెల్యే టిక్కెట్టు కోసం ప్రయత్నిస్తూనే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవడంలో సఫలీకృతులయ్యారు. సమస్యలను అవగాహన చేసుకుని పరిష్కారాలకు కూడా ప్రణాళికలు తయారు చేసుకున్నారు. ఈ క్రమంలో ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందడంతో సమస్యలు పరిష్కారంతో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఈమె విజయనగరం వాసి అయినప్పటికీ ఆమె పూర్వీకులు నెల్లిమర్ల మండలం పెదబూరడ పేట గ్రామానికి చెందిన వారు. తరువాత కాలంలో ఆమె కుటుంబీకులు విజయనగరం వలస వచ్చి స్థిరపడ్డారు. ఈమె 1983-85 కాలంలో విజయనగరంలో ఇంటర్మీడియట్, 1985-89 కాలంలో ఆంధ్రయూనివర్సిటీలో కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేశారు. అనంతరం 1989లో అమెరికా వెళ్ళి 1989-92 కాలంలో కంప్యూటర్‌లో ఎం.ఎస్ పూర్తి చేసి ఉద్యోగ రీత్య అక్కడే స్థిరపడ్డారు. 2002 తరువాత తిరిగి స్వస్థలం విజయనగరం చేరుకుని భోగాపురం ప్రాంతంలో మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాల, మిరాకిల్ సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించి వందలాది మందికి అటు ఉద్యోగ అవకాశాలు, ఇటు విద్యావకాశాలు కల్పించారు. ఆంధ్రా యూనివర్సిటీలో చదివిన కాలంలో సహ విద్యార్థి లోకం ప్రసాద్‌ను ఇష్టపడి వివాహమాడారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# మన్యం జిల్లాలో సునామీ సృష్టించిన కూటమి అభ్యర్థులు

పార్వతీపురం, జూన్ 4, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లాకి సంబందించి నాలుగు నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థులుగా టీడీపీ నుంచి ముగ్గురు జనసేన నుంచి ఒకరిని నిలబెట్టింది. పార్వతీపురంలో వైసీపీ తరపున అలజంగి జోగారావుకి 58,618, తెలుగుదేశం తరపున బోనెల విజయ్‌చంద్రకి 81,988 ఓట్లు పోలవగా టీడీపీ అభ్యర్థి విజయ్‌చంద్ర మొదటి రౌండు నుంచి అదిపత్యాన్ని ప్రదరిస్తూ తన సమీప వైసీపీ అభ్యర్థిపై సుమారు 23వేల ఓట్ల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. సాలూరు దేశం అభ్యర్థి గుమ్మడి సంద్యారాణికి 78,872 ఓట్లు పోలవ్వగా వైసీపీ నుంచి పీడిక రాజన్నదొరకి 65,814 ఓట్లు పోలయ్యాయి. తెలుగుదేశం అభ్యర్థి గుమ్మడి సంద్యారాణి సుమారు 13 వేలు ఓట్లతో గెలుపొందారు. కురుపాంలో వైపీపీ తరపున పాముల పుష్పశ్రీవాణికి 59,260 ఓట్లు పోలవ్వగా తెలుగుదేశం తరపున తోయక జగదీశ్వరికి 81,185 ఓట్లు పోలయ్యాయి. జగదీశ్వరి తన సమీప వైసీపీ అభ్యర్థిపై దాదాపు 21 వేల ఓట్లతో గెలుపొందారు. పాలకొండలో వైసీపీ తరపున విశ్వరాయకళావతికి 34,604 ఓట్లు పోలవ్వగా, జనసేనపార్టీ తరపున జయకృష్ణకి 41,558 ఓట్లు పోలయ్యాయి. జైకృష్ణ తన సమీప వైసీపీ అభ్యర్థిపై 6.900 ఓట్లుతో గెలుపొందారు. కూటమి అభ్యర్థులు విజయం ఢంకా మోగించారు. ఇందులో మూడు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు ఉండగా పాలకొండ నియోజవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి గెలుపొందారు. విశేషమేమిటంటే కురుపాం, సాలూరు, అభ్యర్థులు డిప్యూటీ సీఎంగా పనిచేసిన అనుభవం ఉన్న ఓటమిని చవిచూడక తప్పలేదు. ఏదిఏమైనా వైసీపీ అభ్యర్థుల అతి విశ్వాసమే వారి ఓటమికి కారణమైంది. ప్రజా వ్యతిరేకత ఇంత తీవ్రంగా ఎదర్కోవాల్సి వస్తుందని కానీ, ఇంత ఘోరమైన ఓటమిని తాము చూవిచూస్తామని గాని అనుకోలేదని అభ్యర్థులు అంటున్నారు. ప్రజల నాడిని పట్టుకోవడంలో తాము ఎందుకు బోల్తాపడ్డామని తమలో తామే అంతర్మధనం పడుతున్నారు. ప్రజల మాత్రం తాము అనుకున్నదే చేశామని వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పామని అనుకుంటున్నారు. ఇదంతా చూస్తే ప్రజలు సంక్షేమం కన్నా అభివృద్ధి ఓటు వేశారని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

# కురుపాంలో ఘన విజయం సాధించిన జగదీశ్వరి



కురుపాం, జూన్ 4, ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి తోయక జగదీశ్వరి అత్యధిక మెజారిటీతో కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంగళవారం ఓట్లు లెక్కింపులో ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణిపై 21,926 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. తోయక జగదీశ్వరికి 81,186 ఓట్ల రాగా వైసీపీ అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణికి 59,260 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి జగదీశ్వరికి మొదటి రౌండు నుంచి అదిపత్యం కొనసాగిస్తూనే వచ్చారు. మొత్తం 20 రౌండ్లలలో ఓట్ల లెక్కింపు జరిగింది. మొదటి రౌండ్ నుంచి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి జగదీశ్వరికి మెజారిటీ వస్తూనే ఉంది. ఇలా జగదీశ్వరికి మొదటి 1,2 రౌండ్లలో 16వందల పైచిలుకుగా ఓట్లు అదిపత్యం రాగా ప్రతి రౌండ్‌కు వెయ్యి ఓట్లకు పైబడి మోజారిటీ రావడం జరిగింది. ఇలా 30 రౌండ్లకు గాను 21,926 ఓట్లు మెజారిటీతో ఆమె గెలుపొందారు.

**కురుపాంలో మూడు దశాబ్దాల తరువాత టీడీపీ జెండా..**

కురుపాం కాంగ్రెస్‌కే పట్టుగా ఉండే ఈ నియోజకవర్గంలో 1994లో అప్పటి నాగూరు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా ఉన్న నిమ్మక జయరాజు గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్ జెండా ఎగురుతూ అనంతరం వైసీపీ వచ్చిన తరువాత వైసీపీ జెండా కురుపాంలో ఎగరవేశారు. 30 ఏళ్ళ తరువాత 2024 జరిగిన ఎన్నికలలో టీడీపీ జెండా ఎగరవేయడం టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకొంటున్నారు. ఈ గెలుపునకి పూర్తి బాధ్యతలు వహించిన వైరుచర్ల వీరేష్‌దేవ్ తన సాయి శక్తుల గెలుపునకి కృషి చేశారు. నియోజకవర్గంలో గల ఐదు మండలాల నాయకులకు ఒక తాటిపైకి తీసుకొచ్చి, జగదీశ్వరి గెలుపునకు సర్వశక్తులకు కృషి చేశారు. జగదీశ్వరి గెలుపుతో కురుపాం కోటలో విరేశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకొన్నారు.

# ఎస్.కోట కూటమి ఎమ్మెల్యేగా కోళ్ల భారీ విజయం

శృంగవరపుకోట, జూన్ 4, ప్రభాతవార్త



జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బిజేపీ కూటమి దుమ్మురేపింది. ఇందులో భాగంగా ఎస్.కోట నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్యేగా కోళ్ళ లలితకుమారి బారీ విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావుపై కోళ్ళ ఘన విజయం సాధించారు. కోళ్లకు 1,06,766 లక్షల ఓట్లు రాగా కడుబండికి 69,728 వేల ఓట్లు వచ్చాయి. మొత్తం 37,037 ఓట్లు మెజారిటీతో కోళ్ళ విజయం సాధించారు. మొత్తం 20 రౌండబ్లలలో కోళ్ళ అధిక్యంలోనే కొనసాగారు. ఎస్.కోట నియోజకవరం నుంచి కోళ్ళ 2009, 2014 ప్రస్తుతం 2024లతో కలిపి మొత్తం మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక కోళ్ళ గెలుపుతో టీడీపీకు కంచుకోట అయిన ఎస్.కోట నియోజకవర్గం మళ్ళీ వశమైంది. కోళ్ళ కుటుంబానికి ఎస్.కోట నియోజకవర్గం ప్రజలు మరోకసారి పట్టం కట్టారు.

**కూటమి శ్రేణులు వేడుకలు...**

ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్యేగా కోళ్ళ ఘన విజయం సాధించడంతో కూటమి శ్రేణులు బారీగా వేడుకలు జరుపుకొన్నారు. మండలంలోని ఎస్.కోట పట్టణంలో అలాగే దాదాపు అన్ని గ్రామాల్లో కూటమి శ్రేణులు విజయోత్సవ ర్యాలీలతో పాటు బారీ ఎత్తున మందుగుండు సామాగ్రి కాల్చారు, అలాగే భారీగా కేక్‌లు, కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# ప్రజలందరికీ రుణపడి ఉంటా: టీడీపీ ఎమ్మెల్యే బోనెల



బలిజిపేట, జూన్ 4, ప్రభాతవార్త

మండలంలో జరగే సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో టీడీపీ అభ్యర్థి బోనెల విజయ్‌చంద్ర ఘన విజయం సాధించారు. వైఎస్సార్‌సిపి అభ్యర్థి అలజంగి జోగారావుపై పలు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో ఊహించినటువంటి తెలుగుదేశం త్సూనామీ విజయాన్ని అందరిలో ఆనంద సంబరాల్లో తెలియాడుతూ మండలస్థాయిలో గ్రామాల్లో విజయఢంకా మొగించడంపై ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బోనెల విజయ్‌చంద్ర మాట్లడుతూ అందరికీ నేను రుణపడి ఉంటానని మీ అందరికీ అందుబాటులో ఉంటానని నాకు అందించిన ఈ విసయానికి మీ అందరికీ అంకితం చేస్తానని ప్రతికా ముఖంగా తెలియజేశారు.

# చరిత్రను తిరగరాసిన కళా వెంకట్రావు

చీపురుపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



ఉత్కంఠ భరితంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన కిమిడి కళావెంకట్రావు తన ప్రత్యర్థి మాజీ మంత్రి బొత్ససత్యనారాయణపైన 11,634ఓట్ల మెజారిటీతో ఘన విజయాన్ని సాధించారు. కళావెంకటరావు గెలుపుతో చీపురుపల్లి నియోజకవర్గ ప్రదాన కేంద్రంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా తెలుగుదేశం శ్రేణులు ఘనవిజయం ఉత్సవాలు జరుపుకొన్నారు. విజయనగరం జిల్లా కేంద్రంలో మంగళవారం నాడు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి స్థానికంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు అభిమానులు కూడా ఫలితాల కోసం ఎదురు చూస్తూ మంగళవారం సాయంత్రం ఫలితాలు ్రకటించడం గానే బాణా సంచాలను కాల్చి, ఉత్సవాలు జరుపుకొన్నారు. ఈ ఎన్నికల్లో కళా వెంకట్రావుకు 87,083 ఓట్లు పోలవ్వగా, మాజీ మంత్రి బొత ్స సత్యనారాయణ వైఎస్సార్ అభ్యర్థికి 11,634 ఓట్లు పోలయ్యాయి. స్థానిక తెలుగుదేశం నాయకులు కిమిడి నాగార్జున, గద్దెబాబూరావు, కె.త్రిమూర్తులరాజు, రౌతు కాము నాయుడు, రామచంద్రుడు, మహిళా ప్రతినిధులు, తదితర పార్టీ నాయకులు అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చీపురుపల్లి మూడు రోడ్ల జంక్షన్ వద్ద దేశంపార్టీ అభిమానులు, జనసేన పార్టీ బిజెపి అభిమానులు మిఠాయిలు పంచుకుని కూటమి గెలుపుపట్ల హర్షం వ్యక్తం చేశారు.

# బేబినాయన గెలుపుతో మిన్నంటిన సంబరాలు

రామభద్రపురం, జూన్ 4, ప్రభాతవార్త



బొబ్బిలినియోజకవర్గంలో ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో బొబ్బిలి ఎమ్మెల్యేగా బేబినాయన ఘన విజయం సాధించారు. అందులో మండలంలో టీడీపీ కార్యాలయంలో కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. బాణా సాంచాలు కాల్చారు. ఏప విజయోత్సవ కార్యక్రమం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాక కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం మేజర్ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, స్వీట్లు పంచి పెట్టారు.

# టీడీపీ వైపే మొగ్గు చూపిన ప్రజలు



మక్కువ, జూన్ 4, ప్రభాతవార్త

టీడీపీ అభ్యర్థి గుమ్మడి సంద్యారాణి సొంత మండలం అయిన మక్కువ మండలంలో తొలిసారిగా తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో అదిపత్యం చోటుచేసుకుంది. మక్కువ మండలం నుంచి ప్రతిసారి రాజన్నదొరకు అదిత్యం ఇవ్వగా తొలిసారి మండలంలోని మొత్తం 53 పోలింగ్ కేంద్రాలలో 292 ఓట్ల అధిక్యంతో సంద్యారాణిని మండల ప్రజలు గెలిపించుకున్నారు. సంద్యారాణి పలుమార్లు ఓటమి పాలైనప్పటికీ సంద్యారాణికి మండల రపజలు విజయం అందించారని పలువురు టీడీపీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావునాయుడు ఇంటి వద్ద పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున విజయోత్సవాలు జరుపుకొన్నారు.

# భారీ మెజార్టీతో గెలుపొందిన టీడీపీ అభ్యర్థిని కోళ్లకు ఘన స్వాగతం

లక్కవపుకోట, జూన్ 4, ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ జనసేన ఉమ్మడి పార్టీ అభ్యర్థి కోళ్ళలలితకుమారి వైసీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావుపై 37, 038 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. దీంతో టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, జనసేన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గజపతినగరంలో కూటమి అభ్యర్థి శ్రీనివాస్ విజయకేతనం

## 25వేల ఓట్ల మెజార్టీతో విజయదుందుభి -పోటీ చేసిన తొలిసారే ఎమ్మెల్యే కిరీటం కైవశం -కొనసాగిన కుటుంబ వారసత్వం

గజపతినగరం, జూన్ 4, ప్రభాతవార్త



గజపతినగరం అసెంబ్లీ స్థానాన్ని ఎన్‌డిఎ కూటమి కైవశం చేసుకుంది. ఇక్కడి నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన కొండపల్లి శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి , వైకాపా అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్యపై 25,301 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం పోలైన 1,77,612 ఓట్లలో కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్‌కు 98,051 ఓట్లు రాగా, వైకాపా అభ్యర్థి బొత ్స అప్పలనర ్సయ్యకు 72,750 ఓట్లు వచ్చాయి. అలాగే కాంగ్రెస్ అబ్యర్థి డాల శ్రీనివాసరావుకు 1315 ఓట్లు, నోటాకు మూడో అత్యధికంగా 3729 ఓట్లు వచ్చాయి. విజయనగరం లెండి ఇంజినీరింగ్ కళాశాలలో గజపతినగరం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ రిటర్నింగ్ అధికారి , ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ ఆధ్వర ్యంలో మంగళవారం జరిగింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమయింది. ఈ రౌండ్‌లో 1300 ఓట్లు ఆధిక్యత కొండపల్లి శ్రీనివాస్ సాధించారు. ఆ తర్వాత జరిగిన ఇవిఎం ఓట్ల లెక్కింపులోనూ కొండపల్లి శ్రీనివాస్ హవా కొనసాగింది. 20 రౌండ్లు గా లెక్కించిన ఈ ప్రక్రియలో ప్రతి రౌండ్‌లోనూ కొండపల్లి శ్రీనివాస్ మెజార్టీ పెరుగుతూ వచ్చింది.

**అరంగేట్రంలోనే అదరగొట్టాడు...**

రాజకీయ అరంగేట్రంలోనే యువ నాయకుడు కొండపల్లి శ్రీనివాస్ భారీ విజయంతో అదరగొట్టాడు. రాజకీయాల్లో ఆరితేరిన బొత్స అప్పలనర్సయ్యపై శ్రీనివాస్ విజయం సాధించడం నియోజక వర్గంలో సర్వత్రా చర్చనీయాంశమయింది.మాజీ ఎంపీ కొండపల్లి పైడితల్లి నాయుడు మనుమడు మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు తనయుడిగా రాజకీయాల్లోనికి వచ్చిన కొండపల్లి శ్రీనివాస్ తొలి ప్రయత్నంలోనే అసెంబ్లీలోనికి అడుగు పెట్టడం అదృష్టంగా చెబుతున్నారు. నియోజక వర్గ రాజకీయాలపై రెండు నెలల్లోనే పట్టు సాధించి తన దైన మార్క్ విజయాన్ని సాధించారు. అయితే కొండపల్లి శ్రీనివాస్ నియోజక వర్గ ప్రజల ఆశలను ఏ మేరకు నెరవేరుస్తారో చూడాలి.

**కూటమి శ్రేణుల్లో సంబరాలు**

కాగా విజయం పై కూటమి శ్రేణుల్లో సబరాలు మిన్నంటాయి. విజయనగరంలో కొండపల్లి శ్రీనివాస్ స్వగృహం వద్ద ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శ్రీనివాస్‌కు మిఠాయిలు తినిపించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలుతెలిపారు. మందుగుండు సామగ్రి పేల్చారు. అలాగే జనసేన రాష్ట్ర పిఏసి కమిటి సభ్యురాలు పడాల అరుణ ఇంటి వద్ద, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఈశ్వరరావు ఇంటి వద్ద మిఠాయిలు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు

# టీడీపీ గెలుపునకు కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జూన్ 4, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి విజయానికి సహకరించిన ప్రతి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ, ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో భారీ సంఖ్యలో విజయం సాధించడంతో ఆయన మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో ముచ్చటించి విజయోత్సవాలు జరుపుకున్నారు. అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడులు భారీ మెజార్టీతో గెలుపొందడంతో టెక్కలి నియోజకవర్గం నలుమూలల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో చేరుకుని అచ్చెన్నాయుడుకు మిఠాయిలు తినిపించి, కార్యకర్తలకు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు నమ్మి భారీ మెజార్టీతో గెలిపించిన టెక్కలి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం కోటబొమ్మాళి పార్టీ కార్యాలయం నుంచి టెక్కలి పార్టీ కార్యాలయంనకు టీడీపీ శ్రేణులు, అభిమానులతో ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, పూజారి శైలజ, గొండు లక్ష్మణరావు, కర్రి అప్పారావు, ఎస్.శ్రీనివాస్, తంగుడు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# టెక్కలిలో అచ్చెన్న హ్యాట్రిక్

## 32,900 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు - సంతబొమ్మాళిలో చెక్కు చెదరని కింజరాపు కోట



సంతబొమ్మాళి, జూన్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర మొత్తం ఎదురు చూసిన టెక్కలి నియోజకవర్గంలో కింజరాపు అచ్చెన్నాయుడు వరుసగా మూడోసారి విజయ దుందుభి మోగించి హ్యాట్రిక్ సాధించారు. ఈసారి ఎన్నికల్లో అచ్చెన్నాయుడు తన సమీప ప్రత్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌పై 32,900 పైచిలుకు ఓట్లుతో భారీ మెజార్టీ సాధించారు. గడచిన రెండు సార్లు 2014, 2019 ఎన్నికల్లో వరుసగా 8వేలు పైచిలుకు ఓట్లు మెజార్టీ సాధించిన అచ్చెన్నాయుడు ఈసారి వచ్చిన సునామిలో ఏకంగా 33వేలు ఓట్లు మెజార్టీ సాధించడం విశేషం. టెక్కలి నియోజకవర్గంకు సంబంధించి నాలుగు మండలాల్లో నందిగాం, టెక్కలి మండలాలు వైసీపీకి పట్టు ఉండగా సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలు తెదేపాకు అనుకూలంగా ఉండేవి. ఓట్లు లెక్కింపు ప్రక్రియలో మొదటి రౌండ్ నందిగాం నుంచి మొదలు కాగా మొదటి రౌండ్ నుంచి అచ్చెన్నాయుడుకు మెజార్టీ రావడం ఆరంభమైంది. ఈ విధంగా నందిగాం మండలం ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యేసరికి దాదాపు 3వేల పైచిలుకు ఓట్లు మెజార్టీ టీడీపీ అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడుకు వచ్చాయి. ఇక టెక్కలి మండలం విషయానికి వస్తే నందిగాంలో మొదలైన మెజార్టీ ఈ మండలంలో కూడా కొనసాగింది. ఈ మండలం ఓట్లు లెక్కింపు ముగిసే సమయానికి దాదాపు 10వేలకు పైగా మెజార్టీ రావడంతో అప్పటికే అచ్చెన్న విజయం ఖాయమని టీడీపీ శ్రేణులు అంతా సంబరాలలో మునిగిపోయారు. ఇకపోతే కింజరాపు కుటుంబానికి కంచుకోటగా ఉన్న సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లో అచ్చెన్నాయుడుకి దాదాపు 23వేల ఓట్లు మెజార్టీ రావడంతో టెక్కలిలో అచ్చెన్న హ్యాట్రిక్ విజయంతో రికార్డు సృష్టించారు. అచ్చెన్నాయుడు విజయంతో టీడీపీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. కొల్లిపాడు, సంతబొమ్మాళి, నౌపడ, డీజీపురం, టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాంలలో పెద్దఎత్తున తెలుగు తమ్ముళ్లు సంబరాల్లో మునిగిపోయారు.

# సాధారణ వ్యక్తి నుంచి శాసనసభ్యుడిగా ఎదిగిన ఎంజీఆర్

## 27వేల పైచిలుకు ఓట్లతో భారీ విజయాన్ని అందుకున్న మామిడి -టెక్కెట్ సాధించడంతోనే విజయాన్ని కైవసం చేసుకున్న మామిడి



కొత్తూరు, జూన్ 4, ప్రభాతవార్త

మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన మామిడి గోవిందరావు జూన్ 4వ తేదీ మంగళవారం వెలువడిన ఫలితాల్లో పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 27వేల పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు. ఒక సాధారణ కుటుంబం నుంచి తెదేపాలోకి వచ్చి పార్టీ అభివృద్ధి కోసం దశాబ్ద కాలం పాటు పని చేసిన వైనం ఆయనది. ఈ దశాబ్ద కాలంలో నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గంలో సొంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ఎంజీఆర్‌కే దక్కింది. శుభ అశుభ కార్యక్రమాలతో పాటు పేదింటి పిల్లల విద్యాభివృద్ధికి అలాగే అనేక గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. కరోనా సమయంలో ప్రజలకు ఎంజీఆర్ అందించిన సేవలు మరువరానివి. వీటన్నింటితో పాటు దశాబ్ద కాలం పాటు మామిడి చేసిన సామాజికసేవలు అనేకం. ఇటువంటి తరుణంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిగా పోటీ చేసేందుకు ముందుకు వచ్చిన నేపథ్యంలో స్థానిక తెదేపా నాయకులతో ఆయనకు ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురయ్యాయో పాఠకులకు తెల్సిందే. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ఇబ్బందులను ఎదుర్కొని నిలబడ్డారు. అభ్యర్థి ఎంపికలో పార్టీ హైకమాండ్ నుంచి ఎన్ని రకాల సర్వేలు చేపట్టినా చివరకు టికెట్ సాధించడంలో సఫలీకృతమయ్యాడు. అనంతరం బరిలో నిలిచిన ఎంజీఆర్ నియోజకవర్గంలోని తెదేపా గ్రూపు రాజకీయాలను కొంత మేర చెక్‌పెట్టి తెదేపా నేతలను సమన్వయ పర్చడంతో పాటు జనసేన, బిజెపి నేతల మద్ధతును కూడగట్టుకున్నారు. వీటితో పాటు నియోజకవర్గ వైకాపా పార్టీలో నేతల మధ్య ఉన్న కుమ్ములాటలు, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాలు వెరశి పాతపట్నంలో నియోజకవర్గంలో తెదేపా ఎమ్మెల్యేగా గెలుపొంది పాగా వేయడం విశేషం. ఇది ఓ సామాన్యుడి విజయంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో కూడా అధిక్యతను సాధించి ఆయన విజయ తీరాలకు చేరారు. ఇదిలా ఉండగా 2019 ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించిన రెడ్డి శాంతి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందడంతో ఢిల్లీ నుంచి గల్లీకి వచ్చిన రెడ్డి శాంతమ్మ తిరిగి గల్లీ నుంచి ఢిల్లీకి వెళ్లిపోతారా? లేదా? అని నియోజకవర్గంలో వదంతులు ఊపందుకున్నాయని పలువురు రాజకీయ పరిశీలకులు చెబుతున్నట్లు తెలుస్తోంది.

# గ్రంథాలయాల్లో ఆటల పోటీలు

సంతబొమ్మాళి, జూన్ 4, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలోని సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం పలు రకాల పోటీలు నిర్వహించారు. సంతబొమ్మాళిలో గ్రంథాలయ అధికారి రామకృష్ణ విద్యార్థులకు రంగవల్లికలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నౌపడ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రూపావతి విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి రుమాలు పోటీలు నిర్వహించారు.



# క్వీన్ స్వీప్...నిమ్మక జయకృష్ణ సునామి



వీరఘట్టం, జూన్ 4, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం కూటమి తరపున జనసేనపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న నిమ్మక జయకృష్ణ మంగళవారం వెలువడిన ఫలితాల్లో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి సునామీని సృష్టించారు. జయకృష్ణ మెజార్టీలో రికార్డు సృష్టించి వైకాపా పార్టీ గుండెల్లో పెను తుఫాన్ సృష్టించారు. 13,291 ఓట్ల మెజార్టీతో తన సమీపం అభ్యర్థి వైసీపీ తరపున రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన విశ్వసరాయి కళావతిపై రికార్డుస్థాయిలో మెజార్టీని కైవసం చేసుకుని నియోజకవర్గం షేక్ అయ్యేలా అందరి దృష్టిని ఆకర్షించారు. జయకృష్ణకు 75,208 ఓట్లు రాగా కళావతికి 61,917 ఓట్లు వచ్చాయి. గతంలో రెండు పర్యాయాలు కళావతిపై జయకృష్ణ పరాజయం పొందినప్పటికీ మొక్కవోని ధైర్యంతో అహర్నిశలు శ్రమించి నియోజకవర్గాన్ని చుట్టిముట్టి అందరి సహకారాన్ని మూట కట్టుకున్నారు. ముందుగా టీడీపీ టిక్కెట్ ఆశించినప్పటికీ పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీకి కేటాయించడంతో పెద్దల సహకారంతో పవన్ కళ్యాణ్ అండదండలతో జనసేన పార్టీ తరపున టిక్కెట్‌ను సంపాదించారు. లేటుగా ప్రచారాన్ని ప్రారంభించినప్పటికీ అందుకు ధీటుగా ముందుకు దూసుకుపోయి అందరి మన్ననలు అందుకున్నారు. ఈయన తండ్రి స్వర్గీయ నిమ్మక గోపాలరావు గతంలో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసి అందరివాడిగా ఈ నియోజకవర్గంలో మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన జయకృష్ణకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. అతి తక్కువ కాలంలోనే తన సోదరుడు తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ సహకారంతో అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగారు. జనసేన పార్టీ తరపున జనసైనికులు, తెలుగుదేశం కార్యకర్తలు, బిజెపి నాయకులు అహర్నిశలు శ్రమించి జయకృష్ణ గెలుపుకు ఎంతగానో కృషి చేశారు. ఈ నియోజకవర్గంలో గతంలో గెలుపొందిన అభ్యర్థులు సాధించిన మెజార్టీ కంటే రికార్డు స్థాయిలో నిమ్మక జయకృష్ణ మెజార్టీని సాధించి తన సత్తా చాటుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఎంత తీవ్రమైన వ్యతిరేకతతో ప్రజలు ఉన్నారో అనడానికి ఈ ఫలితాలే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. ఎమ్మెల్యేగా జయకృష్ణ హయాంలో పాలకొండ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రజలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన ఈ నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపించాలని పలువురు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

**ఎమ్మెల్యేగా ఎన్నికైన జయకృష్ణకు అభినందనల వెల్లువ:**

మొట్టమొదటిసారిగా రికార్డు స్థాయిలో మెజార్టీని సాధించి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్న నిమ్మక జయకృష్ణకు ఈ ప్రాంత ప్రజలు అభినందనలతో ముంచెత్తారు. యువకుడు, విద్యావంతుడు అయిన జయకృష్ణ ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఈ ప్రాంతానికి ఎంతో వన్నె తెచ్చినట్లు అయిందని వారు ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు పొన్నాడ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బల్ల హరిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిసర్ల వెంకటరమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, పార్టీ నాయకులు పప్పల మహేష్, తూముల రమేష్, మత్స వెంకటరమణ, బబ్బాది ఫకీరునాయుడు, శశిభూషణరావు, చింత ఉమామహేశ్వరరావు, తదితరులు జయకృష్ణను అభినందనలతో ముంచెత్తారు.

# ఆముదాలవలసను అందాల నగరంగా తీర్చిదిద్దుతా : కూటమి ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, జూన్ 4, ప్రభాతవార్త

ఆముదాలవలస నియోజకవర్గాన్ని అందాల నగరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మంగళవారం ఫలితాలు వెలువడడంతో ఎమ్మెల్యేగా నన్ను 33188 మెజార్టీతో పాటు పోస్టల్ బ్యాలెట్ 3100 పైబడి ఓట్లు వచ్చాయని నన్ను గెలిపించిన నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకుంటానని రవికుమార్ అన్నారు. మంగళవారం ఫలితాలు వెలువడిన అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ గతంలో 2014 ఎన్నికల్లో నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. ప్రజలకు అవసరమైన హౌసింగ్ కాలనీ, రహదారులు, త్రాగునీరుతో పాటు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తన ధ్యేయమని అన్నారు. గత టీడీపీ హయాంలో ప్రతి గ్రామానికి రహదారులు కల్పించిన ఘనత తనదేనని అన్నారు. ప్రజలు నా మీద నమ్మకంతో ఓట్లు వేశారని నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళ్తానని తెలిపారు. గత వైకాపా హయాంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. వైకాపా హయాంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడిందని తెలిపారు. వైకాపా రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగిందని వివరించారు. కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని నిరుద్యోగులకు మరెన్నో ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. నన్ను గెలిపించిన ప్రజలందరికీ రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# నాటి వార్త... నేటి నిజం

## ఓడిపోతారని ముందే తేల్చేసిన వార్త

వీరఘట్టం, జూన్ 4, ప్రభాతవార్త

ఎన్నికలకు ముందే మే 6వ తేదీన పాలకొండలో కళావతికి ఎదురుగాలి... వైకాపా కార్యకర్తల్లో నిస్తేజం అనే వార్తను ప్రభాతవార్త ప్రచురించడం జరిగింది. అనాటి వార్త నేడు నిజమైంది. వైకాపా పార్టీ తరపున పాలకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, కూటమి తరపున జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిమ్మక జయకృష్ణ పోటీ చేసి 13,292 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయ దుందుభి మోగించారు. కళావతికి ప్రజల పట్ల, కాపు సామాజికవర్గం పట్ల ఆమె తీరు ఎండగడుతూ అనాడే 'వార్త' దినపత్రికలో పొందుపర్చడమైంది. వారే నేడు వెను తిరిగి ఆమెకు వ్యతిరేకంగా ఓటు వేసే స్థాయికి వచ్చారంటే ఆమె తీరు ఈ ఫలితాల్లో వెల్లడైనట్లుంది. ఆమె హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నట్లు ప్రజలు గుర్తించి ఆమెకు వ్యతిరేకంగా ఓటు వేశారన్నది స్పష్టం తెలుస్తోంది. నిన్నటి వరకు గెలుస్తామన్న ధీమాతో ఉన్న కళావతికి ఎన్నికల ఫలితాలు ఆమెకు ఒక చెంప పెట్టుగానే భావించవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# టీడీపీకి జన ప్రభంజనం

## రవికుమార్‌కు రికార్డు స్థాయి మెజార్టీ

ఆముదాలవలస, జూన్ 4, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడిన నేపథ్యంలో టీడీపీ జన ప్రభంజనాన్ని సృష్టించింది. ఆముదాలవలసలో సమీప ప్రత్యర్థి తమ్మినేని సీతారాంపై కూన రవికుమార్ 33,188 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. అంతే కాకుండా పోస్టల్ బ్యాలెట్లు కూడా కలుపుకుంటే 36వేల మెజార్టీ రవికుమార్ దక్కిందన్నారు. కౌంటింగ్ ప్రారంభించిన నుంచి ఆధ్యంతం తెలుగుదేశం పార్టీకి ప్రతి రౌండ్‌లోను ఆధిక్యం వచ్చింది. 254 పోలింగ్ కేంద్రాల్లో ఐదారు మినహా అన్నింటిలోనూ టీడీపీ ప్రభంజనం కనిపించింది. అధికార పార్టీపై ప్రజలు అనుభవించిన విరక్తిని ఓట్ల రూపంలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో అందరూ పోటీపోటీగా ప్రచారాలు నిర్వహించి ప్రజలను, ఓటరు దేవుళ్లను ప్రాధేయపడ్డారు. వారి మనసులో ఉన్న ఉద్దేశాన్ని 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో బహిర్గతం చేసినట్లు ఈ ఫలితాల్లో వెల్లడైంది. నియోజకవర్గంలో 1,93,858 ఓట్లు ఉండగా 154352 ఓట్లు పోలయ్యాయి. అందులో టీడీపీ అభ్యర్థి రవికుమార్‌కు 85122 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి తమ్మినేని సీతారాంకు 51938 ఓట్లు వచ్చాయి. సీతారాంపై 33,183 ఓట్లు ఆధిక్యంతో రవికుమార్ విజయకేతనం ఎగురవేశారు. ఇప్పటి వరకు ఆముదాలవలస నియోజకవర్గంలో ఇంత మెజార్టీ మునుపెన్నడూ లేదు. రికార్డుస్థాయిలో మెజార్టీతో రవికుమార్ చరిత్ర సృష్టించారు. ఈ విజయం వెనుక తన కార్యకర్తలు, అభిమానులు, సహాయ సహకారాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు.




# శ్రీకాకుళం వార్త



# క్వీన్ స్వీప్...!

విజయనగరం, జూన్ 4, ప్రభాతవార్తప్రతినిధి



ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు...కూడిన కూటమి అభ్యర్థులను అందలమెక్కిస్తూ అధికార వైసీపీ అభ్యర్థులను అంథకారంలోకి నెట్టేశారు...ఉమ్మడి విజయనగరం జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాలను కూడా కూటమి అభ్యర్థులు గెలుచుకున్నారు. అధికార వైసీపీకి ఈ రెండు జిల్లాల్లో కనీసం ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ స్థానం కూడా దక్కలేదు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అదితి గజపతి రాజు తన సమీప అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామిపై విజయం సాధించారు. అలాగే, నెల్లిమర్ల నుంచి జనసేన అభ్యర్థిని లోకం మాధవి వైసీపీ అభ్యర్థి బడ్డుకొండ అప్పల నాయుడుపై గెలుపొందారు. ఎస్.కోట నుంచి కోళ్ళ లలిత కుమారి తన సమీప వైసీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాస్‌పై, బొబ్బిలి నుంచి బేబీ నాయన వైసీపీ అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పల నాయుడుపై, పార్వతీపురం నుంచి బోనెల విజయ చంద్ర తన సమీప వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావుపై, సాలూరులో గుమ్మిడి సంధ్యారాణి డిప్యూటీ సీఎం, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్న దొరపై, కురుపాం నుంచి పాముల పుష్పశ్రీ వాణిపై కూటమి అభ్యర్థిని తోయక జగదీశ్వరి, చీపురుపల్లిలో కిమిడి కళా వెంకట్రావు మంత్రి బొత్స సత్యనారాయణపై, గజపతినగరం నుంచి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తన సమీప వైసీపీ అభ్యర్థి బొత్స అప్పల నరసయ్యపై గెలుపొందారు. అలాగే, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు వైసీపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌పై విజయకేతనం ఎగురవేశారు.

**శ్రీకాకుళం జిల్లాలో...!.**

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కూడా ప్రజలు అనూహ్యమైన తీర్పునిచ్చారు. ఈ జిల్లాలో కూడా కూటమి అభ్యర్థులు అనూహ్యమైన విజయం సాధించారు. అధికార వైసీపీకి కనీసం ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ నియోజకవర్గం కూడా దక్కలేదు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గొండు శంకర్ తన సమీప వైసీపీ అభ్యర్థి, మంత్రి ధర్మాన ప్రసాదరావుపై విజయం సాధించారు. ఇచ్ఛాపురం నుంచి బెందాళం అశోక్ వైసీపీ అభ్యర్థి పిరియా విజయపై గెలుపొందారు. టెక్కలిలో కూటమి అభ్యర్థి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన సమీప వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌పై, పలాసలో కూటమి అభ్యర్థిని గౌతు శిరీష వైసీపీ అభ్యర్థి, మంత్రి సీదిరి అప్పల రాజుపై గెలుపొందారు. అలాగే, నరసన్నపేట నుంచి బగ్గు రమణమూర్తి వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌పై, పాతపట్నంలో కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు వైసీపీ అభ్యర్థిని రెడ్డి శాంతిపై, ఆమదాలవలస నియోజకవర్గం నుంచి కూన రవికుమార్ తన సమీప వైసీపీ అభ్యర్థి, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌పై విజయం సాధించారు. రాజాం నియోజకవర్గం నుంచి కోండ్రు మురళి వైసీపీ అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌పై, పాలకొండలో జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ తన సమీప వైసీపీ అభ్యర్థిని విశ్వాసరాయి కళావతిపై, ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి నడికుదిటి ఈశ్వరరావు వైసీపీ అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్‌పై విజయం సాధించారు. అలాగే, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన సమీప వైసీపీ అభ్యర్థి పేరాడ తిలక్‌పై భారీ మెజార్టీతో గెలుపొందారు.

**మంత్రుల ఓటమి...!.**

ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మంత్రులు ఓటమి పాలయ్యారు. కనీసం ఒక్కరంటే ఒక్క మంత్రి కూడా గెలుపొందలేదు. విజయనగరం జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్నదొర, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పల రాజు పరాజయం పాలయ్యారు. అలాగే, విజయనగరం జిల్లాకు చెందిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, శ్రీకాకుళం జిల్లాకు చెందిన స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు కూడా పరాభవం తప్పలేదు...!.

# పసుపుకోటపై అశోకుడి హ్యాట్రిక్ విజయం

## దివంగత మాజీ ఎమ్మెల్యే ఎం.వి. రికార్డు బద్దలు



ఇచ్ఛాపురం, జూన్4, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో పసుపుకోటపై కూటమి అభ్యర్థి బెందాళం అశోక్ వరుసగా 3వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి కంచుకోటగా ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మరోసారి అత్యంత భారీ మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు. ఎచ్చెర్ల శివాని కళాశాలలో జరిగిన కౌన్సిలింగ్‌లో 22 రౌండ్లలో మొదటి నుంచి అన్ని రౌండ్లలోను అధిక్యత కనబరుస్తూ వస్తున్నారు. మొత్తం 1,86,150 ఓట్లు పోల్ కాగా కూటమి అభ్యర్థి అశోక్‌కు 1,08,738 ఓట్లు పోలయ్యాయి. సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిరియా విజయకు 70,130 ఓట్లు పోలయ్యాయి. 38,608 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పోస్టల్ బ్యాలెట్‌లోను అశోక్ ఆధిక్యం కనబరిచారు. అశోక్‌కు 1874 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్ కాగా పిరియా విజయకు 699 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్‌లో 1175 ఓట్లు మెజార్టీ సాధించారు. పోస్టల్ బ్యాలెట్‌తో కలుపుకుని 39787గా ధృవీకరించారు. రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన్‌దొర అశోక్ గెలుపొందినట్లు ధృవీకరణపత్రాన్ని అందజేశారు. ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు అశోక్ కంటే అధికంగా 6వేలు ఓట్లు పైచిలుకు మెజార్టీ వచ్చింది. ఎంపీ అభ్యర్థి రామ్మోహన్‌నాయుడుకు 1,12,012 ఓట్లు పోల్ కాగా సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేరాడ తిలక్‌కు 66,182 ఓట్లు పోలయ్యాయి. ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు 45,830 ఓట్లు మెజార్టీ వచ్చింది. మొదటి రౌండ్ నుంచే అశోక్ ఆదిపత్యం కొనసాగిస్తూ వచ్చారు. మొదటి రౌండ్‌లో 1614, రెండవ రౌండ్‌లో 1526, 3వ రౌండ్‌లో 4069, 4వ రౌండ్‌లో 7843, 5రౌండ్‌లో 10212, 6వ రౌండ్‌లో 13288, 7వ రౌండ్‌లో 16835, 8వ రౌండ్‌లో 19538, 10వ రౌండ్‌లో 21వేల మెజార్టీ దాటారు. 11వ రౌండ్‌లో 23751, 12వ రౌండ్‌లో 24184 ఓట్ల మెజార్టీ సాధించిన అశోక్ గత మెజార్టీని తానే బ్రేక్ చేసుకుని అక్కడ నుంచి వెనుతిరగలేదు. రౌండ్ రౌండ్‌కు ఆదిపత్యం కొనసాగిస్తూనే ప్రత్యర్థి పార్టీలకు ముచ్చెమటలు పట్టించారు. 15వ రౌండ్‌కు 28వేల మెజార్టీకి చేరుకున్నారు. 19వ రౌండ్‌లో 34602, 21వ రౌండ్‌లో 37623 ఓట్ల మెజార్టీ సాధించారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో 2004 మినహా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే వరుసగా విజయం సాధిస్తుండగా దివంగత మాజీ ఎమ్మెల్యే ఎం.వి. కృష్ణారావు 1985 ఉప ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి లాబాల సుందరరావుపై 35368 ఓట్ల మెజార్టీతో గెలవగా ఆ రికార్డును కూడా అశోక్ బ్రేక్ చేసి 39783 ఓట్ల మెజార్టీతో సరికొత్త రికార్డు నెలకొల్పారు.



ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో నరసన్నపేట నియోజకవర్గం ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థిగా బగ్గు రమణమూర్తి ఎమ్మెల్యేగా 29,371 ఓట్లు మెజార్టీతో గెలుపొంది ఆర్ఓ చేతుల మీదుగా డిక్లరేషన్ తీసుకున్నారు. (ప్రభాతవార్త-జలుమూరు)

emtpy file:Layout 1 1/1/02 5:57 AM Page 1



# ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల విజేతలు-2024



చంద్రబాబు నాయుడు
కుప్పం (టిడిపి)
మెజారిటీ:498,343

పేరు : అచ్చెన్నాయుడు
టెక్కలి (టిడిపి)
మెజారిటీ:32,984

పేరు : ఆదిరెడ్డి వాసు
రాజమండ్రి సిటీ (టిడిపి)
మెజారిటీ:71,404

పేరు: ఎ.విజయలక్ష్మి
విజయనగరం (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎ.ఆనందరావు
అమలాపురం(టిడిపి)
మెజారిటీ:37,882

పేరు : ఎ.సత్యప్రసాద్
రేపల్లె(టిడిపి)
మెజారిటీ:31,499

పేరు : ఎ.రామనారాయణ రెడ్డి
ఆత్మకూరు(టిడిపి)
మెజారిటీ:6,810

పేరు: ఎ.రాధాకృష్ణ
తణుకు (టిడిపి)
మెజారిటీ:72,121

పేరు : బి.రాధాకృష్ణ
ఏలూరు (టిడిపి)
మెజారిటీ: 62,388

పేరు : బి.రమణమూర్తి
నరసన్నపేట(టిడిపి)
మెజారిటీ:26,742



పేరు:బాలవీరాంజనేయస్వామి
కొండపి(టిడిపి)
మెజారిటీ:

పేరు : బి.సత్యానందరావు
కొత్తపేట(టిడిపి)
మెజారిటీ:54,134

పేరు: జి.జగన్‌మోహన్‌రెడ్డి
చిత్తూరు(టిడిపి)
మెజారిటీ:13,335

పేరు : జి.బుచ్చయ్య చౌదరి
రాజమండ్రి రూరల్(టిడిపి)
మెజారిటీ:64,090

పేరు : డి. నరేంద్రకుమార్
పొన్నూరు(టిడిపి)
మెజారిటీ:32,915

పేరు : ఎన్.బాలకృష్ణ
హిందూపురం(టిడిపి)
మెజారిటీ:32,597

పేరు : ఎన్.మనోహర్
తెనాలి(జనసేన)
మెజారిటీ:48,112

పేరు: బి.రామాంజనేయులు
ప్రత్తిపాడు(టిడిపి)
మెజారిటీ:42,015

పేరు : పి.పుల్లారావు
చిలకలూరుపేట(టిడిపి)
మెజారిటీ: 32,795

పేరు : .జి.వి.ఆంజనేయులు
వినుకొండ(టిడిపి)
మెజారిటీ:29,371



పేరు : కె.లక్ష్మీనారాయణ
సత్తెనపల్లి(టిడిపి)
మెజారిటీ:25.950

పేరు: బి.సత్యనారాయణమూర్తి
మాడ్గుల(టిడిపి)
మెజారిటీ:18,908

పేరు : డి.సుబ్బరాజు
ముమ్మడివరం(టిడిపి)
మెజారిటీ:33,291

పేరు: బి.శ్రావణి
శిగనమల(టిడిపి)
మెజారిటీ:8.788

పేరు: బిసి జనార్ధనరెడ్డి
బనగానపల్లె(టిడిపి)
మెజారిటీ:25,566

పేరు : బి.అశోక్
ఇచ్ఛాపురం (టిడిపి)
మెజారిటీ:37,623

పేరు: బి.అఖిలప్రియ
ఆళ్లగడ్డ(టిడిపి)
మెజారిటీ:12,037

పేరు : బి.ప్రసాద్
పెనమలూరు(టిడిపి)
మెజారిటీ:58,596

పేరు: బి.దస్తగిరి
కోడుమూరు(టిడిపి)
మెజారిటీ:21,746

పేరు: బి.సుధీర్ రెడ్డి
శ్రీకాళహస్తి(టిడిపి)
మెజారిటీ: 43,304



పేరు: బి.నిరంజన్ విజయకుమార్
సంతనూతలపాడు(టిడిపి)
మెజారిటీ:30,385

పేరు :బి.రాజశేఖరరెడ్డి
శ్రీశైలం (టిడిపి)
మెజారిటీ:6,385

పేరు: బి.ఉమ
విజయవాడసెంట్రల్(టిడిపి)
మెజారిటీ:68,886

పేరు: బి.చంద్ర
పార్వతీపురం(టిడిపి)
మెజారిటీ:20,379

పేరు: బి.జయనాగేశ్వరరెడ్డి
ఎమ్మిగనూరు(టిడిపి)
మెజారిటీ:13,449

పేరు : సిహెచ్ అరవింద్‌బాబు
నరసరావుపేట(టిడిపి)
మెజారిటీ:29,371

పేరు : సి.రామచంద్రారెడ్డి
పుంగనూరు(టిడిపి)
మెజారిటీ:6,538

పేరు :సి.అయ్యన్న పాత్రుడు
నర్సీపట్నం (టిడిపి)
మెజారిటీ:14,070

పేరు : సిహెచ్. ప్రభాకర్
దెందులూరు (టిడిపి)
మెజారిటీ: 26,266

పేరు: డి.జనార్ధన్
ఒంగోలు (టిడిపి)
మెజారిటీ:31,575



పేరు :డి.సుబ్బరాజు
ముమ్మడివరం(టిడిపి)
మెజారిటీ:33,291

పేరు: విఎం థామస్
గంగాధర నెల్లూరు(టిడిపి)
మెజారిటీ:26,011

పేరు : జి.రామ్మోహన్
విజయవాడ ఈస్ట్(టిడిపి)
మెజారిటీ:49,640

పేరు: జి.భానుప్రకాష్
నగరి(టిడిపి)
మెజారిటీ:43,505

పేరు : గంటా శ్రీనివాస్
భీమిలి( టిడిపి)
మెజారిటీ:47.992

పేరు: జి.ఈశ్వరి
పెద్దూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు: జి.జయసూర్య
నందికొట్కూరు (టిడిపి)
మెజారిటీ: 8,725

పేరు: జి.శంకర్
శ్రీకాకుళం (టిడిపి)
మెజారిటీ: 50,593

పేరు: శివప్రసాద్
దర్శి (వైసిపి)
మెజారిటీ:1,110

పేరు: గొట్టిపాటి రవికుమార్
అద్దంకి(టిడిపి)
మెజారిటీ:



పేరు: జి.చరితారెడ్డి
పాణ్యం(టిడిపి)38,509
మెజారిటీ:

పేరు: గౌతు శిరీష
పలాస (టిడిపి)
మెజారిటీ: 39,283

పేరు: జి.సంధ్యారాణి
సాలూరు (టిడిపి)
మెజారిటీ:13,733

పేరు: జి.జయరామ్
గుంతకల్ (టిడిపి)
మెజారిటీ: 6,826

పేరు : ఇ.నాగేశ్వరరావు
కందుకూరు (టిడిపి)
మెజారిటీ:16,978

పేరు : ద్వారాకానాథ్ రెడ్డి
తంబళ్లపల్లి (వైసిపి)
మెజారిటీ: 10,483

పేరు: జెసి అస్మిత్ రెడ్డి
తాడిపత్రి (టిడిపి)
మెజారిటీ:29.068

పేరు : జి.బ్రహ్మరెడ్డి
మాచర్ల (టిడిపి)
మెజారిటీ:33,318

పేరు: జ్యోతుల నెహ్రూ
జగ్గంపేట (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.కృష్ణ ప్రసాద్
పెడన (టిడిపి)
మెజారిటీ:37,168



పేరు: కె.సురేష్
ఉదయగిరి (టిడిపి)
మెజారిటీ:8,688

పేరు : కళా వెంకటరావు
చీపురుపల్లి (టిడిపి)
మెజారిటీ:11,527

పేరు : కాలువ శ్రీనివాసులు
రాయదుర్గం (టిడిపి)
మెజారిటీ:41,491

పేరు: కె.మురళీమోహన్
పూతలపట్టు (టిడిపి)
మెజారిటీ:15,634

పేరు: కె.వెంకటప్రసాద్
కదిరి (టిడిపి)
మెజారిటీ: 4,804

పేరు : కె.నారాయణ రెడ్డి
మార్కాపురం (టిడిపి)
మెజారిటీ:13,408

పేరు : కె.కృష్ణారెడ్డి
కావలి (టిడిపి)
మెజారిటీ:29,637

పేరు: కె.శ్యామ్ బాబు
పత్తికొండ (టిడిపి)
మెజారిటీ:14,211

పేరు: కె. వెంకటరమేష్‌నాయుడు"
పెద్దూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.శ్రీనివాస్
తిరువూరు (టిడిపి)
మెజారిటీ:21,874



పేరు : కె.లలిత కుమారి
శృంగవరపు కోట (టిడిపి)
మెజారిటీ:37,038

పేరు : కొల్లు రవీంద్ర
మచిలీపట్నం (టిడిపి)
మెజారిటీ:48,700

పేరు: కె.పార్ధసారథి
నూజివీడు (టిడిపి)
మెజారిటీ:

పేరు : కొండపల్లి శ్రీనివాస్
గజపతినగరం (టిడిపి)
మెజారిటీ:22,013

పేరు: అమర్‌నాథ్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:17,016

పేరు : కె.ఆదిమూలం
సత్యవేడు (టిడిపి)
మెజారిటీ:3,739

పేరు: కె.రవికుమార్
ఆముదాలవలస (టిడిపి)
మెజారిటీ:33,183

పేరు : కె.శ్రీధర్ రెడ్డి
నెల్లూరు రూరల్ (టిడిపి)
మెజారిటీ:25,581

పేరు : కె.సూర్యప్రకాశ్ రెడ్డి
డోన్ (టిడిపి)
మెజారిటీ:5,731

పేరు : కెఎస్ఎన్ఎస్ రాజు
చొడవరం (టిడిపి)
మెజారిటీ:30,038



పేరు : కె.రామకృష్ణ
వెంకటగిరి (టిడిపి)
మెజారిటీ:16,294

పేరు : ఎం. కొండయ్య
చీరాల (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎం.వెంకటరాజు
గోపాలపురం (టిడిపి)
మెజారిటీ:33,946

పేరు : ఎం.గోవిందరావు
పాతపట్నం (టిడిపి)
మెజారిటీ:20,728

పేరు : ఎం.రాంప్రసాద్ రెడ్డి
రాయచోటి (టిడిపి)
మెజారిటీ:871

పేరు: టి.చంద్రశేఖర్
ఎర్రగొండపాలెం (వైసిపి)
మెజారిటీ:2,417

పేరు : ఎం.ఎస్ రాజు
మడకశిర (టిడిపి)
మెజారిటీ: 25

పేరు: మిర్యాల శిరీష్
రంపచోడవరం (టిడిపి)
మెజారిటీ:9,139

పేరు : మహమ్మద్ నజీర్
గుంటూరు ఈస్ట్31.962
(టిడిపి) మెజారిటీ:

పేరు : వైఎస్ జగన్
పులివెందుల (వైసిపి )
మెజారిటీ: 61,687



పేరు: ఎం.ఉగ్రనరసింహారెడ్డి
కనిగిరి (టిడిపి)
మెజారిటీ:14,135

పేరు : ఎం.వెంకటేశ్వరరావు
కొవ్వూరు (టిడిపి)
మెజారిటీ:33,946

పేరు : నాగార్జున రెడ్డి
గిద్దలూరు (వైసిపి)
మెజారిటీ:392

పేరు :ఎన్. అమరనాథరెడ్డి
పలమనేరు (టిడిపి)
మెజారిటీ:20,122

పేరు : నక్కా ఆనంద్ బాబు
వేమూరు (టిడిపి)
మెజారిటీ:21,516

పేరు : ఎన్. కిషోర్ కుమార్ రెడ్డి
పీలేరు (టిడిపి)
మెజారిటీ:25,081

పేరు : ఎన్ వరదరాజులు రెడ్డి
పొద్దుటూరు (టిడిపి)
మెజారిటీ:22,744

పేరు : నారా లోకేష్
మంగళగిరి (టిడిపి)
మెజారిటీ:83,473

పేరు : ఎన్.విజయశ్రీ
సూళ్లూరు పేట (టిడిపి)
మెజారిటీ:29,115

పేరు : ఎన్.చినరాజప్ప
పెద్దాపురం (టిడిపి)
మెజారిటీ: 40,541

# ఎపి నుంచి లోక్‌సభకు విజేతలు



నిమ్మల రామానాయుడు
పాలకొల్లు (టిడిపి)
మెజారిటీ:67,945

పేరు : ఎన్ఎండి ఫరూక్
నంద్యాల (టిడిపి)
మెజారిటీ: 12,333

పేరు : పి.నారాయణ
నెల్లూరు సిటీ (టిడిపి)
మెజారిటీ: 63,592

పేరు : పి.సుధాకర్ యాదవ్
మైదుకూర్ (టిడిపి)
మెజారిటీ: 20,950

పేరు : పి.శ్రీనివాసరావు
గాజువాక (టిడిపి)
మెజారిటీ:49,694

పేరు : పి.సింధూరరెడ్డి
పుటపర్తి (టిడిపి)
మెజారిటీ: 87,060

పేరు : పరిటాల సునీత
రాప్తాడు (టిడిపి)
మెజారిటీ:23,369

పేరు : పి.సునీల్ కుమార్
గూడూరు (టిడిపి)
మెజారిటీ: 21,292

పేరు : పయ్యావుల కేశవ్
ఉరవకొండ (టిడిపి)
మెజారిటీ:21,704

పేరు : పిజివి నాయుడు
విశాఖపట్నం వెస్ట్ (టిడిపి)
మెజారిటీ:35,184



పేరు : పిడుగురాళ్ల మాధవి
గుంటూరు వెస్ట్ (టిడిపి)
మెజారిటీ:49,722

పేరు : పి.సత్యనారాయణ
ఆచంట (టిడిపి)
మెజారిటీ:26,554

పేరు : పులివర్తి నాని
చంద్రగిరి (టిడిపి)
మెజారిటీ:39,308

పేరు : పి.చైతన్య రెడ్డి
కమలాపురం (టిడిపి)
మెజారిటీ: 25,357

పేరు : బి.సత్యనారాయణమూర్తి
మాడుగుల (టిడిపి)
మెజారిటీ:18,908

పేరు : బాలనాగి రెడ్డి
మంత్రాలయం (వైసిపి)
మెజారిటీ:12,805

పేరు : రఘురామకృష్ణరాజు
ఉండి (టిడిపి)
మెజారిటీ:56,777

పేరు : వెనిగండ్ల రాము
గుడివాడ (టిడిపి)
మెజారిటీ:45,245

పేరు : రెడ్డప్పగారి మాధవి
కడప (టిడిపి)
మెజారిటీ:18,860

పేరు : ఆర్ఎస్‌వి కె రంగారావు
బొబ్బిలి (టిడిపి)
మెజారిటీ:42,621



పేరు : సవిత
పెనుగొండ (టిడిపి)
మెజారిటీ:33,269

పేరు : షాజహాన్ బాషా
మదనపల్లి (టిడిపి)
మెజారిటీ: 5509

పేరు : ఎస్. చంద్రమోహన్ రెడ్డి
సర్వేపల్లి (టిడిపి)
మెజారిటీ: 16,288

పేరు : ఎస్.రోషన్ కుమార్
చింతలపూడి (టిడిపి)
మెజారిటీ:29,972

పేరు : శ్రీరామ్ రాజగోపాల్
జగ్గయ్యపేట (టిడిపి)
మెజారిటీ:52,676

పేరు : ఎ.అమరనాథ్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:7016

పేరు : తంగిరాల సౌమ్య
నందిగామ (టిడిపి)
మెజారిటీ:24,620

పేరు : తెనాలి శ్రావణ్ కుమార్
తాడికొండ (టిడిపి)
మెజారిటీ:39,606

పేరు : టిజి భరత్
కర్నూలు (టిడిపి)
మెజారిటీ:18,876

పేరు : టి.జగదీశ్వర్
కురుప్పాం (టిడిపి)
మెజారిటీ: 21,926



పేరు : వి.రామకృష్ణబాబు
విశాఖ ఈస్ట్ (టిడిపి)
మెజారిటీ:69,411

పేరు : వి.వెంకటేష్ బాబు
కాకినాడ సిటీ (టిడిపి)
మెజారిటీ: 55,478

పేరు : వంగలపూడి అనిత
పాయకరావుపేట (టిడిపి)
మెజారిటీ:39,761

పేరు : వర్ల కుమార్ రాజా
పామర్రు (టిడిపి)
మెజారిటీ:29,134

పేరు : సత్యప్రభ రాజా
ప్రత్తిపాడు (టిడిపి)
మెజారిటీ:38,768

పేరు : వాసం శెట్టి సుభాష్
రామచంద్రాపురం (టిడిపి)
మెజారిటీ:24,852

పేరు : వసంత కృష్ణప్రసాద్
మైలవరం (టిడిపి)
మెజారిటీ:52,676

పేరు : విరూపాక్ష
ఆలూరు (వైసిపి)
మెజారిటీ:2962

పేరు : వి.నరేంద్ర వర్మ
బాపట్ల (టిడిపి)
మెజారిటీ:27,768

పేరు : వి.జోగేశ్వరరావు
మండపేట (టిడిపి)
మెజారిటీ:44,002



పేరు : వి.ప్రశాంతి రెడ్డి
కొవ్వూరు (టిడిపి)
మెజారిటీ:52,698

పేరు : యనమల దివ్య
తుని (టిడిపి)
మెజారిటీ:14,541

పేరు : యరపతినేని శ్రీనివాస్
గురజాల (టిడిపి)
మెజారిటీ:26,857

పేరు : యార్లగడ్డ వెంకటరావు
గన్నవరం (టిడిపి)
మెజారిటీ:35,976

పేరు : ఏలూరు సాంబశివరావు
పర్చూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎ.శ్రీనివాసులు
తిరుపతి (జనసేన)
మెజారిటీ:57096

పేరు : ఎ.శ్రీధర్
రైల్వే కోడూరు (జనసేన)
మెజారిటీ:11,101

పేరు : బి.బలరామకృష్ణ
రాజానగరం (జనసేన)
మెజారిటీ:34,049

పేరు: బి. శ్రీనివాస్
తాడేపల్లిగూడెం (జనసేన):
మెజారిటీ:62,492

పేరు :బొమ్మిడి నాయకర్
నరసాపూర్, (జనసేన)
మెజారిటీ:49,738



పేరు : సి.బాలరాజు
పోలవరం (జనసేన)
మెజారిటీ:6,978

పేరు : డి.వరప్రసాద్
రాజోలు (జనసేన)
మెజారిటీ:38,241

పేరు : జి.సత్యనారాయణ
.జి.గన్నవరం (జనసేన)
మెజారిటీ:32,042

పేరు : కె.దుర్గేష్
నిడదవోలు (జనసేన)
మెజారిటీ:33,304

పేరు : కె.రామకృష్ణ
అనకాపల్లి (జనసేన)
మెజారిటీ:25,156

పేరు : లోకం మాధవి
నెల్లిమర్ల (జనసేన)
మెజారిటీ:39,720

పేరు: ఎం.బుద్ధప్రసాద్
అవనిగడ్డ (జనసేన)
మెజారిటీ:43,250

పేరు : ఎన్ జయకృష్ణ
పాలకొండ (జనసేన)
మెజారిటీ:8,736

పేరు : పి.రమేష్ బాబు
పెందుర్తి (జనసేన)
మెజారిటీ:47,646

పేరు : పి.నానాజీ
కాకినాడ రూరల్ (జనసేన)
మెజారిటీ:64,926



పేరు :పి.ధర్మరాజు
ఉంగుటూరు (జనసేన)
మెజారిటీ:44,443

పేరు : పవన్ కల్యాణ్
పిఠాపురం (జనసేన)
మెజారిటీ:69,169

పేరు : పి.అంజనేయులు
భీమవరం (జనసేన)
మెజారిటీ:66,974

పేరు : ఎస్.విజయకుమార్
యలమంచిలి (జనసేన)
మెజారిటీ:24,193

పేరు :వంశీకృష్ణయాదవ్
విశాఖ సౌత్ (జనసేన)
మెజారిటీ:65,594

పేరు : విష్ణుకుమార్ రాజు
విశాఖనార్త్ (బిజెపి)
మెజారిటీ: 46,104

పేరు :ఎన్.రామకృష్ణారెడ్డి
అనపర్తి, (బిజెపి)
మెజారిటీ: 20,850

పేరు: కె.శ్రీనివాస్
కైకలూరు (బిజెపి)
మెజారిటీ:45,273

పేరు : సుజనా చౌదరి
విజయవాడ వెస్ట్ (బిజెపి)
మెజారిటీ: 47,032

పేరు: ఆదినారాయణరెడ్డి
జమ్మలమడుగు (బిజెపి)
మెజారిటీ: 17,191



పేరు: పార్థసారథి
ఆదోని (బిజెపి)
మెజారిటీ:10,845

పేరు : కె.సత్యకుమార్
ధర్మవరం (బిజెపి)
మెజారిటీ:3,734



పేరు : సిఎం రమేష్
అనకాపల్లి (బిజెపి)
మెజారిటీ:

పేరు : డి.పురందేశ్వరి
రాజమండ్రి(బిజెపి)
మెజారిటీ:

పేరు : శ్రీనివాస వర్మ
నరసాపురం (బిజెపి)
మెజారిటీ:

పేరు : ఎ.లక్ష్మీనారాయణ
అనంతపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు : బి.నాగరాజు
కర్నూలు (టిడిపి)
మెజారిటీ:



పేరు: బికె పార్థసారథి
హిందూపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు బైరెడ్డి శబరి
నంద్యాల (టిడిపి)
మెజారిటీ:

పేరు : డి.ప్రసాదరావు
చిత్తూరున(టిడిపి)
మెజారిటీ:

పేరు: జి.హరీష్ మాధూర్
అమలాపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.నాయుడు
విజయనగరం (టిడిపి)
మెజారిటీ:

పేరు : కేశినేని చిన్ని
విజయవాడ(టిడిపి)
మెజారిటీ:

పేరు: కె.రామ్మోహన్ నాయుడు
శ్రీకాకుళం(టిడిపి)
మెజారిటీ:

పేరు: ఎల్ శ్రీకృష్ణదేవరాయలు
నరసరావుపేట (టిడిపి)
మెజారిటీ:

పేరు : కృష్ణప్రసాద్
బాపట్ల (టిడిపి)
మెజారిటీ:

పేరు :ఎం.భరత్
విశాఖపట్నం (టిడిపి)
మెజారిటీ:



పేరు : ఎం.శ్రీనివాసులు రెడ్డి
ఒంగోలు (టిడిపి)
మెజారిటీ:

పేరు: పి.చంద్రశేఖర్
గుంటూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : వి.ప్రభాకర్ రెడ్డి
నెల్లూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : పి.మహేష్ యాదవ్
ఏలూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : గురుమూర్తి
తిరుపతి (వైసిపి)
మెజారిటీ:

పేరు : పి.మిధున్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:

పేరు : టి. రాణి
అరకు (వైసిపి)
మెజారిటీ:

పేరు వై. అవినాష్ రెడ్డి
కడప (వైసిపి)
మెజారిటీ:

పేరు : టి.ఉదయ్ శ్రీనివాస్
కాకినాడ (జనసేన)
మెజారిటీ:

పేరు: వి.బాలశౌరి
మచిలీపట్నం (జనసేన)
మెజారిటీ:

## రాయ్‌బరేలీలో సోనియా రికార్డు బద్దలు

## పోటీచేసిన రెండు చోట్ల రాహుల్ ఘనవిజయం..

**న్యూఢిల్లీ, జూన్4:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఘనవిజయం సాధించారు. పోటీ చేసిన రెండు చోట్ల అత్యధిక మెజారిటీతో జయకేతనం ఎగురవేశారు. కేరళ రాష్ట్రం వయనాడ్ నుంచి వరుసగా రెండోసారి లోక్‌సభకు పోటీ చేసిన రాహుల్ భారీ మెజారిటీతో గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి యానీ రాజాపై ఏకంగా 3.5 లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. ఇక ఉత్తరప్రదేశ్‌లోని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా భావించే రాయ్‌బరేలీలో సైతం రాహుల్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ సమీప ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి దినేష్ ప్రతాప్‌సింగ్‌పై 3.8 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఇక్కడ రాహుల్ ఓ సరికొత్త రికార్డును కూడా క్రియేట్ చేశారు. గతంలో తన తల్లి సోనియాగాంధీ సాధించిన ఓట్ల కంటే రెండు రెట్లు ఎక్కువ ఓట్లను రాహుల్ సాధించడం విశేషం. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలి నుంచి పోటీ చేసిన సోనియాగాంధీ దినేష్ ప్రతాప్‌సింగ్‌పై 167,178 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇప్పుడు రాహుల్.. దినేష్‌పై భారీ మెజారిటీతో విజయం సాధించి తల్లి సోనియా రికార్డును బద్దలు కొట్టారు.

5-6pg10.qxd OK O/P:5-6pg10.qxd 1/1/02 6:18 AM Page 1



# నేడు భారత్, ఐర్లాండ్ ఢీ



## క్రికెట్‌కు అనుకూలం కాని పిచ్
## బౌండరీలు కొట్టడం అంత ఈజీ కాదు
## సమస్యల స్టేడియంపై గందరగోళం


**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భాగంగా భారత్ తొలిసారిగా ఐర్లాండ్‌తో తలపడనుంది. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ స్టేడియంలో బుధవారం జరగనున్న ఈ మ్యాచ్‌లో గెలుపెవరిదనేది క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠ రేపుతోంది. అయితే నసావు కౌంట్ స్టేడియం మైదానంపై గందరగోళం నెలకొంది. ఈ స్టేడియంలో భారత్ మొత్తం 3 మ్యాచ్‌లు ఆడనుంది. తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో హై ఓల్టేజీ పోరులో తలపడనుంది. దీంతో పాటు ఇదే మైదానంలో భారత్ మరో రెండు మ్యాచ్‌లు ఒకటి పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు, మరొకటి తరువాత ఆడనుంది. ఈ నెల 5వ తేదీన ఐర్లాండ్‌తో, 9వ తేదీసన పాకిస్థాన్‌తో, 12వ తేదీన అమెరికాతో భారత్ పోటీ పడుతోంది. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌లకు ముందు నసావు కౌంట్ స్టేడియంలో పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని సర్వత్రా చర్చ జరుగుతోంది. న్యూయార్క్‌లో కొత్తగా నిర్మించిన నాసావు మాడ్యులర్ స్టేడియ కంటైనర్ల నుండి నిర్మించారు. వాష్ రూమ్‌లు కూడా కంటైనర్లతో తయారు చేశారు. దీంతో ఈ స్టేడియంలో నీటి సౌకర్యం అంతగా లేదు. ఈ స్టేడియం మైదానంలో గడ్డి కూడా సహజం కాకుండా కృత్రిమ గడ్డిని వాడారు. ఇందువల్ల మైదానం మొత్తం గడ్డి చాపలా కనిపిస్తోంది. బెర్ముడా గడ్డిని బేస్ బాల్, ఫుట్‌బాల్ మైదానాలను కవర్ చేయడానికి ఉపయోగిస్తారు. అయితే క్రికెట్‌కు దీన్ని వాడటంతో అవుట్ ఫీల్డ్‌లో బౌన్స్ లేదు. సాధారణంగా ఇతర ఫీల్డ్‌లలో, ఫీల్డర్ తప్పితే బంతి సులభంగా హద్దులు దాటి పోతుంది. కానీ ఇక్కడ అలా కాదు. చాలా సందర్భాల్లో బంతిని ఎంత గట్టిగా కొట్టినా అది నేలను తాకగానే దాని వేగం బాగా తగ్గిపోతుంది. దీంతో ఈ మైదానంలో సులభంగా బౌండరీలు కొటేటన అవకాశం లేదు. ఇక టీమిండియా మ్యాచ్‌లు పగటి పూట జరుగుతాయి. న్యాయార్క్‌లో పగలు ప్రస్తుతం చాలా హాట్ హాట్‌గా ఉంది. ఇందువల్ల ప్లేయర్లు అసౌక్యానికి గురవుతూ పూర్తిగా ఆటపై దృష్టి సారించే అవకాశాలు తక్కువగా ఉంటాయనే వాదన జరుగుతోంది. దీనికి తగినట్లుగా స్టేడియానికి పై కప్పు కూడా లేదు. ఇటువంటి సమస్యల నడుమ నసావు కౌంటీ స్టేడియం ఎవరికి కలిసొస్తుందనేది ప్రశ్నార్థకమే అవుతోంది.

# 58 పరుగులకే కుప్పకూలిన ఉగాండా



## 125 పరుగుల తేడాతో అఫ్ఘానిస్థాన్ విజయం

ఢిల్లీ: టీ 20 ప్రపంచ కప్ టోర్నీలో స్వల్ప పరుగులకే ఉగండా కుప్పకూలింది. ఉగండాతో జరిగిన మ్యాచ్‌లో 125 పరుగుల భారీ తేడాతో ఆఫ్ఘనిస్థాన్ ఘన విజయం సాధించింది. గయనా వేదికగా మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 183 పరుగులు స్కోర్ చేసింది. ఆఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో ఓపెనర్ రెహ్మాతుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్ విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడారు. గుర్బాజ్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 76 పరుగులు, ఇబ్రహీం జద్రాన్ 46 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్స్‌తో 70 పరులు చేసి అదరగొట్టారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 154 భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఉగంగా బౌలర్లలో కాస్మాస్ క్యూపటా, మసబా తలా రెండు వికెట్లు సాధించగా, రామ్‌జనీ ఒక్క వికెట్ సాధించారు. ఆ తర్వాత 184 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఉంగడా జట్టు, ఆఫ్ఘాన్ బౌలర్ల ధాటికి విలవిల్లాడి 16 ఓవర్లకు అతి కష్టం మీద 58 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆఫ్ఘాన్ పేసర్ ఫజల్హక్ ఫారూఖీ ధాటికి పసికూన ఉగండా విలవిల్లాడింది. ఉగండా జట్టులో రాబిన్సన్ ఒబియా 14 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే అలీ షా 11 పరుగులు మాత్రమే రెండెంకల స్కోర్ చేయగలిగాడు. వీరిద్దరు తప్ప మిగతా అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. లెఫ్టార్మ్ సీమర్, ఫజల్ హక్ ఫరూఖీ 5 వికెట్లతో ఉండగా పతనాన్ని శాసించగా, నవీనుల్ హక్ 2 వికెట్లు, కెప్టెన్ రషీద్ ఖాన్ 2 వికెట్లు, ముజీబ్ ఒక్క వికెట్ తీశారు.



## భారత్ స్టార్ రెజ్లర్‌పై డోపింగ్ సస్పెన్షన్ ఎత్తివేత

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ బజ్‌రంగ్ పునియాకు భారీ ఊరట లభించింది. మార్గదర్శకాల ఉల్లంఘన విషయంలో క్రమశిక్షణా చర్యల కింద అతనిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేస్తూ నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా)కి చెందిన డిసిప్లినరీ ప్యానెల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. మార్చి నెలలో సెలక్షన్ ట్రయల్స్ తర్వాత డోప్ పరీక్ష కోసం తన శాంపిల్‌ను అందించడానికి బజరంగ్ నిరాకరించాడు. పరీక్ష చేసే పరికరాలు కాలం చెల్లిన తేదీతో ఉన్నాయని, తాజా వాటితో శాంపిల్స్ ఇచ్చేందుకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. కాలం చెల్లిన పరికారాలతో తాను రక్త నమూనాలను ఇవ్వలేనని వేర్కొనడంతో నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ వేటు వేసింది. దీంతో పాటు వరల్డ్ రెజ్లింగ్ బాడీ యూడ బ్ల్యూడబ్ల్యూ కూడా ఇదే నిర్ణయం తీసుకుంది. అయితే యాంటీ డోపింగ్ ఏజెన్సీ నిర్ణయంపై బజ్‌రంగ్ తన లాయర్ల ద్వారా సవాల్ చేశాడు. శాంపిల్ ఇవ్వడానికి తానెపుపడూ నిరకరించ లేదని డిసిప్లినరీ ప్యానెల్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నాడు. దాంతో ఛార్జ్ నోటీస్ ఇచ్చే వరకూ సస్పెన్షన్‌ను నిలిపి వేస్తున్నట్లు డిసిప్లినరీ ప్యానెల్ ప్రకటించింది.



# వరల్డ్‌కప్ విజేతపై కాసుల వర్షం

## ఛాంపియన్‌కు రూ.20 కోట్లు.. ప్రైజ్ మనీగా రూ.93.50 కోట్లు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9కి ప్రైజ్ మనీ మొత్తాన్ని భారీగా పెంచింది. ఈ సారి 11.25 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు 93.50 కోట్ల రూపాయలు) మేర ప్రైజ్ మనీగా ఉంచింది. ఇందులో వరల్డ్ కప్ ఛాంపియన్ జట్టుకు 2.45 మిలియన్ డాలర్లు (20 కోట్ల రూపాయలు) బహుమతిగా అందుతాయి. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను ఐసీసీ ప్రకటించింది. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఛాంపియన్ జట్టుకు ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందచేయడం ఇదే తొలిసారి. ?క రన్న రప్ జట్టు, అంటే ఫైనల్‌లో ఓడిన జట్టుకు 1.28 మిలియన్ డాలర్లు (10.64 కోట్ల రూపాయలు) దక్కనున్నాయి. దీంతో పాటు సెమీ ఫైనల్‌లో ఓడిన జట్టుకు కూడా భారీ బహుమతులు అందుతాయి. కాగా టోర్నీలో పాల్గొనే జట్టుకు కనీసం 2 కోట్ల రూపాయలు అందచేస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 6.54 కోట్ల రూపాయలు లభిస్తాయి.

సూపర్-8 దశ నుండి నిష్క్రమించిన 4 జట్లుకు 3.17 కోట్ల రూఊపాయలు ఇవ్వనున్నాయి. 9,10,11,12 స్థానాలోలన అన్న జట్లకు 2 కోట్ల రూపాయలు, 13 నుండి 20వ ర్యాంక్‌లో నిలిచిన జట్లకు 1.87 కోట్ల రూపాయలు ఇస్తారు. సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మినహా తమ మ్యాచ్‌లలో గెలిచిన జట్లకు దాదాపు 26 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వనున్నారు.



## ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో సబలెంకా, రిబాకినా

**ఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో న ప్రపంచ రెండో ర్యాంకర్, బెలారస్‌కు చెందిన సబలెంకా, ప్రపంచ నాలుగో ర్యాంకర్, కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. పారిస్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో సబలెంకా 6-2, 6-3తో అమెరికాకు చెందిన ఎమా నవారో, రిబాకినా 6-4, 6-3తో ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినాపై గెలుపొందారు. ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలిని 4-6, 6-0, 6-1తో రష్యాకు చెందని ఎలీనా అవానెస్యాన్‌పై, మిరా అంద్రీవా 7-5, 6-2తో ఫ్రాన్స్‌కు చెందిన వర్వారా గ్రచెవాపై నెల్లి క్వార్టర్ ఫైల్లోకి అడుగు పెట్టారు. ఇక పురుషుల సింగిల్స్‌లో ఐదో సీడ్ రాష్యాకు చెందిన మెద్వెదెవ్ ప్రిక్వార్టర్ ఫైల్లోనే వెనుదిరిగాడు. ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్ 4-6, 6-2, 6-1, 6-3తో మెద్వెదెవ్‌ను ఓడించి ఎనిమిదో ప్రయత్నంలో నఫ్రెంచ్ ఓపెన్‌లో తొలిసారి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు.

పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న-ఆస్ట్రేలియాకు చెందిన ఎబ్డెన్ ద్వయం 6-7 (2/7), 6-3, 7-6 (10/8)తో భారత్‌కు చెందిన శ్రీరామ్ బాలాజీ, మెక్సికోకు చెందిన మిగెల్ వరేలా జోడీని ఓడించి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది.

# వాణిజ్యం

# రూ.30 లక్షల కోట్ల సంపద ఆవిరి

## మార్కెట్లకు ఎలక్షన్స్ ఝలక్

**ముంబై, జూన్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం అల్లకల్లోల మయ్యాయి. బేర్ పంజాకు ఇన్వెస్టర్లు విలవిల్లాడారు. దలాల్ స్ట్రీట్ చరిత్రలోనే ఒకరోజు అతిపెద్ద నష్టాలు నమోదయ్యాయి. ఫలితంగా చూస్తుండగానే ఇన్వెస్టర్ల సంపద రూ.30 లక్షల కోట్లు తుడిచి పెట్టుకుపోయింది. ఆరంభంలోనే బేర్ గుప్పిట్లో చిక్కిన స్టాక్ సూచీలు ఏ దశ లోనూ బయటకు రాలేకపోయాయి. సమయం గడుస్తున్న కొద్దీ మరింత దిగజారుతూ ఇన్వెస్టర్లను వణికించాయి. సెన్సెక్స్ ఉదయం 2వేల పాయింట్లకుపైగా నష్టంతో 76,285.78 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో రికార్డు స్థాయిలో 6వేల పాయింట్లకుపైగా క్షీణించి 70,234 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 4,390 పాయింట్ల కుప్పకూలి 72,079 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ ఇంట్రాడేలో దాదాపు 1900 పాయింట్ల వరకు క్షీణించి 21,281 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి 1,379 పాయింట్లు నష్టపోయి 21,884 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు మానరతమే లాభాల్లో స్థిరపడ్డాయి. ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్నికల ఫలి తాల ట్రెండ్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు కాస్త భిన్నంగా ఉన్న విషయం విదితమే. అధికారం విషయంలో ఎన్డీయే కూటమికి మెజారిటీ మార్క్ దాటినప్పటికీ, సీట్ల విషయంలో మాత్రం లక్ష్యా న్ని చేరుకోలేకపోయింది. ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఎన్డీయే దాదాపు 350 స్థానాల వరకు గెలుస్తుందని అంచనా వేశాయి. కానీ వాస్త వంగా ఆ సంఖ్య ఇప్పటి వరకు 300కు దిగువనే ఉండడం ఇన్వె స్టర్ల సెంటిమెంటు ను దెబ్బతీసింది. గత ఎన్నికల్లో ఒంటిరిగానే ప్రభు త్వం ఏర్పాటు కావాల్సిన మెజారి టీ సాధించిన బిజెపి కి ఈసారి కూటమి అవసరం అనివార్య మైంది. దీంతో సుస్థిర ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ఇన్వెస్టర్ల అంచనాలు తప్పాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాల జోరులో బ్యాంకింగ్, ప్రభుత్వ రంగ సంస్థలు సోమవారం భారీగా పుంజుకున్నాయి. మంగళవారం అవన్నీ పెద్దఎత్తున కుంగి సూచీలను బేర్ గుప్పిట్లోకి నెట్టాయి. ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, రిలయన్స్ వంటి బడా సంస్థలు భారీగా నష్టపోవడం మార్కెట్ల క్షీణించాయి.



## అదానీ, అంబానీ షేర్లకు భారీ నష్టం..

**ముంబై, జూన్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లో అదానీ, అంబానీ షేర్లు క్షీణించాయి. ఎగ్జిట్ పోల్ వెల్లడించిన ట్రెండ్‌కి విరుద్ధంగా పరిస్థితులు ఉండడంతో స్టాక్ మార్కెట్ భారీగా పతనమయింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 4,053.71 పాయింట్లు క్షీణించింది. నిఫ్టీ 1,290.20 పాయింట్లు పతనమైంది. అయితే మోడీ విజయం నల్లేరుమీద నడక అని ట్రేడర్లు, ఇన్వెస్టర్లు అందరూ భావించినా ప్రస్తుతం విరుద్ధంగా వాస్తవం ఉండడంతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమవుతున్నాయి. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్, అనుబంధ సంస్థ జియో ఫైనాన్షియల్ షేర్లు కూడా పతనాన్ని కొనసాగించాయి. ముఖేష్ అంబానీకి చెందిన ఇతర లిస్టెడ్ కంపెనీల షేర్లు కూడా పతనమవుతున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా భారీగా పతనమయ్యాయి. బిఎస్‌ఇ డేటా ప్రకారం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 7 శాతం క్షీణించాయి. ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 2,731.10 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరాయి. మార్కెట్ క్యాప్ గురించి మాట్లాడితే రిలయన్స్ ఇండస్ట్రీస్ దాదాపు రూ.2 లక్షల కోట్లు ఇంట్రాడేలో నష్టపోయింది. మార్కెట్ క్యాప్ ఒక రోజు క్రితం రూ.20,44,121.82 కోట్ల నుంచి తగ్గి రూ.18,47,811.70 కోట్లకు చేరుకుంది. అలాగే అదానీ గ్రూప్ కంపెనీలు భారీగా నష్టపోయాయి.



ట్రేడింగ్ సెషన్‌లో అదానీ గ్రూప్ తన మార్కెట్ క్యాప్ నుంచి రూ.2,57,453.6 కోట్లను కోల్పోయింది. అదానీ గ్రూప్‌లో అతిపెద్దదైన అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ ట్రేడింగ్ సెషన్‌లో రూ.41,530.79కోట్లు క్షీణించింది. అదానీ టోటల్ గ్యాస్ 14.80 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 18.22శాతం, అదానీ పోర్ట్స్ 19.35శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 17.55శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 16.66శాతం, అదానీ విల్మార్ 8.78శాతం, అదానీ విల్మార్ 8.78శాతం, అదానీ పవర్ 14.96శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 7.21శాతం జియో ఫైనాన్షియల్ 5.59శాతం, డిఇఎన్ నెట్‌వర్క్ 7.14 శాతం, హాత్వే కేబుల్ 6.21 శాతం, జస్ట్ డయల్ 5.77 శాతం తగ్గింది.

## సెబి అప్‌డేటెడ్ మొబైల్ యాప్ సారథి2.0

**న్యూఢిల్లీ, జూన్ 4:** కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా పర్సనల్ ఫైనాన్స్‌పై విస్తృత సమాచారంతో సారథి2.0 మొబైల్ యాప్‌ను విడుదల చేసింది. ఇన్వెస్టర్లను ఉద్దేశించిన ఈ యాప్‌లో సమీకృత టూల్స్‌కు చోటు కల్పించింది. సంక్లిష్టమైన ఫైనాన్షియల్ కాన్సెప్ట్‌ను సరళతరం చేయడమే లక్ష్యంగా అప్‌డేటెడ్ వెర్షన్‌ను ప్రవేశపెట్టినట్లు సెబి పేర్కొంది. వినియోగదారులకు సులభరీతిలో అర్థమయ్యే విధంగా సమాచారాన్ని క్రోడీకరించినట్లు తెలియచేసింది. యాప్‌లో ఫైనాన్షియల్ కాల్క్యులేటర్లు, కెవైసి విధానాలు వివరించే మాడ్యూల్స్, ఎంఎఫ్‌లు, ఈటీఎఫ్‌లతో పాటు స్టాక్ ఎక్ఛేంజీలలో షేర్ల కొనుగోళ్లు, అమ్మకాలు, ఇన్వెస్టర్ల సమస్యల పరిష్కార విధానాలు తదితర పలు అంశాలను చేర్చినట్లు వివరించింది.

भारतीय प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India

## ఇంకా ప్రజల వద్దే రూ.7,755 కోట్ల రూ.2వేల నోట్లు


**ముంబై, జూన్ 4:** రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ ఇంకా అవి పూర్తిస్థాయిలో తిరిగి రాలేదని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొంది. ఆర్‌బిఐ డేటా ప్రకారం రూ.2వేల కరెన్సీ నోట్లలో 97.82 శాతం బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చాయి. ఇప్పటికీ దాదాపు రూ.7,755 కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని ఆర్‌బిఐ తెలిపింది. మే 19, 2023న రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. ఆ రోజు వ్యాపారం ముగిసే సమయానికి మార్కెట్లో చలామణిలో ఉన్న రూ.2వేల నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పుడు అది రూ.7,755 కోట్లకు తగ్గింది. ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడడానికి రూ.2వేల నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్చుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు దేశంలోని అన్ని బ్యాంకు బ్రాంచ్‌లలో సదుపాయం అందించారు. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంకు 19 ఇష్యూ కార్యాలయాల్లో రూ.2వేల నోట్లను మార్చుకునే సదుపాయం ఉంది. అలాగే



పోస్టాఫీసుల నుంచి కూడా ఆర్‌బిఐ ఇష్యూ ఆఫీసులకు ఇండియా పోస్ట్ ద్వారా రూ.2వేల నోట్లను పంపవచ్చు. రిజర్వ్ బ్యాంకు 19 ఇష్యూ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్ చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం.

## స్టాక్ సూచీల్లో కొనుగోళ్లేలేని 848 కంపెనీలు!

**మంబయి, జూన్ 4:** ప్రతి ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో వచ్చే ఫలితాలు స్టాక్ మార్కెట్లను కూడా ప్రభావితంచేస్తాయి. కొత్త ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ఇన్వెస్టర్లకు సానుకూలం గా స్పందించే విధానాలపై స్పందిస్తుంటారు. స్టాక్ మార్కెట్లలో సిట్టింగ్ ప్రభుత్వం వెనక బడితే ఆప్రభావం స్టాక్ సూచీలపైనా పడు తుంది. ఈసారి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అదేవిధంగా కనిపించాయి. సుమారు 848కి పైగా స్టాక్స్ కొనుగోళ్లులేక మందగించాయి. ఈస్టాక్స్‌పై అసలు ట్రేడర్లు దృష్టిపెట్టలేదు. భెల్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీపోర్టులు ఎస్ఇజడ్, ఆర్ఇసి, పవర్‌ఫైనాన్స్ కంపెనీలు ఎఫ్అండ్ఒ సెగ్మెంట్ స్టాక్స్ 25శాతానికిపైగా ఇంట్రాడేలో క్షీణించాయి. మరో తొమ్మిది స్టాక్స్ ఇండియన్ బ్యాంకు, కేన్స్ టెక్నాలజీ ఇండియా, కెపాసిటీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, డిబి రియాల్టీ, వైభవ్ గ్లోబల్ వంటి సంస్థలు 20శాతానికిపైగా దిగువ సర్క్యూట్‌లోనే స్తంభించిపోయాయి. ఇక హిందూస్థాన్ జింక్, భారత్ బిజిలీ, భారత్ డైనమిక్స్, కొచ్చిన్‌షిప్‌యార్డ్, డిదేవ్‌ప్లాస్టిక్స్ ఇండస్ట్రీస్, ఐనాక్స్ విండ్, గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ ప్రవేగ్, ఎలెకాన్ ఇంజినీరింగ్ కంపెనీ ఎస్ఎంఎల్ ఇసుజు, ఎన్‌బిసిసి ఇండియా, కీస్టోన్ రియాల్టర్స్, ఐఎఫ్‌సిఐ, గోద్రెజ్ ప్రాపర్టీస్ వంటి 78 స్టాక్స్ కూడా పదిశాతం దిగువ సర్క్యూట్‌లో చిక్కుకున్నాయి. ఈ పర్యాయం స్టాక్ మార్కెట్‌లపై లోక్‌సభ ఎన్నికల ఫలితాలు భారీగా ప్రభావం చూపించాయనే చెప్పాలి. ఆదాని, అంబాని స్టాక్స్‌తోపాటు ఇతరత్రా భారీ కంపెనీలకు ఈ ఫలితాలు ఝులక్ ఇచ్చాయనే చెప్పాలి. ఈ పతనం నుంచి కోలుకునేందుకు మళ్లీ కనీసం వారం రోజులయినా



పడుతుందన్నది మార్కెట్ నిపుణుల అంచనా. అయితే కొత్త ప్రభుత్వం మళ్లీ మోడీ ఆధ్వర్యం లోనే వస్తుండటంతో ఇన్వెస్టర్లు కొంతమేర నమ్మకంతో ఉన్నారు. కొత్త ప్రభుత్వం కొలువు దీరేనాటికి స్టాక్ మార్కెట్లు పతనం నుంచి ఎగువకు ఎగబాకే అవకాశాలున్నాయని ఆర్థిక రంగ నిపుణులు చెపుతున్నారు.

## స్టాక్ మార్కెట్ కుదేలైన నాలుగు సందర్భాలు ఇవే..

**ముంబై, జూన్ 4:** కొవిడ్-19 మహమ్మారి తర్వాత క్రమంగా వృద్ధి చెందిన భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీ పతనాన్ని చవిచూసింది. ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 5వేల పాయింట్లకుపైగా క్షీణించింది. ఒక అంచనా ప్రకారం, మంగళవారం మొత్తం ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.40లక్షల కోట్లు నష్టపోయారు. సెన్సెక్స్ చాలా అరుదుగా 5వేల పాయింట్ల పతనాన్ని చవిచూసింది. భారత స్టాక్ మార్కెట్ గతంలో అతి పెద్ద పతనాన్ని చవిచూసింది. అయితే స్టాక్ మార్కెట్ బిగ్ బుల్‌గా పేరుగాంచిన హర్షద్ మెహతా కుంభకోణం 1992లో స్టాక్ మార్కెట్లను కుదిపేసింది. ఇన్వెస్టర్లు రూ.4వేల కోట్లు నష్టపోయారు. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూడా సెన్సెక్స్ 10వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. ఈ ఒక్క రోజే 1,500 పాయింట్లు నష్టపోయింది. పెద్ద నోట్ల రద్దు సమయంలో కూడా 2015-16లో సెన్సెక్స్ 30శాతం పతనమైంది. చైనా కరెన్సీ విలువ తగ్గింపు, ఐరోపా కూటమి నుంచి బ్రిటన్ వైదొలగాలని నిర్ణయించడం, నిరర్థక ఆస్తులు పెరిగిపోవడం వంటి వాటిపై 2016 నవంబరులో కూడా సెన్సెక్స్, నిఫ్టీ 6 శాతం క్షీణించింది. 2020లో ప్రపంచ వ్యాప్తంగా ప్రభలుకున్న కొవిడ్ సంక్షోభం సెన్సెక్స్, నిఫ్టీలకు భారీ పతనం తెచ్చింది. ఒక్క వారంలోనే సెన్సెక్స్ 14వేల పాయింట్లు పడిపోయింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.